


RNI TELTEL/2024/89620

తెలంగాణ

# నేటి శుభోదయ

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక




ప్రచురణ : తెలంగాణ | సంపుటి 01 | సంచిక 196 | సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు | పేజీలు - 08 | శనివారం 05 - సెప్టెంబర్ - 2026 | వెల రూ. 5 /-






RNI TELTEL/2024/89620

తెలంగాణ

నేటి శుభోదయ

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక




ప్రచురణ : తెలంగాణ | సంపుటి 01 | సంచిక 196 | సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు | పేజీలు - 08 | శనివారం 05 - సెప్టెంబర్ - 2026 | వెల రూ. 5 /-

# వికారాబాద్‌లో ఎడ్యుకేషన్ హబ్ నిర్మాణాలపై సీఎం రేవంత్ రెడ్డి క్షేత్రస్థాయి సమీక్ష

- వికారాబాద్ జిల్లా హకీంపేట్‌లో పలు విద్యాసంస్థల నిర్మాణ పనులను పరిశీలించిన సీఎం రేవంత్ రెడ్డి.ప్రభుత్వ వైద్య, ఇంజనీరింగ్ కాలేజీలు, 400 పడకల ఆసుపత్రి భవనాల పురోగతిపై క్షేత్రస్థాయి సమీక్ష.
- నిర్మాణాల్లో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని అధికారులకు ఆదేశం.



**నేటి శుభోదయ, వికారాబాద్ :** రాష్ట్రంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హకీంపేట్ ఎడ్యుకేషన్ హబ్ పనుల పురోగతిని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి పరిశీలించారు. వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం హకీంపేట్ చేరుకున్న ముఖ్యమంత్రి, వివిధ విద్యా సంస్థల భవన సముదాయాల నిర్మాణాలను క్షేత్రస్థాయిలో ఒక్కొక్కటిగా పరిశీలిస్తూ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ ఎడ్యుకేషన్ హబ్‌లో భాగంగా ఏర్పాటు చేస్తున్న ప్రభుత్వ వైద్య, వెటర్నరీ, నర్సింగ్, ఫిజియోథెరపీ, పారామెడికల్, ఇంజనీరింగ్ కాలేజీలు, 400 పడకల ఆసుపత్రితో పాటు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ భవనాలు, హాస్టళ్ల భవన సముదాయాలను ఆయన పరిశీలించారు. ఇక్కడ జరిగే అన్ని నిర్మాణాల విషయంలో విభాగాలు సమన్వయంతో పనిచేయాలని సూచిస్తూ, నాణ్యత మరియు ఇతర సాంకేతిక అంశాల్లో నిరంతరం పర్యవేక్షణ ఉండాలని అధికారులను ఆదేశించారు. అంతేకాకుండా వర్షాల సమయంలో నీరు నిలవకుండా వాటర్ హార్వెస్టింగ్ వెల్స్‌ను ఏర్పాటు చేయాలని, వర్షపు నీటిని ఒడిసిపట్టి ల్యాండ్‌స్కేపింగ్ పనులకు వినియోగించుకునేలా పక్కా ప్రణాళికలు రూపొందించాలని స్పష్టం చేసిన అనంతరం, నియోజకవర్గ అభివృద్ధి పనులపై ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు.

## ట్రంప్ దృష్టిలో మోదీ అగ్రస్థానంలో ఉంటారు..

### అమెరికా రాయబారి ఆసక్తికర వ్యాఖ్యలు!



- మోదీని కలవడానికి ట్రంప్ ఆసక్తిగా ఉన్నారన్న సెర్గియో గోర్
- డిసెంబర్‌లో జీ20 సదస్సు కోసం అమెరికా పర్యటనకు మోదీ
- భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం త్వరలో ఖరారయ్యే సూచనలు
- 500 బిలియన్ డాలర్ల వాణిజ్య లక్ష్యం
- భారత్ విశ్వసనీయ రక్షణ భాగస్వామి అన్న గోర్

▸▸2

## కేసీఆర్ చాలా మంచోడు

### - కొండా సురేఖ ప్రశంసలు



- వార్తా ఛానళ్లకు వరుస ఇంటర్వ్యూలు ఇస్తున్న కొండా సురేఖ
- కేసీఆర్ తమను హుందాగా రిసీవ్ చేసుకునేవారని వెల్లడి
- కొండా మురళికి ఎమ్మెల్సీ పదవి ఇచ్చారన్న సురేఖ

▸▸2

## కొండా సురేఖను తొలగించారు.. పొంగులేటి సంగతి ఏమిటి?

### - హరీశ్ రావు



- రేవంత్ ను వ్యక్తిగతంగా విమర్శించారనే కొండా సురేఖపై వేటు వేశారన్న హరీశ్
- 22ఏ పేరుతో రైతులను పీడిస్తున్న పొంగులేటిపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ప్రశ్న
- భూముల చుట్టూనే రేవంత్ రెడ్డి తిరుగుతున్నాడని మండిపాటు

▸▸2

## సర్టిఫికెట్లు లేకున్నా అప్లై చేసుకోవచ్చు..

### - తెలంగాణలో కొత్త పింఛన్ దరఖాస్తుదారులకు ఉపశమనం




- ఆన్‌లైన్, మీసేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకునే అవకాశం
- వెరిఫికేషన్ సమయంలో మాత్రం సర్టిఫికెట్లు తప్పనిసరి
- సర్టిఫికెట్ల జాప్యంతో అర్హులకు ఇబ్బందులు
- దివ్యాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలకు ఊరట

**నేటి శుభోదయ, హైదరాబాద్ :** కొత్త పింఛన్ కోసం ఎదురుచూస్తున్న అర్హులకు తెలంగాణ ప్రభుత్వం ఊరటనిచ్చింది. దరఖాస్తు సమయంలో ధ్రువీకరణ పత్రాలు అందుబాటులో లేకపోయినా.. వాటి కోసం ఎదురుచూడాల్సిన అవసరం లేదని స్పష్టం చేసింది. ముందుగా కొత్త పింఛన్‌కు దరఖాస్తు చేసుకోవచ్చని రాష్ట్ర ప్రభుత్వం, సెర్ప్ వెల్లడించింది. దీంతో సర్టిఫికెట్లు రావడంలో జాప్యం కారణంగా దరఖాస్తు గడువు మిస్ అవుతుందేమోనని ఆందోళన చెందుతున్న వారికి ఉపశమనం లభించింది. ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాల్లో కొత్త పింఛన్ల కోసం దరఖాస్తుల ప్రక్రియ కొనసాగుతోంది. అయితే దివ్యాంగుల సర్టిఫికెట్లు, కులం, ఆదాయం, మరణ ధ్రువీకరణ పత్రాలు పొందడంలో ఆలస్యం జరుగుతున్నట్లు ప్రభుత్వానికి ఫిర్యాదులు అందాయి. రెవెన్యూ, తహసీల్దార్ కార్యాలయాలు, సదరం క్యాంపుల నుంచి సర్టిఫికెట్లు పొందేందుకు సమయం పడుతుండటంతో అర్హులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు....

▸▸2

## సన్నబియ్యాన్ని విక్రయిస్తే రేషన్ కార్డులు రద్దు - మంత్రి తుమ్మల



- ప్రభుత్వం ఇచ్చిన సన్నబియ్యాన్ని విక్రయిస్తే రేషన్ కార్డులు రద్దు చేస్తామని హెచ్చరిక
- అర్హులైన పేదలకు ఇళ్లు ఇవ్వని సర్పంచుల పదవులు ప్రమాదంలో పడతాయని స్పష్టీకరణ
- పోడు భూముల సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామని హామీ

▸▸2

## కాంగ్రెస్ పార్టీలో వర్గపోరు లేదు..

### నాయకులంతా ఏకతాటిపై ఉన్నారు - వివేక్ వెంకటస్వామి



- కాంగ్రెస్ నేతలంతా రాష్ట్ర అభివృద్ధి కోసం కట్టుబడి ఉన్నారన్న వివేక్
- వెయ్యి రోజుల పాలనలో ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేశామని వెల్లడి
- 22ఏ జీవోను పునః పరిశీలిస్తున్నామన్న మంత్రి

▸▸2

## కాంగ్రెస్‌లో అచ్చ, పచ్చ లేవు..

### - గుండు సుధారాణి



- సోషల్ మీడియాలో హైలైట్ కావాలనే కొండా సుస్మిత అర్థంలేని ఆరోపణలు చేస్తున్నారన్న సుధారాణి
- సురేఖపై కుట్రలు చేయాల్సిన అవసరం రేవంత్ కు లేదని వ్యాఖ్య
- ఉమ్మడి వరంగల్ జిల్లాలో పార్టీని బలోపేతం చేయడమే తన లక్ష్యమన్న సుధారాణి

**నేటి శుభోదయ, వరంగల్ :** రాష్ట్రంలో అచ్చ కాంగ్రెస్, పచ్చ కాంగ్రెస్ అంటూ ఎలాంటి వర్గాలు లేవని... పార్టీలో ఉన్న వారంతా ఒకే జెండా, ఒకే సిద్ధాంతం ప్రాతిపదికగా పనిచేస్తున్నారని కాకతీయ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (కుడా) నూతన చైర్‌పర్సన్ గుండు సుధారాణి స్పష్టం చేశారు. బీసీ వర్గానికి చెందిన తనకు ఊహించని విధంగా 'కుడా' చైర్‌పర్సన్ స్థానాన్ని కట్టబెట్టి గౌరవించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, పార్టీ అధిష్ఠానానికి ఆమె ధన్యవాదాలు తెలిపారు. ఇదే సమయంలో బర్తరఫ్‌కు గురైన మాజీ మంత్రి కొండా సురేఖ, ఆమె కుమార్తె కొండా సుస్మితల వైఖరిపై సుధారాణి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కేవలం సోషల్ మీడియాలో పబ్లిసిటీ పొంది హైలైట్ అవ్వాలనే ఉద్దేశంతోనే కొండా సుస్మిత ఆధారాలు లేని, అర్థం లేని ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. అన్ని రాజకీయ పార్టీలు తిరిగి మళ్లీ కాంగ్రెస్ గూటికి వచ్చింది కొండా కుటుంబం కాదా? అని ప్రశ్నించారు. కొండా సురేఖపై కుట్రలు చేయాల్సిన అవసరం ముఖ్యమంత్రికి ఎంతమాత్రం లేదని, నిరంతరం ప్రతికూల ప్రచారంతో ప్రజల దృష్టిని ఆకర్షించేందుకు సురేఖ ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. ఇకపై ముఖ్యమంత్రిపై కానీ, కాంగ్రెస్ ప్రభుత్వంపై కానీ కొండా కుటుంబం లేనిపోని విమర్శలు చేస్తే చూస్తూ ఊరుకునేది లేదని, హెచ్చరించారు.

## ట్రంప్ దృష్టిలో మోదీ అగ్రస్థానంలో ఉంటారు..
### అమెరికా రాయబారి ఆసక్తికర వ్యాఖ్యలు!

**మొదటిపేజీ తరువాయి..** జీ20 సదస్సు కోసం భారత ప్రధాని నరేంద్ర మోదీ అమెరికా వెళ్లనున్న నేపథ్యంలో ఇరు దేశాల మధ్య కీలక పరిణామాలు చోటుచేసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. మోదీని కలవాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఎంతగానో కోరుకుంటున్నారని అమెరికా రాయబారి సెర్గియో గోర్ తెలిపారు. డిసెంబర్‌లో ఫ్లోరిడాలో జరిగే జీ20 సదస్సు కేవలం బహుపాక్షిక సమావేశాలకే పరిమితం కాకపోవచ్చని ఆయన వ్యాఖ్యానించారు. ట్రంప్ దృష్టిలో మోదీ స్నేహితుడని, 35 మంది నేతలు వస్తే ఎవరిని కలవాలనుకుంటారని అడిగితే.. మోదీ ఆయన జాబితాలో అగ్రస్థానంలో ఉంటారని గోర్ చెప్పారు. 2020లో భారత పర్యటనను ట్రంప్ ఇప్పటికీ ఎంతో ఇష్టంగా గుర్తుచేసుకుంటున్నారని, వచ్చే ఏడాది ఆయన భారత్‌కు వచ్చే అవకాశం కూడా ఉందని సంకేతాలు ఇచ్చారు. అమెరికా–భారత్ సంబంధాలు ఇతర దేశాలు అసూయపడే రీతిలో ఉన్నాయని వ్యాఖ్యానించారు. భారత్–అమెరికా వాణిజ్య ఒప్పందంపై కూడా గోర్ కీలక వ్యాఖ్యలు చేశారు. అమెరికా సుప్రీంకోర్టు తీర్పు తర్వాత చర్చలను మళ్లీ కొనసాగిస్తున్నామని, ఒప్పందం "చాలా దగ్గర్లోనే ఉంది" అని తెలిపారు. రాబోయే కొన్ని నెలల్లో ఒప్పందం ఖరారవుతుందని ఆశిస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతం ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం సుమారు 240 బిలియన్ డాలర్లు ఉండగా.. దీన్ని 500 బిలియన్ డాలర్లకు పెంచాలని మోదీ, ట్రంప్ లక్ష్యంగా పెట్టుకున్నారు.

## సర్టిఫికెట్లు లేకున్నా అప్లై చేసుకోవచ్చు..
### - తెలంగాణలో కొత్త పింఛన్ దరఖాస్తుదారులకు ఉపశమనం

**మొదటిపేజీ తరువాయి..** ఈ నేపథ్యంలో సర్టిఫికెట్ల కోసం ఆగకుండా ముందుగా ఆన్‌లైన్‌లో లేదా నిర్దేశిత మీసేవా కేంద్రాల్లో కొత్త పింఛన్‌కు దరఖాస్తు చేసుకోవచ్చని సెర్ప్ స్పష్టం చేసింది. అయితే ఇక్కడే ఓ కీలక నిబంధన ఉంది.

**వెరిఫికేషన్‌లో మాత్రం తప్పనిసరి**
దరఖాస్తు చేసే సమయంలో ధ్రువీకరణ పత్రాలు లేకపోయినా ఫర్వాలేదు. కానీ అధికారులు దరఖాస్తును పరిశీలించే సమయంలో మాత్రం సంబంధిత సర్టిఫికెట్లను తప్పనిసరిగా సమర్పించాలి. కాబట్టి దరఖాస్తు చేసుకున్న తర్వాత అవసరమైన ధ్రువీకరణ పత్రాలను సిద్ధం చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

**సెప్టెంబర్ 15 వరకు అవకాశం**
కొత్త పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకునేందుకు సెప్టెంబర్ 15 చివరి తేదీగా అధికారులు ప్రకటించారు. అర్హత ఉన్న వారు ఇంకా దరఖాస్తు చేయకపోతే ఎలాంటి ఆలస్యం చేయకుండా గడువులోపు అప్లై చేసుకోవాలని సూచించారు. గడువు ముగిసిన తర్వాత వచ్చే దరఖాస్తులను పరిగణనలోకి తీసుకునే అవకాశం ఉండదని స్పష్టం చేశారు. దీంతో అర్హులైన పేదలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు కోరుతున్నారు.

## కొండా సురేఖ బీఆర్ఎస్‌లో చేరుతారంటూ ప్రచారం..
### తెలంగాణ భవన్ గేటు కూడా తాకనివ్వబోమన్న జగదీశ్ రెడ్డి

**కొండా సురేఖ పార్టీ మారుతారంటూ పెద్ద ఎత్తున ప్రచారం**

**ఆమెను బీఆర్ఎస్‌లోకి రానిచ్చే ప్రసక్తే లేదన్న జగదీశ్ రెడ్డి**

**కోమటి రాజగోపాల్ రెడ్డిని కూడా చేర్చుకోబోమని వ్యాఖ్య**




**నేటి శుభోదయ, హైదరాబాద్ :** మంత్రివర్గం నుంచి కొండా సురేఖను బర్తరఫ్ చేయడంతో తెలంగాణ రాజకీయాలు ఆసక్తికరంగా మారాయి. ఆమె బీఆర్ఎస్‌లో చేరుతారని ఓవైపు, బీజేపీలో చేరుతారని మరోవైపు పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. సురేఖ కాంగ్రెస్‌ను వీడి బీఆర్ఎస్‌లో చేరవచ్చనే ప్రచారాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. కొండా సురేఖను బీఆర్ఎస్‌లోకి రానిచ్చే ప్రసక్తే లేదని, ఆమెను ఆఖరికి తెలంగాణ భవన్ గేటును కూడా తాకనివ్వబోమని తేల్చిచెప్పారు. పార్టీని వీడి అధికార కాంగ్రెస్‌లోకి వెళ్లిన నేతలను తిరిగి చేర్చుకోబోమని.. వారిలో ఒకరిద్దరికి తప్ప మిగతా ఎవరికీ గులాబీ తలుపులు తెరిచేది లేదని స్పష్టం చేశారు. అదే సమయంలో, కాంగ్రెస్ నుంచి ఇప్పటికే ఇద్దరు ఎమ్మెల్యేలు బీఆర్ఎస్‌లోకి రావడానికి సిద్ధంగా ఉన్నారంటూ ఆయన సరికొత్త బాంబు పేల్చారు. ఇదే క్రమంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిపై కూడా జగదీశ్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. రాజగోపాల్ రెడ్డి దరఖాస్తు చేసుకున్నా ఆయనను బీఆర్ఎస్‌లోకి తీసుకోమని చెప్పారు. ఒకవేళ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆయనకు మంత్రి పదవి కట్టబెడితే అది పూర్తిగా డబ్బులకు అమ్ముడుపోయినట్లేనని సంచలన ఆరోపణలు చేశారు. కొండా సురేఖ, ఆమె కుమార్తె సుస్మిత చేసిన తీవ్ర ఆరోపణలపై విచారణ జరపాలని డిమాండ్ చేసిన ఆయన... రాబోయే శాసనసభ సమావేశాల్లో కాంగ్రెస్ వైఫల్యాలను, ముఖ్యంగా 22ఏ భూముల స్కామ్‌ను ఎండగట్టేందుకు బీఆర్ఎస్ పక్కా వ్యూహాలతో సిద్ధంగా ఉందని వెల్లడించారు.

## సన్నబియ్యాన్ని విక్రయిస్తే రేషన్ కార్డులు రద్దు - మంత్రి తుమ్మల

**మొదటిపేజీ తరువాయి..** ప్రభుత్వం సంక్షేమ పథకాల కింద అందిస్తున్న సన్న బియ్యాన్ని లబ్ధిదారులు అక్రమంగా అమ్ముకుంటే వారి రేషన్ కార్డులను రద్దు చేస్తామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తీవ్రంగా హెచ్చరించారు. పేదల ఆకలి తీర్చడానికి ఉద్దేశించిన బియ్యాన్ని దుర్వినియోగం చేస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన స్పష్టం చేశారు. శుక్రవారం ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలం పూతాని తండాలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన అనంతరం ఏర్పాటు చేసిన సభలో మంత్రి ప్రసంగించారు. కొంతమంది లబ్ధిదారులు ప్రభుత్వం ఇస్తున్న సన్న బియ్యాన్ని బయట అమ్ముకుంటున్నట్లు తమ దృష్టికి వచ్చిందని మంత్రి తెలిపారు. ఇది చాలా తప్పుడు పద్ధతని, పేదల కోసం ఉద్దేశించిన పథకాలను దుర్వినియోగం చేయవద్దని హితవు పలికారు. ఇలాంటి చర్యలకు పాల్పడిన వారిని గుర్తించి, వారి రేషన్ కార్డులను రద్దు చేయడానికి కూడా వెనుకాడబోమని తేల్చి చెప్పారు. ఇక, అర్హులైన ప్రతి పేద కుటుంబానికి, ముఖ్యంగా గుడిసెల్లో నివసించే వారికి తక్షణమే ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని మంత్రి అధికారులను, ప్రజాప్రతినిధులను ఆదేశించారు. ఇళ్ల కేటాయింపులో పార్టీలకు అతీతంగా పేదరికాన్నే ప్రామాణికంగా తీసుకోవాలని, ఈ విషయంలో నిర్లక్ష్యం వహిస్తే సర్పంచులు తమ పదవులు కోల్పోవాల్సి వస్తుందని గట్టిగా హెచ్చరించారు. ఈ ఏడాది వర్షపాతం తక్కువగా నమోదై పంటలు దెబ్బతినే ప్రమాదం ఉందని, తీవ్ర కరువు పరిస్థితులు ఎదురుకావచ్చని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారని తుమ్మల ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో, తక్కువ నీటితో అధిక దిగుబడినిచ్చే పామాయిల్ పంట సాగు చేపట్టాలని రైతులకు సూచించారు. పామాయిల్ సాగు చేసేవారికి అవసరమైన అన్ని సదుపాయాలను ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందని భరోసా ఇచ్చారు. రైతులకు భరోసా కల్పిస్తూ, రఘునాథపాలెం మండలానికి శుక్రవారం రాత్రికే సాగునీటిని విడుదల చేస్తున్నామని, రైతులు మరుసటి రోజు మోటార్లు ఆన్ చేసుకోవచ్చని తెలిపారు. ఆర్వోఎఫ్ఆర్ పట్టాలు ఉన్నవారికి బోరుబావుల అనుమతులు ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. దశాబ్దాలుగా అపరిష్కృతంగా ఉన్న పోడు భూముల సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామని, పూర్తిగా వ్యవసాయంపై ఆధారపడిన కుటుంబాలకు అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. అభివృద్ధి పనుల గురించి ప్రస్తావిస్తూ, మండలంలో రూ.75 కోట్లతో 200 డంపర్ రోడ్లతో పాటు పొలాలకు వెళ్లే దారులను నిర్మిస్తామని ప్రకటించారు. విద్య యొక్క ప్రాముఖ్యతను నొక్కిచెప్పిన ఆయన, త్వరలోనే ఒక స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను కూడా ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర్ టీఎస్, అటవీ శాఖ అధికారి అనుజ్ అగర్వాల్, భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ రాహుల్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## కేసీఆర్ చాలా మంచోడు : కొండా సురేఖ ప్రశంసలు



**మొదటిపేజీ తరువాయి..** మంత్రివర్గం నుంచి బర్తరఫ్‌కు గురైన కొండా సురేఖ వరుస ఇంటర్వ్యూలతో కాంగ్రెస్ సర్కార్‌పై, పార్టీ అంతర్గత పరిణామాలపై సంచలన వ్యాఖ్యలు చేస్తున్నారు. ఈ క్రమంలో ఓ ప్రముఖ మీడియా ఛానల్‌కు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై ఆమె ప్రశంసల వర్షం కురిపించడం... ఇప్పుడు తెలంగాణ రాజకీయ వర్గాల్లో తీవ్ర ఆసక్తిని రేకెత్తిస్తోంది. గతంలో బీఆర్ఎస్‌లో ఉన్న సమయంలో కేసీఆర్ వ్యవహారశైలి ఎలా ఉండేదన్న ప్రశ్నకు సురేఖ స్పందిస్తూ... "కేసీఆర్ గారు చాలా మంచి వ్యక్తి. తమను ఎప్పుడు కలిసినా ఎంతో గౌరవంగా, హుందాగా రిసీవ్ చేసుకునేవారు" అని కొనియాడారు. బీఆర్ఎస్ పార్టీలో పనిచేసినన్ని రోజులు కేసీఆర్‌తో తమకు ఎలాంటి విభేదాలు రాలేదని స్పష్టం చేశారు. తమ కుటుంబం అడిగిన వెంటనే కేసీఆర్ ఎమ్మెల్సీ పదవి ఇచ్చారని గుర్తుచేసుకున్నారు. నాడు కొండా మురళికి ఎమ్మెల్సీ పీఠం దక్కకుండా పార్టీలోని కడియం శ్రీహరి వంటి కొందరు సీనియర్ నేతలు అడ్డుకునేందుకు తీవ్రంగా ప్రయత్నించారని, కానీ కేసీఆర్ స్వయంగా జోక్యం చేసుకుని మిగిలిన వారి నామినేషన్లను ఉపసంహరింపజేసి మురళి ఏకగ్రీవంగా ఎన్నికయ్యేలా చూశారని వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వం నుంచి తీవ్ర అసంతృప్తితో, బర్తరఫ్ వేటుతో బయటకు వచ్చిన కొండా సురేఖ.. కేసీఆర్ పాలనను, ఆయన వ్యక్తిత్వాన్ని పొగడ్తలతో ముంచెత్తడం వెనుక రాజకీయ ప్రాధాన్యత ఉందనే విశ్లేషణలు మొదలయ్యాయి. కేసీఆర్‌పై సురేఖ చేసిన సానుకూల వ్యాఖ్యల నేపథ్యంలో కొండా దంపతులు కాంగ్రెస్‌కు గుడ్‌బై చెప్పి... బీఆర్ఎస్‌లో చేరే అవకాశం ఉందా? అనే ప్రచారం జోరందుకుంది.

## కొండా సురేఖను తొలగించారు.. పొంగులేటి సంగతి ఏమిటి? : హరీశ్ రావు

**మొదటిపేజీ తరువాయి..** తనను వ్యక్తిగతంగా విమర్శించారనే కారణంతోనే కొండా సురేఖను సీఎం రేవంత్ రెడ్డి మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేశారని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు ఆరోపించారు. సురేఖపై చర్యలు తీసుకున్న రేవంత్... 22ఏ నిషేధిత భూముల పేరిట రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది ప్రజలను, రైతులను పట్టి పీడిస్తున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని నిలదీశారు. రేవంత్ రెడ్డికి, పొంగులేటికి మధ్య ఉన్న రహస్య ఒప్పందం ఏమిటో ప్రజలకు వెల్లడించాలని డిమాండ్ చేశారు. పేదల పట్టా భూములను ఆదరాబాదరాగా నిషేధిత జాబితాలో చేర్చి తీవ్ర ఇబ్బందులకు గురిచేసిన పొంగులేటిని అసెంబ్లీకి రాకుండా నిషేధించాలని డిమాండ్ చేశారు. సూర్యుడి చుట్టూ భూమి తిరిగితే... కాంగ్రెస్ పాలనలో భూముల చుట్టూనే రేవంత్ రెడ్డి తిరుగుతున్నారని హరీశ్ రావు ధ్వజమెత్తారు. సీఎం రేవంత్ రెడ్డి ఇల్లు కూడా 22ఏ పరిధిలోనే ఉందని, తన ఇల్లు జాబితాలో పడగానే రాత్రికి రాత్రే ఆంక్షలు తొలగించుకున్న రేవంత్ రెడ్డి... పేద ప్రజల భూములకు వచ్చేసరికి ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రశ్నించారు. ఒక్క కాగజ్‌నగర్ నియోజకవర్గంలోనే ఏకంగా 42,867 ఎకరాల రైతుల పట్టా భూములను 22ఏ జాబితాలో బంధీ చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి నిషేధిత జాబితాలోని పేదల భూములను విడుదల చేయాలని, లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న రైతులతో కలిసి అసెంబ్లీని ముట్టడిస్తామని హెచ్చరించారు. భూ సమస్యలపై ప్రశ్నిస్తున్న రైతులను కబ్జాదారులు అని సంబోధిస్తూ అవమానించిన రేవంత్ రెడ్డి తక్షణమే బేషరతుగా క్షమాపణ చెప్పాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు. భూములు 22ఏ జాబితాలోకి వెళ్లడంతో బ్యాంకులు రుణాలు ఇవ్వకుండా రైతులను ఇబ్బందులు పెడుతున్నాయని మండిపడ్డారు. ఇది ఇందిరమ్మ రాజ్యమా లేక కబ్జాల రాజ్యమా అని నిలదీశారు.

## కాంగ్రెస్ పార్టీలో వర్గపోరు లేదు..
### నాయకులంతా ఏకతాటిపై ఉన్నారు - వివేక్ వెంకటస్వామి

**మొదటిపేజీ తరువాయి.. :** కాంగ్రెస్ పార్టీలో ఎక్కడా వర్గపోరు లేదని, నాయకులంతా ఏకతాటిపై నిలిచి పార్టీ బలోపేతంతో పాటు రాష్ట్ర అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తున్నారని తెలంగాణ మంత్రి వివేక్ వెంకటస్వామి స్పష్టం చేశారు. మంచిర్యాల జిల్లా పర్యటనలో భాగంగా పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ఆయన, అనంతరం మీడియాతో మాట్లాడుతూ రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనలో ఎన్నో చారిత్రాత్మక సంక్షేమ పథకాలను అమలు చేసి ప్రజాదరణ పొందిందని వెల్లడించారు. రాష్ట్రంలో తీవ్ర చర్చనీయాంశంగా మారిన 22ఏ నిరోధిత భూముల వివాదంపై మంత్రి స్పందిస్తూ... ఈ సమస్య ముమ్మాటికీ గత బీఆర్ఎస్ ప్రభుత్వ నిర్లక్ష్యం, అనాలోచిత నిర్ణయాల వల్లే ఉత్పన్నమైందని మండిపడ్డారు. ఆనాటి జీవోను పునఃపరిశీలించి, సవరణలు చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు వేగవంతం చేసిందని, ఏ ఒక్క రైతుకూ అన్యాయం జరగకుండా నిరోధిత జాబితా చిక్కులను త్వరలోనే పూర్తి స్థాయిలో పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ప్రతికూలంగా ఉన్నప్పటికీ, ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నిబద్ధతతో నెరవేరుస్తున్నామని పేర్కొన్నారు. కేసీఆర్ హయాంలో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు అక్రమాలు, డిజైన్ లోపాల వల్లే మేడిగడ్డ బ్యారేజ్ కుంగిపోయిందని ఆరోపించిన మంత్రి వివేక్, ఈ వైఫల్యంపై మాజీ నీటిపారుదల శాఖ మంత్రి హరీశ్ రావు ప్రజలకు బహిరంగ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ నేతలు ఉనికి కోసమే ప్రభుత్వంపై అసత్య ప్రచారాలు చేస్తున్నారని, గత పదేళ్ల స్వార్థ పాలనను ప్రజలు ఇంకా మరచిపోలేదని ఆయన వ్యాఖ్యానించారు.



# అంతా అక్రమమే, కానీ సక్రమమే అంటున్న గోవిందుడు

## - జోరుగా టూ వీలర్ ఫైనాన్స్ దందా, ముందే సంతకాలు

- రిజిస్ట్రేషన్, ఇన్సూరెన్స్ డబ్బులకూ వడ్డీ
- అంతా అంధ్రావాళ్ళనే....!



**ఖమ్మం, సెప్టెంబర్ 4, నేటి శుభోదయ :**
వారు చేసే ఏ వ్యాపారం అయినా అక్రమమే, కానీ సక్రమమే అంటూ నమ్మబలికి మోసం చేయడం వారికి వెన్నతో పెట్టిన విద్య అని చెప్పక తప్పదు. వివరాలోకి వెళ్ళితే... ఖమ్మం నగరంలో కొన్ని ప్రైవేట్ టూ వీలర్ ఫైనాన్స్ సంస్థలు నిర్వహిస్తున్న రుణ వ్యాపారాలపై అడుగు అడుగున తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ వ్యాపారం నిర్వహించడంలో వారిది అందవేసిన చెయ్ అని చెప్పండం షరా మాములే అంటున్నారు నగర వాసులు. ఈ వ్యాపారం తో మొదలై ఆ ఆంధ్రావాళ్ళ లిక్విడ్ క్యాష్ తో డబ్బుల వ్యాపారం, బిల్డర్ గా, మద్యం సిండికేట్, రియల్ వ్యాపారం చేస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అధికార పార్టీ నుంచి వారి బంధువులు రాజకీయ పదవులు అనభవించడం జరుగుతుంది. లిక్కర్ లో సిండికేట్ గా బార్ దుకాణాలు, లిక్కర్ పేరుతో మాల్స్ సైతం వారి చెప్పు చేతల్లో ఉండటం గమనార్హం. వీరంతా సిండికేట్ ఏర్పాటై తెలంగాణ వారికి తీవ్రంగా నష్టం చేస్తున్నారనే అభియోగం కూడా ఇప్పుడు పెద్ద హాట్ టాపిక్ గా చర్చ జరుగుతుంది. ఈ సిండికేట్ వ్యాపారం చేసే రారాజు ఖమ్మం ఉమ్మడి జిల్లాలో ఆ శాఖ అధికారులను సైతం శ్వాసంచే స్థాయిలో ఉండటం గమనార్హం. ఇది ఇలా ఉండగా వాహనం కొనుగోలు చేసే సమయంలో రుణగ్రహీతకు పూర్తి వివరాలు వెల్లడించకుండానే పలు పత్రాలపై ముందస్తుగా సంతకాలు తీసుకోవడం, అనంతరం వాటిని పూర్తి చేయడం, ఫైనాన్స్ పేరుతో వడ్డీతో పాటు వివిధ రకాల అదనపు ఛార్జీలు వసూలు చేయడం, ఈఎంఐ ఆలస్యమైతే రోజువారీ పెనాల్టీల పేరుతో డబ్బులు గుంజుతున్నారనే ఆరోపణలు సర్వత్ర వినపిస్తున్నాయి.

**- ముందే సంతకాలు**
ప్రైవేట్ ఫైనాన్స్ సంస్థల వద్ద ద్విచక్ర వాహనం ఫైనాన్స్ చేసుకునే సమయంలో కొందరు రుణగ్రహీతల నుంచి అసంపూర్తిగా ఉన్న పత్రాలపై ముందుగానే సంతకాలు తీసుకుంటున్నారు. 'ఆధార్, ఇతర వివరాలు తీసుకున్నాం పేపర్లు పూర్తి చేయడానికి సమయం పడుతుంది. ముందుగా సంతకాలు పెట్టి వెళ్లండి మరుసటి రోజు అగ్రిమెంట్ పూర్తి చేస్తాం' అంటూ రుణగ్రహీతల నుంచి వివిధ పత్రాలపై సంతకాలు సేకరిస్తున్నారు. కొన్ని సందర్భాల్లో ట్రాన్స్‌ఫర్ సంబంధిత పత్రాలు, స్టాంప్ పేపర్లు తదితరాలపై కూడా ముందుగానే సంతకాలు సేకరిస్తున్నారు. మరోవైపు ఈఎంఐ చెల్లింపులో ఒక్కరోజు ఆలస్యం జరిగినా రూ.60 వేల రుణానికి రోజుకు రూ.63చొప్పున పెనాల్టీ వసూలు వసూలు చేస్తున్నారూ. రుణ మొత్తం పెరిగే కొద్దీ రోజువారీగా వసూలు చేసే పెనాల్టీ కూడా పెరుగుతోంది. ఈఎంఐ ఆలస్యానికి సంబంధించిన ఛార్జీలు ఏ ప్రాతిపదికన నిర్ణయిస్తున్నారు, అవి అగ్రిమెంట్‌లో ముందుగానే రుణగ్రహీతకు పూర్తి వివరాలు తెలియజేశారా అన్నది అధికారులు పరిశీలించాల్సి ఉంది. ఆర్బీఐ పరిధిలోని నియంత్రిత సంస్థల విషయంలో పెనాల్ చార్జెస్‌కు సంబంధించి కారణం, మొత్తం పారదర్శకంగా వెల్లడించాలి. వాటిని పెనాల్టీ, ఇంట్రెస్ట్ రూపంలో వసూలు చేసి మళ్లీ వాటిపై వడ్డీ విధించే విధానం అను మతించబడదు.

**- రిజిస్ట్రేషన్, ఇన్సూరెన్స్ డబ్బులకూ వడ్డీ**
వాహనం కొనుగోలు సమయంలో రిజిస్ట్రేషన్, ఇన్సూరెన్స్ తదితర ఖర్చుల పేరుతో రుణగ్రహీత నుంచి మొత్తాన్ని ముందుగానే వసూలు చేసి, ఆ మొత్తాన్ని కూడా ఫైనాన్స్‌లో కలిపి దానిపై వడ్డీ వసూలు వసూలు చేస్తున్నారు. రుణగ్రహీతకు తెలియకుండానే పత్రాలు పూర్తిచేస్తున్నారు. వాహనం తీసుకునే సమయంలో అత్యవసరంగా డబ్బు అవసరం ఉండటంతో ఫైనాన్స్ సంస్థలు చెప్పిన చోట సంతకాలు చేయిస్తున్నారు. అయితే ఆ తర్వాత తమపై ఏ షరతులు అమలు చేస్తున్నారో తెలుసుకోవడానికి ఇబ్బందులు పడుతున్నామని పలువురు చెబుతున్నారు. ముఖ్యంగా చదువు తక్కువగా ఉన్నవారు, రోజువారీ ఆదాయంపై ఆధారపడేవారు, చిన్న ఉద్యోగులు, చిరు వ్యాపారులు ప్రైవేట్ ఫైనాన్స్ సంస్థలను వాహనాలు కొనుగోలు చేయడానికి ఆశ్రయిస్తున్నారు. వారి అవసరాన్ని ఆసరాగా చేసుకుని అదనపు ఛార్జీల భారం మోపుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**- వాహనం కొన్నవారే, చివరకు కోర్టుల చుట్టూ**
కొందరు రుణగ్రహీతల నుంచి ముందుగానే సంతకాలు తీసుకున్న పత్రాలను అనంతరం తమకు అనుకూలంగా ఉపయోగిస్తున్నారని తెలుస్తుంది. ఈఎంఐ వివాదాలు, బకాయిల పేరుతో రుణగ్రహీతలను న్యాయపరమైన ఇబ్బందుల్లోకి నెట్టే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. వాహనం కొనుగోలు చేసిన వ్యక్తి రుణగ్రహీతగా ఉండాల్సిన చోట పత్రాల వ్యవహారంలో చివరకు నిందితుడిలా కోర్టుల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి వస్తోంది.

**- ఫైనాన్స్ సంస్థలపై పర్యవేక్షణ కరువు**
ఖమ్మంలో ప్రైవేట్ టూ వీలర్ ఫైనాన్స్ వ్యాపారం నిర్వహిస్తున్న సంస్థలు ఏ చట్టపరమైన అనుమతులతో కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయి, రుణ ఒప్పందాల్లో వడ్డీ, పెనాల్టీ, ఇతర ఛార్జీల వివరాలు స్పష్టంగా ఉన్నాయా, రుణగ్రహీతలకు అగ్రిమెంట్ కాపీలు అందుతున్నాయా, ముందస్తు సంతకాల విధానం ఎందుకు అనుసరిస్తున్నారు అనే అంశాలపై సంబంధిత అధికారులు దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. ఇకనైనా సంబంధిత అధికారులు ఖమ్మం నగరంలోని ప్రైవేట్ టూ వీలర్ ఫైనాన్స్ సంస్థల కార్యకలాపాలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి, రుణ ఒప్పందాలు, వడ్డీ రేట్లు, పెనాల్టీలు, అదనపు ఛార్జీలు, సంతకాలు తీసుకుంటున్న పత్రాలు, వసూళ్ల విధానాన్ని పరిశీలించాలని బాధితులు కోరుతున్నారు.

# వచ్చే శ్రీరామనవమి నాటికి అభివృద్ధి పనులు పూర్తవ్వాలి

- ముక్కోటి ఉత్సవాలకు ఉత్తర ద్వారం సిద్ధమవ్వాలి
- రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి
- భద్రాచల శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు
- అభివృద్ధి పనుల పరిశీలన





**భద్రాచలం, సెప్టెంబర్ 4, నేటి శుభోదయ :**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో రెండు రోజుల పర్యటనలో భాగంగా భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఆలయాన్ని శుక్రవారం ఉదయం రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి దర్శించుకున్నారు. కలెక్టర్ అంకిత్,భద్రాచలం, పినపాక,అశ్వారావు పేట ఎమ్మెల్యేలు తెల్లం వెంకట్రావ్, పాయం వెంకటేశ్వర్లు,జారే ఆదినారాయణ లతోకలసి రాగా మంత్రి పొంగులేటిని భద్రాచలం ఐటీడీఏ పీ.ఓ రాహుల్, ఆలయ ఈఓ దామోదర్, తహసీల్దార్ రవి కుమార్, ఆలయ అధికారులు, అర్చకులు, ఘనస్వాగతం పలికారు. వేద పండితులు వేదాశీర్వచనం అందించగా, మంత్రి పొంగులేటి సీతారామచంద్రస్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు స్వామివారి తీర్థప్రసాదాలు, శేషవస్త్రాలను అందజేసి ఆశీర్వదించారు.--- దేవాలయ అభివృద్ధి పునః నిర్మాణ పనుల పరిశీలన చిత్రకూట మండపం పరిసరాలను, గోశాల ప్రాంతాన్ని, అన్నదాన సత్రం, విస్తా కాంప్లెక్స్, శివాలయానికి వెళ్లే మార్గం, ఉత్తర ద్వార దర్శనం, రామాలయంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులు మాడవీధులను, పరిసర ప్రాంత అభివృద్ధి నిర్మాణ పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సకాలంలో అభివృద్ధి పనులు పూర్తయ్యేలా ఆదేశించారు. ఈ ఏడాది డిసెంబర్ నెలలో జరిగే ముక్కోటి ఉత్సవాలలోపు ఉత్తర ద్వారం అభివృద్ధి పనులు పూర్తి చేయాలని, వచ్చే ఏడాదీ ఏప్రిల్ లో జరగనున్న శ్రీరామనవమి ఉత్సవాలలోపు అన్ని పనులు పూర్తయ్యాలా చర్యలు చేపట్టాలని మంత్రి పొంగులేటి ఆదేశించారు. --- రూ.276 కోట్లతో నాణ్యతలో రాజీ లేకుండా పనులు వచ్చే ఏడాది 2027 జూన్ - జులైలో జరిగే గోదావరి పుష్కరాల ప్రారంభంలోపు గోదావరి పరీవాహక ప్రాంతంలో గల ఘాట్ల నిర్మాణాలు, అభివృద్ధి పనులు పూర్తిచేసేలా చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.రూ.276 కోట్ల నిధులతో తోలి విడతలో జరుగుతున్న ఈ పనులను నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ లేకుండా పూర్తిచేయాలని ఆదేశించారు. దక్షిణ అయోధ్యగా పేరు గడించిన భద్రాచలం పుణ్యక్షేత్రం ఆలయ అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి ఈ ఏడాది జరిగిన శ్రీరామ నవమి ఉత్సవాలలో పాల్గొని ఆలయ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారని, పనులు ప్రస్తుతం సంతృప్తిగా సాగుతున్నాయని మంత్రి వెల్లడిస్తూ గోశాలలో రాజ గోపుర, ఇతర శిల్ప నిర్మాణాలకు కొబ్బరికాయ కొట్టి శ్రీకారం చుట్టారు.

## అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత!




**పినపాక, సెప్టెంబర్ 4, నేటి శుభోదయ :**
ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ ను శుక్రవారం నాడు పినపాక మండలం ఏడూళ్ళ బయ్యారం పోలీస్ లు పట్టుకున్నారు . ఎస్ఐ సురేష్ తెలిపిన వివరాలప్రకారం... ఏడూళ్ళ బయ్యారం గోదావరి నుండి ఉప్పాకకు అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ ను గుర్తించి పట్టుకున్నారు. ట్రాక్టర్ సీతారామపురం గ్రామానికి చెందినది గా తెలిపారు.ఎటువంటి అనుమతులు లేకపోవడంతో వాహనాన్ని సీజ్ చేసి పీఎస్ కు తరలించారు.ఈ మేరకు కేసు నమోదు చేయనున్నట్లు ఎస్ఐ సురేష్ తెలిపారు.

## కాంగ్రెస్ పాలనపై తీవ్ర స్థాయిలో మండిపడిన ఎం పి వద్దిరాజు రవిచంద్ర





**ఖమ్మం, సెప్టెంబర్ 4, నేటి శుభోదయ :**
రాష్ట్రంలో పాలన పూర్తిగా కుంటుపడిపోయిందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు పదేపదే ఢిల్లీకి చక్కర్లు కొట్టడంతోనే కాలం గడుస్తున్నదని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నట్లుగా అనిపించడం లేదని,ప్రతి చిన్న విషయానికి ఢిల్లీ బాటపడుతున్నారని విమర్శించారు.కాంగ్రెస్ 1000 రోజుల పాలనా వైఫల్యాలను ఎండగడుతూ ఇల్లందులో మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ శుక్రవారం ఏర్పాటు చేసిన వంటావార్పు కార్యక్రమానికి ఎంపీ రవిచంద్ర ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఢిల్లీ పార్టీలతో రాష్ట్రానికి ఒరిగేదేమీ ఉండదని, తెలంగాణను సాధించిన మన ఇంటి పార్టీ బీఆర్ఎస్, మహానేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు నాయకత్వమే శ్రీరామరక్ష అని స్పష్టం చేశారు. మహిళా మంత్రి సురేఖను మంత్రి పదవి నుంచి భర్తరఫ్ చేసిన రేవంత్ రెడ్డి,ఆమె,ఆమె కుటుంబ సభ్యులు అడుగుతున్న ప్రశ్నలకు బదులివ్వకుండా దాటవేస్తున్నారని ఎంపీ రవిచంద్ర చెప్పారు.కేసీఆర్ పాలనలో మహిళలతో పాటు అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా జీవించారని,ఈ ప్రభుత్వంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఎంపీ రవిచంద్ర ఆవేదన వ్యక్తంచేశారు.కాంగ్రెస్ నాయకులు ఎన్నికలకు ముందు తాము అధికారంలోకి వచ్చాక 100 రోజుల్లోనే అమలు చేస్తామంటూ 420 మోసపూరిత హామీలు,6 గ్యారంటీలు ఇచ్చారని,వాటిలో ఏ ఒక్కటి దానిని కూడా పూర్తి చేయలేదన్నారు.తెలంగాణ ఉద్యమంలో వంటావార్పు ద్వారా ప్రజలందరిని ఐక్యం చేసినట్టుగానే రేవంత్ రెడ్డి సర్కారు వైఫల్యాలను నిలదీస్తూ ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ ఘన విజయం సాధించడం, కాంగ్రెస్ చిత్తుగా ఓడిపోవడం, కేసీఆర్ తిరిగి ముఖ్యమంత్రి కావడం తథ్యమని ఎంపీ వద్దిరాజు ధీమాతో చెప్పారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్, పార్టీ నాయకులు దిండిగల రాజేందర్, రంగనాథ్,జే.కే.శ్రీనివాస్, సత్యనారాయణలతో పాటు వందలాది మంది పాల్గొని కాంగ్రెస్ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ పెద్ద పెట్టున నినాదాలిచ్చారు.

## షాబాద్ వేణుగోపాలస్వామి ఆలయంలో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు




**షాబాద్, సెప్టెంబర్ 4, నేటి శుభోదయ :** షాబాద్ మండల కేంద్రంలోని శ్రీ వేణుగోపాలస్వామి దేవాలయంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. జన్మాష్టమిని పురస్కరించుకొని ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి, శ్రీకృష్ణుడికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు చేశారు. అనంతరం భక్తులు భజనలు చేస్తూ శ్రీకృష్ణుని నామస్మరణతో ఆలయ ప్రాంగణాన్ని మార్మోగించారు. ఈ సందర్భంగా ఆలయానికి వచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. శ్రీకృష్ణుడి అనుగ్రహంతో గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని భక్తులు ప్రార్థించారు. పండుగ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో భక్తి వాతావరణం నెలకొంది.ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త మణెమ్మ, గ్రామస్థులు లంబడి కిరణ్ , తమ్మలి గౌతమ్, రవీందర్, నారాయణ, సత్యం, వినయ్, శివ, వసంత్, ఆకాష్, విగ్నేష్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్ ప్రాముఖ్యత పై అవగాహన కల్పించండి చేయండి



**ఇల్లందు, సెప్టెంబర్ 4, నేటి శుభోదయ :** ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టు నందు గురువారం సాయంత్రం ఇల్లందు మండల న్యాయ సేవాధికార సంస్థ వారి ఆధ్వర్యంలో ఇల్లందు కోర్టు పరిధిలో గల పోలీస్ స్టేషన్ ఎస్. హెచ్. ఓ. లతో కో ఆర్డినేషన్ సమావేశం ఏర్పాటు చేసినారు. ఈ కార్యక్రమానికి జడ్జి స్వరూప కాటం ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ వారు మాట్లాడుతూ ఈనెల 12న జరిగే జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో భాగంగా అందరూ ఎస్. హెచ్. ఓ. లు బాధ్యతగా సహకరించి రాజి పడదగిన కేసులను ఇరువర్గాల సమన్వయ పరిచి, లోక్ అదాలత్ యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తూ ఆయా స్టేషన్లో కౌన్సిలింగ్ నిర్వహించి, పెద్ద మొత్తంలో కేసులు రాజీ పడే విధంగా కృషి చేసి లోక్ అదాలత్ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరినారు. ఈ కార్యక్రమంలో జడ్జి తో పాటు, కోర్టు సూపర్డెంట్ రామకృష్ణ, ఇల్లందు కోర్టు పరిధిలోగల పోలీస్ స్టేషన్ ఎస్. హెచ్. ఓ. లు కోర్టు కానిస్టేబుళ్లు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చాతుర్మాస యజ్ఞంలో ఆధ్యాత్మిక వైభవం.. కృష్ణాష్టమి వేడుకలు ఘనం



**కేశంపేట, సెప్టెంబర్ 4, నేటి శుభోదయ :** కేశంపేట కేంద్రంలోని శ్రీ శివ సీతా రామాంజనేయ స్వామి ఆలయంలో చాతుర్మాస యజ్ఞంలో భాగంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను గీతా భక్తులు ఘనంగా నిర్వహించారు. ఆషాఢ శుద్ధ ఏకాదశి నుంచి కార్తీక శుద్ధ ద్వాదశి వరకు నిర్వహిస్తున్న చాతుర్మాస యజ్ఞంలో 41 రోజులు పూర్తయిన సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టారు.ఈ సందర్భంగా గీతా పారాయణం, విష్ణు సహస్రనామాలు, శ్రీకృష్ణ అష్టకం నిర్వహించడంతో ఆలయ ప్రాంగణం భక్తి శ్రద్ధలతో మార్మోగింది. భగవద్గీతలోని శ్లోకాలను పఠిస్తూ వాటి భావాన్ని, శ్రీకృష్ణుడి లీలలు, భక్తి మార్గం, ధర్మ సందేశాలను భక్తులకు వివరించారు. కార్యక్రమానికి కిషన్ ప్రభు గీతా ప్రచార సమితి జిల్లా అధ్యక్షులు గురుబోధ రంగదాసు హాజరై భక్తులకు ఆధ్యాత్మిక సందేశాన్ని అందించారు.చాతుర్మాస యజ్ఞం గ్రామ సర్పంచ్ బొజ్జం సంతోష శ్రీశైలం యాదవ్ సహాయ సహకారాలతో కొనసాగుతోందని నిర్వాహకులు తెలిపారు. గ్రామ ప్రజలు, వార్డు సభ్యులు, గ్రామ పెద్దల సహకారంతో ప్రతిరోజూ కార్యక్రమాలు నిర్విరామంగా జరుగుతున్నాయి. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ పిల్లి అమ్రేష్,రాఘవేందర్, టి. ప్రభాకర్ రెడ్డి, జె. అనసూయమ్మ, కే. నరసింహ, జి. ఆంజనేయులు, పి. శ్రీను, కే. నర్సింహులు, బాబు, టి. రమణమ్మ, శ్రీదేవి, అంజమ్మ, జె. ఆంజనేయులు, బాలస్వామి, సుగుణమ్మతో పాటు గీతా భక్తులు లతో పాటు భజన మండలి సభ్యులు పాల్గొన్నారు.

## ఆర్అండ్‌బీ నిర్లక్ష్యం... స్పందించిన సామాజిక కార్యకర్త న్యాయవాది కర్నే రవి...!

- **మరమ్మత్తుల కోసం ఎదురుచూసి విసిగిన పట్టణ ప్రజలు...**



**పినపాక, సెప్టెంబర్ 04, నేటి శుభోదయ :** మణుగూరు పట్టణ ప్రధాన రహదారిపై అంబేద్కర్ సెంటర్ నుంచి సురక్ష బస్టాండ్ వరకు రోడ్డు మధ్యలో అక్కడక్కడ పెద్ద గోతులు ఏర్పడి, గత కొన్ని నెలలుగా వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా రద్దీగా ఉండే ఈ మార్గంలో గోతుల కారణంగా ప్రమాదాల ముప్పు కూడా నెలకొంది. ప్రయాణికుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని ఆర్అండ్‌బీ శాఖ అధికారులు సుమారు 15 రోజుల క్రితం గోతులు పూడ్చేందుకు కంకర చిప్స్‌ను రోడ్డుపై పోయించినప్పటికీ, ఇంత వరకు వాటిని గోతుల్లో వేసి పూడ్చకపోవడంపై స్థానికంగా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రోడ్డుపై కంకర చిప్స్ పడి ఉండటంతో వాహనదారులకు మరింత ఇబ్బంది కలుగుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ పరిస్థితిని గమనించిన స్థానిక సామాజిక కార్యకర్త, న్యాయవాది కర్నె రవీ స్పందించి మున్సిపల్ సిబ్బందిని పిలిపించారు. సిబ్బందితో కలిసి గోతులు ఏర్పడిన ప్రాంతాలను పరిశీలించి, అక్కడే కంకర చిప్స్ వేయించి గోతులను పూడ్చే పనులను దగ్గరుండి పర్యవేక్షించారు.ప్రజలు ఇబ్బందులు పడుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంతోనే తాను స్పందించాల్సి వచ్చిందని కర్నె రవి తెలిపారు. పట్టణంలోని ప్రధాన రహదారులపై ఏర్పడిన గోతులను వెంటనే గుర్తించి శాశ్వత పరిష్కారం చూపాలని ఆయన సంబంధిత అధికారులను కోరారు.ప్రజల రాకపోకలకు కీలకమైన ప్రధాన రహదారుల విషయంలో అధికారులు ఇకనైనా నిర్లక్ష్యం వీడి, గోతులను తాత్కాలికంగా కాకుండా నాణ్యతతో శాశ్వతంగా మరమ్మతులు చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## నూతనంగా ఏర్పాటు చేసిన 'డాక్టర్ జ్యోత్స్న మెటర్నిటీ, ఫెర్టిలిటీ హాస్పిటల్'ను ప్రారంభించిన ఎమ్మెల్సీ తాతా మధుసూదన్



**ఖమ్మం, సెప్టెంబర్ 4, నేటి శుభోదయ :** స్థానిక ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలు మరింత చేరువ కావాలని శాసనమండలి సభ్యులు తాతా మధుసూదన్ ఆకాంక్షించారు. నూతనంగా ఏర్పాటు చేసిన "డాక్టర్ జ్యోత్స్న మెటర్నిటీ మరియు ఫెర్టిలిటీ హాస్పిటల్" ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన విశిష్ట అతిథిగా హాజరై, రిబ్బన్ కట్ చేసి ఆసుపత్రిని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ మాట్లాడుతూ ఆధునిక కాలంలో మాతాశిశు సంరక్షణతో పాటు సంతానలేమి సమస్యలకు అత్యాధునిక వైద్యం ఎంతో అవసరమని పేర్కొన్నారు.నిపుణులైన వైద్యులు, అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన సేవలను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమన్నారుడాక్టర్ జ్యోత్స్న, శ్రీకాంత్ కి, ఆసుపత్రి యాజమాన్యానికి, వైద్య సిబ్బందికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపుతూ, ఈ వైద్యశాల ప్రజలకు విశేష సేవలందించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రముఖులు, ఇతర వైద్యులు, ఆసుపత్రి సిబ్బంది, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

## పదేళ్లు పాలించారు.. ప్రజలకు ఏం చేశారు?

- **బాకీ కార్డు"తో మళ్లీ ప్రజలను మభ్యపెట్టొద్దు**
- **బీఆర్ఎస్ నేతలకు టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అర్షం అశోక్ సూటి సవాల్**



**వరంగల్, సెప్టెంబర్ 4, నేటి శుభోదయ :** గత బీఆర్ఎస్ ప్రభుత్వ పదేళ్ల పాలనలో ప్రజలకు ఒరిగిందేమీ లేదని టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అర్షం అశోక్ తీవ్రస్థాయిలో విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా బీఆర్ఎస్ మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు "బాకీ కార్డు"ను తెరపైకి తీసుకొచ్చి ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. హనుమకొండ బాలసముద్రంలో శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ ముందుకు సాగుతోందని అశోక్ తెలిపారు. పేదలకు ఇందిరమ్మ ఇళ్లు, రైతులకు రుణమాఫీ, ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, వృద్ధులు, ఒంటరి మహిళలకు పించన్లు, రాష్ట్ర ప్రజలకు ఉచిత రేషన్ సన్నబియ్యం వంటి సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిందని అశోక్ ఆరోపించారు. కుటుంబ పాలన కొనసాగిస్తూ ప్రజా సమస్యలను పట్టించుకోలేదని విమర్శించారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించిన వారిపై కేసులు, అరెస్టులు, నిర్బంధాలు, దాడులు జరిగాయని ఆరోపిస్తూ.. గత పాలనలో ఏం చేశారో బీఆర్ఎస్ నేతలు ప్రజల ముందుకు వచ్చి చెప్పాలని సవాల్ విసిరారు."గత మీ ప్రభుత్వంలో పేదలకు ఏం చేశారు? ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చారా? ఉచిత విద్యుత్ అందించారా? మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించారా? రాష్ట్ర ప్రజలకు ఉచిత రేషన్ సన్నబియ్యం ఇచ్చారా?" అని అర్షం అశోక్ ప్రశ్నించారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు ముందు దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తామని, దళితులకు మూడెకరాల భూమి ఇస్తామని, ఇంటికో ఉద్యోగం కల్పిస్తామని హామీలు ఇచ్చారని ఆయన గుర్తుచేశారు. ఆ హామీల పరిస్థితి ఏమైందో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.ప్రస్తుతం "బాకీ కార్డు" పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేయడం మానుకోవాలని అశోక్ హితవు పలికారు. గత పదేళ్లలో ప్రజలకు చేసిన పనులు, అమలు చేసిన హామీలపై పూర్తి లెక్కలు ప్రజల ముందు పెట్టిన తర్వాతే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించాలని అన్నారు.ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందని పేర్కొన్న అశోక్.. బీఆర్ఎస్ పాలనను ప్రజలు తిరస్కరించి కాంగ్రెస్‌కు ప్రజా పాలన బాధ్యతలు అప్పగించారని అన్నారు. ఇకనైనా బీఆర్ఎస్ నేతలు విమర్శల రాజకీయాలు పక్కన పెట్టి ప్రజా సమస్యలపై మాట్లాడాలని సూచించారు

## శాంతినికేతన్ లో కృష్ణాష్టమి




**సంగారెడ్డి, సెప్టెంబర్ 4, నేటి శుభోదయ :** నేడు సదాశివపేట పట్టణం నందు శాంతినికేతన్ విద్యాలయంలో మానవాళికి మార్గదర్శకుడైన ఆనందగోపాలకృష్ణుని జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.శ్రీకృష్ణ జన్మాష్టమి పురస్కరించుకొని విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రైవేటు పాఠశాల యాజమాన్యాల సంఘం జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ ప్రభు మాట్లాడుతూ శ్రీకృష్ణ జన్మాష్టమి పుష్కరించుకొని పాఠశాల చిన్నారులు రాధాగోపిక శ్రీకృష్ణా వేషధారణతో పాఠశాల మధురానగరం లా కనిపించింది. మనిషి మనిషిగా బతకమని మంచి సందేశాన్ని ఇచ్చి మానవాళిని సన్మార్గంలో నడిపించినటు వంటి మహోన్నతమైనటువంటి జ్ఞానాన్ని భగవద్గీత ద్వారా సమాజానికి అందించినటువంటి శ్రీ కృష్ణ భగవానుడి జన్మదినాన్ని శ్రీ కృష్ణాష్టమిగా పాఠశాలల్లో జరుపుకోవడం చాలా హర్షించదగ్గ విషయం .జాతీయ నాయకులతో పాటు ధర్మ పరిరక్షణ కృషి చేసిన ఇలాంటి పండగలు పాఠశాలలో నిర్వహించుకోవడం విద్యార్థులకు మంచి సందేశాన్ని అందించడానికి అవకాశం ఉంటుందని అన్నారు. ఈరోజు ప్రత్యేకంగా అలంకరించుకొని రావడానికి విద్యార్థులకు పాఠశాల తరపున ప్రత్యేక అభినందించడం జరిగింది చూడముచ్చటగా అలంకరించిన తల్లిదండ్రులకు పాఠశాల హృదయపూర్వక ధన్యవాదాలు అని అన్నారు ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ అరవింద శ్రీ మరియు ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి సుప్రియ మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు

నేటి శుభోదయ



# పదవి పెద్దది.. ప్రాధాన్యత శూన్యం!

- బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శికి పార్టీలో చిన్నచూపు?
- నాయకత్వంలో సమన్వయ లోపంపై కార్యకర్తల్లో చర్చ
- ప్రోటోకాల్ పాటించడం లేదంటూ విమర్శలు




**మహబూబాబాద్, సెప్టెంబర్ 4, నేటి శుభోదయ :** మహబూబాబాద్ జిల్లా కురవి మండలానికి చెందిన సీనియర్ వార్డు సభ్యుడు నూతక్కి సాంబశివరావుకు బీఆర్ఎస్ పార్టీలో కీలక పదవి దక్కినా, ఆ స్థాయికి తగిన ప్రాధాన్యత లభించడం లేదనే చర్చ పార్టీలో సాగుతోంది. ప్రజలకు, పార్టీకి ఆయన చేసిన సేవలను గుర్తించి గతంలో నిర్వహించిన పార్టీ మండల, గ్రామ కమిటీల ఎన్నికల్లో తోట లాలయ్యను మండల అధ్యక్షుడిగా, నూతక్కి సాంబశివరావును మండల ప్రధాన కార్యదర్శిగా అధికారికంగా ఎన్నుకున్నట్లు పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. మండల ప్రధాన కార్యదర్శి పదవి పార్టీ వ్యవస్థలో కీలకమైనదిగా ఉన్నప్పటికీ, పలు పార్టీ కార్యక్రమాల్లో నూతక్కి సాంబశివరావుకు తగిన ప్రాధాన్యత ఇవ్వడం లేదనే అభిప్రాయాలు కొందరు కార్యకర్తల నుంచి వ్యక్తమవుతున్నాయి. పదవి పెద్దదే.. కానీ పార్టీలో గుర్తింపు, ప్రాధాన్యత మాత్రం కనిపించడం లేదని పలువురు కార్యకర్తలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం. పార్టీ కార్యక్రమాల్లో మండల అధ్యక్షులు, సీనియర్ నాయకులతో పాటు మండల ప్రధాన కార్యదర్శికి కూడా తగిన ప్రాధాన్యత, సమన్వయ బాధ్యతలు ఉండాల్సి ఉంటుందని కార్యకర్తలు అభిప్రాయపడుతున్నారు. అయితే ప్రస్తుతం అందుకు భిన్నమైన పరిస్థితులు కనిపిస్తున్నాయని వారు పేర్కొంటున్నారు.

**పార్టీలో సమన్వయం కొరవడిందా?**

మండల స్థాయిలో పార్టీని బలోపేతం చేయాల్సిన అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి తదితర నాయకుల మధ్య సమన్వయం కీలకమని రాజకీయ పరిశీలకులు పేర్కొంటున్నారు. కీలక పదవిలో ఉన్న నాయకుడికి కార్యక్రమాల నిర్వహణలో తగిన భాగస్వామ్యం, సమాచారం, బాధ్యతలు కల్పించకపోతే పార్టీ శ్రేణుల్లో అసంతృప్తి పెరిగే అవకాశం ఉందని వారు విశ్లేషిస్తున్నారు. "తోటి నాయకులకు ఉన్న విలువ మండల ప్రధాన కార్యదర్శికి లేదా?" అనే ప్రశ్నలు పార్టీ కార్యకర్తల్లో వినిపిస్తున్నాయి. పార్టీ కోసం పనిచేసిన సీనియర్ నాయకుడికి పదవి ఇచ్చిన తర్వాత ఆ పదవికి తగిన గౌరవం, బాధ్యత, ప్రాధాన్యత కల్పించాల్సిన అవసరం ఉందని కార్యకర్తలు అంటున్నారు.

**పదవి ఇచ్చిన పార్టీ.. బాధ్యతలు ఎందుకు?**

నూతక్కి సాంబశివరావును మండల ప్రధాన కార్యదర్శిగా నియమించిన పార్టీ నాయకత్వం, ఆయనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించే అవకాశం కల్పిస్తున్నదా? అనే చర్చ కూడా జరుగుతోంది. పదవి కేవలం పేరుకే పరిమితమైతే దాని వల్ల పార్టీకి, నాయకుడికి ప్రయోజనం ఏమిటనే ప్రశ్నలు కార్యకర్తల్లో వ్యక్తమవుతున్నాయి. మండల స్థాయిలో నాయకుల మధ్య సమన్వయం పెంచి, ప్రతి నాయకుడికి తగిన గౌరవం, ప్రాధాన్యత కల్పించాలని పార్టీ శ్రేణులు కోరుతున్నాయి. ఈ అంశంపై బీఆర్ఎస్ జిల్లా, మండల నాయకత్వం స్పందించి స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

# పైప్‌లైన్ పేరిట పట్టణ రహదారులకు పాతర ?

- తవ్వడమే తప్పు.. పూడ్చే బాధ్యత మరిచారా?
- ప్రజాధనం వృథా.. ప్రజలకు నరకయాతన
- కొందరి ప్రయోజనాల కోసమే మున్సిపాలిటీ వ్యవస్థ?



**మహబూబాబాద్, సెప్టెంబర్ 4, నేటి శుభోదయ :** మహబూబాబాద్ పట్టణంలో ఇంటింటికీ నీటి పైప్‌లైన్ ఏర్పాటు పేరుతో జరుగుతున్న పనులు ప్రజలకు మేలు చేయాల్సింది పోయి తీవ్ర ఇబ్బందులకు కారణ మవుతున్నాయనే విమర్శలు వెల్లు వెత్తుతున్నాయి. పట్టణంలోని ప్రధాన రహదారులతో పాటు వివిధ వార్డుల్లో ఉన్న రోడ్లను యంత్రాలతో అడ్డగోలుగా తొలగిస్తూ పైప్‌లైన్లు ఏర్పాటు చేస్తున్నప్పటికీ, పనులు పూర్తయిన ప్రాంతాల్లో రహదారులను సక్రమంగా పునరుద్ధరించకపోవడంతో పట్టణం మొత్తం గుంతలు, మట్టి దిబ్బలు, దుమ్ముతో అస్తవ్యస్తంగా మారుతోంది.

**తవ్వడంలో ఉన్న శ్రద్ధ.. పూడ్చడంలో ఎందుకు లేదు?**

పైప్‌లైన్ కోసం రోడ్లను తొలగించడం ఒకవైపు అయితే, తవ్విన ప్రాంతాలను వెంటనే నాణ్యతా ప్రమాణాలతో పూడ్చి రహదారిని యథాస్థితికి తీసుకురావాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉంది. అయితే పలుచోట్ల పైప్‌లైన్ పనులు పూర్తయినా రోడ్ల పునరుద్ధరణ మాత్రం కనిపించడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.దీంతో ద్విచక్ర వాహనదారులు, ఆటోలు, కార్లతో పాటు పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షం పడితే పరిస్థితి మరింత దారుణంగా మారే అవకాశం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**ప్రజాధనం ఎవరి కోసం?**

ప్రజలకు తాగునీటి సౌకర్యం కల్పించేందుకు ప్రభుత్వం నిధులు కేటాయిస్తే, ఆ పనుల పేరుతో రహదారులు ధ్వంసమై తిరిగి వాటి పునరుద్ధరణ జరగకపోవడం ప్రజాధనానికి ద్వంద్వ నష్టంగా మారుతోంది. ఒకసారి రోడ్డు నిర్మాణానికి ఖర్చు చేసిన నిధులు వృథా కావడంతో పాటు, భవిష్యత్తులో అదే రహదారిని మళ్లీ నిర్మించేందుకు మరోసారి ప్రజాధనం ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది.

**కొందరికి మేలు.. ప్రజలకు మాత్రం ఇబ్బందులా?**

పట్టణ ప్రజల సౌకర్యం కోసం పనిచేయాల్సిన మున్సిపాలిటీ వ్యవస్థ కొందరి ప్రయోజనాలకు అనుగుణంగా పనిచేస్తుందా? అనే ప్రశ్నలు ప్రజల్లో వ్యక్త మవుతున్నాయి. పనుల ప్రణాళిక, కాంట్రాక్టు నిబంధనలు, పనుల నాణ్యత, రోడ్ల పునరుద్ధరణకు సంబంధించిన బాధ్యతలను అధికారులు బహిరంగంగా వెల్లడించాలని ప్రజలు కోరుతున్నారు.

**తవ్విన రోడ్లను ఎవరు పూడ్చాలి?**

ఎప్పటిలోగా పునరుద్ధరించాలి? ఇందుకు కేటాయించిన నిధులు ఎంత? పనుల నాణ్యతను ఎవరు పర్యవేక్షిస్తున్నారు? అనే ప్రశ్నలకు మున్సిపల్ అధికారులు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది.

**అధికారుల నిర్లక్ష్యానికి అద్దం పడుతున్న రహదారులు**

పట్టణ అభివృద్ధి అంటే కొత్త పనులు ప్రారంభించడం మాత్రమే కాదని, ఇప్పటికే ఉన్న ప్రజా ఆస్తులను కాపాడటం కూడా అధికారుల బాధ్యతేనని ప్రజలు అంటున్నారు. పైప్‌లైన్ పనులు కొనసాగుతున్నాయనే పేరుతో రోడ్లను అస్తవ్యస్తంగా వదిలేయడం అభివృద్ధి కాదు.. ప్రజలకు ఇబ్బందులు సృష్టించడమే అని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.మున్సిపల్ అధికారులు ఇప్పటికైనా పట్టణంలోని పైప్‌లైన్ పనులను పూర్తిస్థాయిలో సమీక్షించి, తవ్విన రహదారులన్నింటినీ నాణ్యతా ప్రమాణాలతో వెంటనే పునరుద్ధరించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. లేకపోతే ప్రజాధనం వృథా అవుతున్న తీరుపై ఉన్నతాధికారులు సమగ్ర విచారణ చేపట్టాలని కోరుతున్నారు.

# కాంగ్రెస్ 1000 రోజుల మోసాలపై ప్రజా పోరాటం : కందాళ ఉపేందర్ రెడ్డి





**ఖమ్మం, సెప్టెంబర్ 4, నేటి శుభోదయ :** ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి గ్రామంలోని పీఎస్ఆర్ సర్కిల్ వద్ద కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల వైఫల్య పాలనకు నిరసనగా నిర్వహించిన వంటావార్పు కార్యక్రమంలో పాలేరు మాజీ శాసనసభ్యులు కందాళ ఉపేందర్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు.కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల పాలనలో మహిళలు, వృద్ధులు, వికలాంగులు, నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేసిందని పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి ఆరోపించారు.బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన వంటావార్పు కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రూ.2,500 మహిళా ఆర్థిక సాయం, రూ.500 గ్యాస్ సిలిండర్, తులం బంగారం, వికలాంగులకు రూ.6,000 పెన్షన్ వంటి హామీల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు.పాలేరు ప్రాంత రైతుల పంటలను కాపాడేందుకు నాగార్జునసాగర్ నుంచి నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. వ్యక్తిగత విమర్శలు మాని ప్రజలకు మంచి పాలన అందించాలని కాంగ్రెస్ నేతలకు సూచించారు.ప్రజా సమస్యలపై పోరాటంలో ప్రజలకు అండగా ఉంటానని కందాళ ఉపేందర్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ వంటా వార్పు కార్యక్రమం





**ఖమ్మం, సెప్టెంబర్ 4, నేటి శుభోదయ :** కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం 100 రోజుల్లో అమలు చేస్తానని ఇచ్చిన 420 హామీలు,ఆరు గ్యారెంటీలు 1000 రోజులైనా అమలు చేయనందుకు నిరసనగా మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఖమ్మం పాత ధర్నా చౌక్ వద్ద వంట వార్పు కార్యక్రమం నిర్వహించారు.ప్రజలను మభ్యపెట్టి, తెలంగాణలో ప్రతి మహిళకు రూ 2,500 ఇస్తా అన్న హామీని నెరవేర్చలేదు. వృద్ధులకు, వితంతువులకు,ఒంటరి మహిళలకు,పీడిత కార్మికులకు రూ 4,000 పెన్షన్ చేస్తామన్నారు.వికలాంగులకు కేసీఆర్ ఇచ్చిన రూ 4,000 పెన్షన్‌ను రూ 6,000 చేస్తామని చెప్పి ఓట్లు దండుకున్నారు.గ్యాస్ సబ్సిడీ రూ 500 ఇస్తామని చెప్పి మాట తప్పారు, సబ్సిడీ ఇవ్వలేదు.చదువుకునే పిల్లలకు స్కూటీలు ఇస్తామని చెప్పి ఓట్లు దండుకొని స్కూటీలు ఇవ్వలేదు.కళ్యాణ లక్ష్మి , షాదీ ముబారక్ కింద తులం బంగారం ఇస్తామని చెప్పి ఓట్లు దండుకున్నారు.మహిళలకు నెలకు రూ 2,500 చొప్పున ఒక్కొక్క ప్రతి మహిళకు రూ 82,500 బాకీ పడ్డారు.కళ్యాణ లక్ష్మి , షాదీ ముబారక్ కింద తులం బంగారం బాకీ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేసారు.కార్యక్రమంలో నాయకులు పగడాల నాగరాజు,భీరెడ్డి నాగచంద్ర రెడ్డి,కర్నాటి కృష్ణ,బచ్చు విజయ్ కుమార్,ఖమర్,మక్బుల్, కూరాకుల వలరాజు, జ్యోతిరెడ్డి,పల్లా రోజులీనా, పగడాల శ్రీవిద్య,బిక్కసాని ప్రశాంతి లక్ష్మి జస్వంత్,మాటేటీ అరుణ నాగేశ్వర రావు,తోట రామారావు,బత్తుల మురళి, లక్ష్మి ప్రసన్న, షకీనా, మహిళలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమం, అభివృద్ధిని చూసి ఓర్వలేకే ప్రతిపక్షాల అసత్య ప్రచారం

- కురవి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాలగాని శ్రీనివాస్ గౌడ్



**మహబూబాబాద్, సెప్టెంబర్ 4, నేటి శుభోదయ :** కురవి మండల కేంద్రంలో బాలగాని శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజల్లో లభిస్తున్న ఆదరణను చూసి ఓర్వలేకనే బీఆర్ఎస్, బీజేపీ నాయకులు రాజకీయ విమర్శలు, అసత్య ప్రచారాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. అధికారంలో ఉన్న సమయంలో ప్రజా సమస్యలను పట్టించుకోని వారు, ఇప్పుడు ప్రజల పక్షాన మాట్లాడుతున్నట్లు నటించడం హాస్యాస్పదంగా ఉందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెయ్యి రోజులలోనే రూ.2 లక్షల వరకు రైతు రుణమాఫీ, 67 వేల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం, లక్షలాది నూతన రేషన్ కార్డుల మంజూరు, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసిందని తెలిపారు. వీటితో పాటు రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలను ప్రభుత్వం చేపడుతోందన్నారు.డోర్నకల్ నియోజకవర్గంలో అభివృద్ధికి కొత్త దిశడోర్నకల్ నియోజకవర్గంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ కృషితో గత రెండున్నర సంవత్సరాలుగా అనేక కీలక అభివృద్ధి కార్యక్రమాలు ముందుకు సాగుతున్నాయని బాలగాని శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.కురవి మండలంలో సుమారు రూ.200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్, నర్సింహులపేటలో తెలంగాణ పబ్లిక్ స్కూల్, మరిపెడలో 50 పడకల ఆసుపత్రి, మున్సిఫ్ కోర్టు, వ్యవసాయ మార్కెట్, డోర్నకల్‌లో స్కిల్ డెవలప్‌మెంట్ కాలేజీ వంటి కీలక అభివృద్ధి కార్యక్రమాలను తీసుకురావడం జరిగిందన్నారు.గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో రెండున్నర సంవత్సరాల పాలనలో ప్రజలకు ఉపయోగపడే ఇంతటి కీలక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టలేదని ఆయన విమర్శించారు. మిషన్ కాకతీయ పేరుతో నిధుల దుర్వినియోగానికి పాల్పడ్డారని ఆరోపించారు.ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలు ప్రత్యక్షంగా గమనిస్తున్నారని, ప్రతిపక్షాలు ఎన్ని విమర్శలు, అసత్య ప్రచారాలు చేసినా ప్రజలు వాస్తవాలను అర్థం చేసుకుంటున్నారని బాలగాని శ్రీనివాస్ గౌడ్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలే తమకు ప్రజల నుంచి మరింత బలం, ఆదరణ తీసుకొస్తున్నాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షులు నారాయణ రాజేంద్ర కుమార్, ఆలయ చైర్మన్ కొర్ని రవీందర్ రెడ్డి, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, జిల్లా కోశాధికారి గార్లపాటి వెంకట రెడ్డి, మండల యూత్ ఉపాధ్యక్షులు కొర్ని అనిల్ పాల్గొన్నారు.అలాగే వివిధ గ్రామాల సర్పంచులు నీలం వెంకన్న, లాల్ సింగ్, చింతమల్ల ప్రవీణ్, జక్కుల మాధవి–నాగన్న, మాలోత్ స్వరూప–హరిలాల్, బండ రాజేశ్వరి–రామకృష్ణ, మంగా–దేవేందర్, నీలా–మంగీలాల్, భూక్య కవిత–సుధాకర్, ఉప సర్పంచులు మంగీలాల్, కొర్ని సునీత–చందు, గ్రామ అధ్యక్షులు బండి మల్లయ్య, దొంగల జనార్ధన్ రెడ్డి, గాండ్ల సతీష్, ఎస్కే యాకూబ్ పాషా, భూక్య కిషన్ నాయక్, అనబత్తుల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.మండల సీనియర్ నాయకులు శ్యామల శ్రీనివాస్, బత్తుల వీరన్న, బసవ ప్రభాకర్, గడిల బిక్షపతి, మిరియాల లక్ష్మయ్య, సంగెమ్ నాగరాజు, భూక్య కుమార్, తరాల వీరన్న, రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఈ బయ్యారం ఎస్‌బీఐ లో లింకేజీ రగడ!

- బ్యాంకు మిత్ర చేతివాటంపై గ్రూప్ సభ్యులు ఆగ్రహం
- లంచం ఇస్తేనే పని జరుగుతోంది' అంటూ లబ్ధిదారుల ఆరోపణలు..







**పినపాక, సెప్టెంబర్ 4, నేటి శుభోదయ :** పినపాక మండలం ఈ బయ్యారం స్టేట్ బ్యాంక్‌లో లింకేజీ రుణాల మంజూరు ప్రక్రియపై పలు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. బ్యాంకులో పనిచేస్తున్న బ్యాంకు మిత్ర రుణాల మంజూరులో చేతివాటం ప్రదర్శిస్తున్నారని పలువురు స్వయం సహాయక సంఘాల గ్రూపు సభ్యులు, లింకేజీ రుణాల లబ్ధిదారులు ఆరోపిస్తున్నారు..రుణాల కోసం బ్యాంకును ఆశ్రయిస్తున్న గ్రూపు సభ్యుల నుంచి అనవసరమైన జాప్యం చేస్తున్నారని, కొందరి పనులు మాత్రం త్వరగా పూర్తవుతున్నాయని వారు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా లంచం ఇవ్వనిదే రుణాలకు సంబంధించిన పనులు ముందుకు సాగడం లేదని పలువురు లబ్ధిదారులు తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు. రుణం కోసం అవసరమైన ప్రక్రియ పూర్తి చేసుకున్నప్పటికీ తమను బ్యాంకు చుట్టూ తిప్పుతున్నారని కొందరు గ్రూపు సభ్యులు వాపోతున్నారు. పేద, మధ్యతరగతి మహిళా సంఘాలకు ఆర్థికంగా చేయూతనిచ్చేందుకు ప్రభుత్వం, బ్యాంకులు అందిస్తున్న లింకేజీ రుణాలు కొందరి వ్యవహార శైలితో ఇబ్బందులకు గురవుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇదిలా ఉండగా, బ్యాంకు మిత్రకు వెలుగు ఏపీఎం అండదండలు ఉన్నాయనే ఆరోపణలు కూడా గ్రూపు సభ్యుల నుంచి వినిపిస్తున్నాయి. అయితే ఈ ఆరోపణలపై సంబంధిత అధికారులు వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాల్సిన అవసరం ఉందని వారు కోరుతున్నారు. లింకేజీ రుణాల మంజూరులో ఎలాంటి అక్రమాలకు తావులేకుండా పారదర్శకంగా విచారణ చేపట్టాలని గ్రూపు సభ్యులు డిమాండ్ చేస్తున్నారు. రుణాల మంజూరులో చేతివాటం, లంచాల వ్యవహారం నిజమేనా? ఎవరి ప్రమేయం ఉంది? లబ్ధిదారుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారనే ఆరోపణల్లో వాస్తవమెంత? అనే అంశాలపై అధికారులు సమగ్రంగా దర్యాప్తు చేయాలని కోరుతున్నారు.అధికారులు బ్యాంకు రికార్డులు, రుణ దరఖాస్తులు, మంజూరు వివరాలు, లబ్ధిదారుల వాంగ్మూలాలను పరిశీలిస్తే అసలు విషయం బయటపడుతుందని గ్రూపు సభ్యులు పేర్కొంటున్నారు. ఆరోపణలు నిజమని తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, నిరాధార ఆరోపణలైతే వాటిని కూడా స్పష్టం చేయాలని వారు కోరుతున్నారు.పేద మహిళా సంఘాలకు అందాల్సిన రుణాల విషయంలో అక్రమాలకు, లంచాలకు ఆస్కారం లేకుండా ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి సమగ్ర విచారణ చేపట్టాలని లబ్ధిదారులు డిమాండ్ చేస్తున్నారు.

## ధర్పల్లి మండల కేంద్రంలో బిఆర్ఎస్ 'వంటా-వార్పు

- ప్రభుత్వ విధానాలపై హోరెత్తిన నిరసనలు




**నిజామాబాద్ రూరల్ ధర్పల్లి, సెప్టెంబర్ 04, నేటి శుభోదయ :** ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ ధర్పల్లి మండల కేంద్రంలో భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) ఆధ్వర్యంలో నిర్వహించిన 'వంటా–వార్పు' నిరసన కార్యక్రమం అత్యంత ఉత్సాహపూరిత వాతావరణంలో జరిగింది. ఈ కార్యక్రమానికి పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చారు. మండల కేంద్రంలో రోడ్డుపైనే వంటా–వార్పు చేపట్టి, ప్రభుత్వ తీరుకు వ్యతిరేకంగా నినాదాలతో హోరెత్తించారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ విజీ గౌడ్, మాజీ జడ్పీటీసీ జగన్, మాజీ ఎంపీపీ నల్ల సారిక హనుమంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ వైఖరిపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ప్రజల సంక్షేమాన్ని పక్కనబెట్టి కాలయాపన చేస్తోందని విమర్శించారు. క్షేత్రస్థాయిలో రైతులు, పేదలు మరియు సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారి సమస్యలను పరిష్కరించేలా ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలపై బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు నిరంతరం పోరాడుతాయని, ప్రభుత్వ తీరు మారకపోతే రాబోయే రోజుల్లో నిరసనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల, గ్రామ స్థాయి ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, యువజన విభాగం ప్రతినిధులు మరియు మహిళా కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ వైఫల్యాలపై కారేపల్లిలో బీఆర్ఎస్ కదం తొక్కింది : ఎమ్మెల్సీ తాతా మధుసూదన్

- ఎన్నికల హామీలు విస్మరించిన కాంగ్రెస్ సర్కార్‌కు రోజులు దగ్గరపడ్డాయి
- రైతులు, పేదలు, విద్యార్థులను నిలువునా మోసం చేసిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం
- తెలంగాణకు శ్రీరామరక్ష కేసీఆర్ నాయకత్వమే





**ఖమ్మం, సెప్టెంబర్ 4, నేటి శుభోదయ :** అధికారంలోకి వచ్చేందుకు ఆచరణ సాధ్యంకాని అబద్ధపు హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలే తగిన బుద్ధి చెబుతారని ఎమ్మెల్సీ తాతా మధు హెచ్చరించారు. ఎన్నికల హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు వైరా నియోజకవర్గం కారేపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన 'వంటా–వార్పు' నిరసన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు బానోత్ చంద్రావతి, వైరా మెంబర్షిప్ ఇంచార్జి గుండాల (ఆర్జేసి) కృష్ణ, నియోజకవర్గ నాయకులు లకావత్ గిరిబాబు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ మాట్లాడుతూ కేసీఆర్ హయాంలో రైతులు, పేదలు, మహిళల సంక్షేమానికి పెద్దపీట వేస్తే కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు గోసపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో కేసీఆర్ రూ.200 ఉన్న పెన్షన్‌ను రూ.2000కు, దివ్యాంగులకు రూ.4000కు పెంచి ఆసరాగా నిలిచారని గుర్తుచేశారు. ఆడబిడ్డల పెళ్లిళ్లకు కల్యాణలక్ష్మి ద్వారా లక్ష రూపాయలు అందించిన ఘనత బీఆర్ఎస్‌దేనన్నారు.రైతుబంధు కింద ఎకరానికి రూ.10,000 సాయం, ఉచిత విద్యుత్, సకాలంలో సాగునీరు అందించి వ్యవసాయాన్ని పండుగలా మార్చిన చరిత్ర కేసీఆర్‌ది అయితే నేడు కాంగ్రెస్ పాలకులు వరి వేస్తే ఉరి అంటూ రైతులను ఆందోళనకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. రూ.15,000 రైతుభరోసా, కల్యాణలక్ష్మి తో పాటు తులం బంగారం, మహిళలకు నెలకు రూ.2500, విద్యార్థినులకు స్కూటీలు, నిరుద్యోగులకు రెండు లక్షల ఉద్యోగాలంటూ ఎన్నికల వేళ ఊదరగొట్టిన కాంగ్రెస్ గద్దెనెక్కాక ఆ హామీలను గాలికొదిలేసిందని విమర్శించారు.గోదావరి జలాలను ఆంధ్రా పాలకులు అక్రమంగా తరలించుకుపోతున్నా ప్రస్తుత ప్రభుత్వం నోరు మెదపడం లేదని, ప్రాజెక్టుల మోటార్లు ఆన్ చేసి చెరువులు నింపే పరిస్థితి కూడా లేకుండా పోయిందని ధ్వజమెత్తారు. స్థానిక అభివృద్ధి పనులకు నిధులు కేటాయించకుండా, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల నిధులను సైతం నిలిపివేసి కేవలం భూములు అమ్ముకోవడమే పనిగా పెట్టుకున్నారని ఆరోపించారు. రాష్ట్రం మళ్లీ ప్రగతి పథంలో నడవాలన్నా, ప్రజల సంక్షేమం నిలబడాలన్నా కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమని, రాబోయే రోజుల్లో వైరా నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ పూర్వవైభవాన్ని సాధిస్తుందని ఆయన స్పష్టం చేశారు. అనంతరం ఇల్లందు నియోజకవర్గం కామేపల్లి మండలం కోట మైసమ్మ గుడి వద్ద ఏర్పాటు చేసిన 'వంటా–వార్పు' కార్యక్రమంలో ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఉన్నం వీరేందర్, ముత్యాల సత్యనారాయణ, రావూరి శ్రీనివాస్ కట్టా కృష్ణార్జున, పోట్ల శ్రీనివాసరావ, బాణాల వెంకటేశ్వర్లు, మనీషా, ముత్యాల వెంకటప్పారావు, మద్దెల రవి, రాందాస్, గౌస్, స్థానిక సర్పంచులు కుమార్, అంతోటీ అచ్చయ్యా, వడియాల కృష్ణారెడ్డి, మరియు తదితర నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## 10న ఛలో హైదరాబాద్ బాట పట్టండి

- పిఆర్సి, డిఏ ప్రకటించాలి
- ఉద్యోగ విరమణ బకాయిలు సత్వరం చెల్లించాలి
- హెల్త్ కార్డులు పెన్షనర్ల పాట్లు




**ఖమ్మం, సెప్టెంబర్ 4, నేటి శుభోదయ :** పెన్షనర్ల, ఉద్యోగ ఉపాధ్యాయుల హక్కులు, న్యాయం, గౌరవం కోసం ఈనెల 10 న హైదరాబాద్ లో జరిగే హక్కుల సాధనసభలో వందలాదిగా పాల్గొని జయప్రదం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం(ఎస్జిపిఏటి) రాష్ట్ర కార్యదర్శి విమేరిఏసుపాదం, జిల్లా అధ్యక్షులు పరిశపుల్లయ్య కోరారు.శుక్రవారం ఎస్జిపిఏటి ముఖ్యకార్యకర్తల సమావేశం కృషిభవన్ లో జరిగింది.సమావేశానికి అధ్యక్షత వహించిన పరిశపుల్లయ్య మాట్లాడుతూ పెన్షనర్లు, ఉపాధ్యాయ, ఉద్యోగుల హక్కులు, న్యాయం, గౌరవం కోసం ఈనెల 10 న జరిగే హక్కుల సాధన సభలో పెన్షనర్లు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.పిఆర్సి సత్వరం ప్రకటించాలని,డిఏ మంజూరు చేయాలని,హెల్త్ స్కీమ్ సక్రమంగా నిర్వహించాలని, పెన్షనర్ల ఉద్యోగ విరమణ బకాయిలు సత్వరం చెల్లించాలని, పెన్షనర్ల కోసం ప్రత్యేక డైరెక్టరేట్ ఏర్పాటు చేయాలని, ప్రత్యేక ఉపాధ్యాయులకు నోషనల్ ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలని ఎస్జిపిఏటి జిల్లా అధ్యక్షులు పరిశ పుల్లయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.ఉపాధ్యాయ, ఉద్యోగ, పెన్షనర్ల సమస్యలు పరిష్కారం జరిగేవరకు జేఏసి తన ఉద్యమ కార్యాచరణ కొనసాగించాలని రాష్ట్ర కార్యదర్శి మేరి ఏసుపాదం కోరారు.పెన్షనర్ల సమస్యల పట్ల ప్రభుత్వం తన వైఖరి మార్చుకోవాలని జిల్లా ప్రధాన కార్యదర్శి రాయల రవికుమార్ కోరారు.సమావేశంలో జిల్లా నాయకులు కనపర్తి వెంకటేశ్వర్లు, పెదమళ్ళ సత్యనారాయణ, కొలికొండ శరత్ బాబు, బోజెడ్ల కృష్ణకుమారి, బెల్లం రాధాకృష్ణ మూర్తి, ఊడుగు సుధాకర్ రావు, యండి హుస్సేన్, పివిఆర్కెవి ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

## గడ్కోల్ గ్రామంలో ఘనంగా 'గోపాల కల్వ'



**నిజామాబాద్ రూరల్ సిరికొండ, సెప్టెంబర్ 04, నేటి శుభోదయ :** గడ్కోల్ గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో 'గోపాల కల్వ' కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. గ్రామ సంప్రదాయాలను, పల్లె వాతావరణాన్ని ప్రతిబింబించేలా సాగిన ఈ వేడుకల్లో గ్రామస్తులు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ వేడుకలకు గ్రామ సర్పంచ్ లత గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆమెతో పాటు విలేజ్ డెవలప్‌మెంట్ కమిటీ ప్రతినిధి భూషణ్ రెడ్డి, మాజీ సర్పంచ్ దేవ గౌడ్ మరియు గ్రామ పెద్దలు ఈ కార్యక్రమంలో భాగస్వాములయ్యారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. గ్రామస్తులందరూ ఐక్యంగా ఒకే తాటిపైకి వచ్చి ఇలాంటి వేడుకలను నిర్వహించుకోవడం హర్షణీయమన్నారు. గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో భవిష్యత్తులోనూ ప్రజలందరి సహకారంతో మరిన్ని కార్యక్రమాలు చేపడతామని, గ్రామాన్ని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని వారు పేర్కొన్నారు.మహిళలు, యువకులు, చిన్నారులు భారీ సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొనడంతో గడ్కోల్ గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.

# మల్లారెడ్డి.. ఖబడ్దార్.. హద్దులు దాటితే సహించేది లేదు

- డీసీసీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్‌పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే కఠిన చర్యలు
- అలియాబాద్ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుంకి రమేష్ హెచ్చరిక



**శామీర్ పేట , సెప్టెంబర్ 4 , నేటి శుభోదయ :** డీసీసీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్‌పై బీఆర్ఎస్ నాయకులు ఇష్టారాజ్యంగా మాట్లాడటం సరికాదని అలియాబాద్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంకి రమేష్ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్‌ను విమర్శించే ముందు బీఆర్ఎస్ నాయకులు తమ స్థాయిని గుర్తుంచుకోవాలని ఆయన సూచించారు. హద్దులు దాటి వ్యాఖ్యలు చేస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు.మేడ్చల్ నియోజకవర్గంలోని అలియాబాద్ మున్సిపాలిటీలో తుంకి రమేష్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు మాట్లాడారు. గురువారం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే మల్లారెడ్డితో పాటు బీఆర్ఎస్ నాయకుడు జాంగిర్.. డీసీసీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్‌పై చేసిన వ్యాఖ్యలను వారు తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా తుంకి రమేష్ మాట్లాడుతూ.. "మల్లారెడ్డి ఖబడ్దార్.. కాంగ్రెస్ నాయకులపై ఇష్టారాజ్యంగా మాట్లాడితే సహించేది లేదు. ముఖ్యమంత్రిని విమర్శించే నైతిక హక్కు మీకు లేదు. బీఆర్ఎస్ నాయకుడు జాంగిర్ కూడా తన హద్దుల్లో ఉంటే మంచిది" అని హెచ్చరించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు వజ్రేష్ యాదవ్‌పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే బీఆర్ఎస్ నాయకులపై పార్టీ పరంగా, చట్టపరంగా కఠిన చర్యలు తీసుకునేందుకు వెనుకాడబోమని స్పష్టం చేశారు.కాంగ్రెస్ ఏ–బ్లాక్ అధ్యక్షుడు వేణుగోపాల్‌రెడ్డి, నాయకుడు కంఠం కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. ప్రజా సమస్యలపై నిర్మాణాత్మకంగా మాట్లాడాల్సిన ప్రతిపక్ష నాయకులు వ్యక్తిగత విమర్శలకు దిగడం సరికాదన్నారు. కాంగ్రెస్ నాయకులపై నిరాధార ఆరోపణలు చేస్తే తగిన విధంగా సమాధానం చెబుతామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో మున్సిపల్ కౌన్సిలర్లు సరసం వనజ–అశోక్‌రెడ్డి, సామల జశ్వంత్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి భూమిరెడ్డి నవీన్‌రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ తుంకి బిక్షపతి, మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు మేడి మల్లేష్, యంజాల సుజాతరెడ్డి, తంటం యాదగిరి, గుర్కల సాయికృష్ణయాదవ్, బండారి బాబు, నేమూరి రాంప్రసాద్‌గౌడ్, సంగణమైన కుమార్‌యాదవ్, ముద్దం రాఘవరెడ్డి, వీరారెడ్డి, ధర్మారెడ్డి, జమాల్‌పూర్ బన్సీలాల్, ఊరడి వెంకటేష్, చిలుగురి మల్లేష్, బోయిని సాయి కుమార్, కోడూరి దినేష్, గిర్మాపూర్ నర్సింగరావుగౌడ్, కొమ్ము వినోద్, చాట్లపల్లి నర్సింగ, మణికొండ నవీన్, కుదుముల వెంకటేష్, దొండ మనోహర్, వీరన్నగారి భూపాల్, తలారి సాయిబాబు, ఇనాయత్ సాయి తదితరులు పాల్గొన్నారు.

# స్మార్ట్ కిడ్జ్ లో వేడుకగా శ్రీ కృష్ణ జన్మాష్టమి సంబరాలు

- చిన్ని కృష్ణులు రాధాగోపికల వేషధారణలతో మురిసిన విద్యార్థులు
- ఉట్టి కొట్టే వేడుకలలో సందడే సందడి
- ధర్మం పాటిస్తేనే విజయం వరిస్తుంది అని చెప్పిన శ్రీ కృష్ణుడి సూచనలే ఆదర్శం అంటున్న స్మార్ట్ కిడ్జ్
- గోవర్ధనగిరి ఎత్తిన చిన్ని కృష్ణయ్య







**ఖమ్మం, సెప్టెంబర్ 4, నేటి శుభోదయ :** కృష్ణాష్టమి సంబరాలతో శుక్రవారం స్మార్ట్ కిడ్జ్ పాఠశాల మురిసిపోయింది. చిన్నారులంతా చిన్ని కృష్ణయ్య,రాధా, గోపికల వేషధారణలతో అందరిని అల్లరించారు. బృందావనంలో చిన్నికృష్ణుడు రాధాగోపికలతో పిల్లనగ్రోవి ఊదుతూ చేసిన సరదాలతో సందడి నెలకొంది. ఉయ్యాలలో ఉన్న చిన్ని కృష్ణయ్య చేసిన అద్భుతాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ప్రజలను రక్షించేందుకు చిన్న కృష్ణుడు గోవర్ధన గిరిని చేతితో ఎత్తడం మనుషులతో పాటు గోవులన్నీ గోవర్ధనగిరి కిందకు చేరే సన్నివేశాలు ఆకట్టుకున్నాయి. పిల్లనగ్రోవితో చిన్ని కృష్ణుడు బృందావనం అంతా కలియ తిరుగుతూ నృత్యాలు చేస్తూ సందడి చేసిన సన్నివేశాలు ప్రత్యేకంగా అలరించాయి. చిన్ని కృష్ణుడు పాదముద్రలతో పాఠశాల ఆవరణలో వేసిన రంగురంగుల ముగ్గులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పాఠశాల విద్యార్థులంతా బృందావనంలో చేసిన సందడితో మురిసిపోయారు. యశోద చిన్ని కృష్ణుడికి వెన్న తినిపించే సన్నివేశం, వసుదేవుడు యమునా నది దాటి శ్రీకృష్ణుని గోకులానికి తీసుకొచ్చే సన్నివేశాలు,మన్ను తినే చిన్ని కృష్ణయ్య నోటిలో విశ్వాన్ని చూసి ఆశ్చర్యపోయిన యశోద మొదలగు సన్నివేశాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ జన్మాష్టమి వేడుకలు మన దేశంలో అంతటా నిర్వహిస్తున్నారని, శ్రీకృష్ణ పరమాత్మ ప్రజలందరికీ నిత్యం గమ్యాన్ని సూచిస్తూ, జీవితంలో కలిగే కష్టనష్టాలను పరిష్కరించుకునే విధానాన్ని తెలియజేశారని తెలిపారు. శ్రీకృష్ణుడు బోధించిన భగవద్గీత ప్రతి ఒక్కరి జీవితాలకు దిశా నిర్దేశం చేస్తున్నదని పేర్కొన్నారు. శ్రీకృష్ణుడి చూపిన మార్గంలోనే పాండవులు ప్రయాణించి శ్రీకృష్ణుడి ఆలోచనలను ఆచరించడం వల్లనే పాండవులు ఘన విజయాలను సొంతం చేసుకున్నట్లుగానే విద్యార్థులు శ్రీకృష్ణుడి మార్గంలో సమస్యల పరిష్కారానికి దిశా నిర్దేశాన్ని అనుసరించాలని కోరారు. జన్మాష్టమి వేడుకలలో పాల్గొన్న విద్యార్థులందరికీ అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రాడ్యుయేట్ ఎంఎల్సీ అభ్యర్థిగా పీవీ ..?

- కాంగ్రెస్ తరపున బరిలోకి



**ఖమ్మం, సెప్టెంబర్ 4, నేటి శుభోదయ :** నల్లగొండ,వరంగల్,ఖమ్మం పట్టభద్రుల నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిగా తెలంగాణ రాష్ట్ర సమాచార కమీషనర్ పీవీ శ్రీనివాస్ పేరును ఆ పార్టీ అధిష్టానం పరిశీలిస్తున్నట్లు విస్తృతంగా ప్రచారం జరుగుతోంది. కాంగ్రెస్ పార్టీ లో ఆశావాహులను కాదని పీవీ వైపే మొగ్గుచూపుతున్నట్టు సమాచారం. పార్టీ అధికారంలోకి రాగానే పీవీ ని ఆర్టీ ఐ కమీషనర్ గా ముఖ్యమంత్రి నియమించడం,సీయం తో సన్నిహిత సంబంధాలు వుండడం గమనార్హం. తెలంగాణ మలిదశ పోరులో జర్నలిస్టుగా కీలక పాత్ర పోషించడం, మూడు జిల్లాల్లో ఆయనకు విస్తృత పరిచయాలు కలిగివుండడం,వామపక్ష పార్టీల నేపథ్యం పీవీకి కలిసివచ్చే అంశాలుగా భావిస్తూ ఆయనను పార్టీ అభ్యర్థిగా ఖరా రు చేసే అవకాశముందని అంటున్నారు.

# నూతన వధూవరులను ఆశీస్సులు అందజేసిన పాలకుర్తి



**ఖమ్మం, సెప్టెంబర్ 4, నేటి శుభోదయ :** ఖమ్మం నగరంలో గల ఎం ఎస్ఆర్ కళ్యాణ వేదిక లో శుక్రవారం జరిగిన వంగరాజు, ఉమ దంపతుల కూతురు శ్రావణి ,విజయ్ ల నిశ్చితార్థం వేడుకకు హాజరైన డీసీసీ ఖమ్మం కార్పొరేషన్ ఉపాధ్యక్షులు పాలకుర్తి నాగేశ్వరరావు నూతన దంపతులకు అశీసులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సతీష్, పాపారావు, బాలకృష్ణ పాల్గొన్నారు .

# గజ్వేల్ రూపురేఖలు మార్చిన కేసీఆర్ జోలికొస్తే ఖబడ్దార్

- వంటేరు ప్రతాప్ రెడ్డి హెచ్చరిక



**గజ్వేల్, సెప్టెంబర్ 4, నేటి శుభోదయ** గజ్వేల్ నియోజకవర్గ రూపురేఖలను మార్చి, తెలంగాణను దేశానికే రోల్ మోడల్‌గా నిలిపిన తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం చేయడాన్ని గజ్వేల్ బిఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. శుక్రవారం గజ్వేల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేసీఆర్ గురించి మాట్లాడే నైతిక హక్కు, అర్హత కాంగ్రెస్ నాయకులకు లేదన్నారు. కేసీఆర్ కేవలం తెలంగాణ రాష్ట్రానికే కాదు, యావత్ భారతదేశానికే ఒక బ్రాండ్ అని కొనియాడారు. కాంగ్రెస్ నాయకులకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే, ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను, 420 హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేయాలని డిమాండ్ చేశారు. వెంటనే సీఎం చేత రాజీనామా చేయించి కాంగ్రెస్ నాయకులు తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. జీవో 22ఏ తీసుకువచ్చి రేవంత్ రెడ్డి డబ్బులు దండుకుంటున్నారని, గజ్వేల్ నియోజకవర్గంలో ఎక్కడి మాజీ ఎమ్మెల్యే డబ్బులు దండుకుంటున్నాడో చెప్పాలని ఆరోపించారు. రాష్ట్రంలో విద్యార్థులకు ఫీజు రీఇంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను విడుదల చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. విద్యార్థులు రోడ్డెక్కి చెప్పులు అరిగేలా తిరుగుతూ నిరసనలు తెలుపుతున్నా పట్టించుకోని అసమర్థ రేవంత్ రెడ్డి ప్రభుత్వం వెంటనే గద్దె దిగాలని డిమాండ్ చేశారు. నీకు నిజంగా గజ్వేల్ అభివృద్ధి మీద కాంక్ష ఉంటే, గతంలో కేసీఆర్ హయాంలో మంజూరైన 180 కోట్ల రూపాయల నిధులను వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం నుండి రప్పించి నీ చిత్తశుద్ధిని చాటుకో. ఆ పనిచేయలేని పక్షంలో గజ్వేల్ ఇందిరా పార్క్ చౌరస్తాలో రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేసి, ఆయనతో రాజీనామా చేయించు.. లేదా నువ్వైనా కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చెయ్" అని వంటేరు ప్రతాప్ రెడ్డి సవాల్ విసిరారు. రేవంత్ రెడ్డి స్వయంగా ముంపు గ్రామాలకు వచ్చి ఇచ్చిన హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. ముంపు గ్రామాల ప్రజల అభివృద్ధి కోరుకునేవాడివైతే వారిని రేవంత్ రెడ్డి వద్దకు తీసుకెళ్లి సమస్యలను పరిష్కరించాలన్నారు. గతంలో కేసీఆర్ చేసిన గజ్వేల్ అభివృద్ధి మీద తాను బహిరంగ చర్చకు సిద్ధమని వంటేరు ప్రతాప్ రెడ్డి ప్రకటించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, మంత్రులను తీసుకురా.. నువ్వు కూడా రా నర్సారెడ్డి. గజ్వేల్ అభివృద్ధిపై చర్చకు నేను సింగిల్‌గా వస్తా" అంటూ వంటేరు ప్రతాప్ రెడ్డి కాంగ్రెస్ నాయకులకు బహిరంగ సవాల్ విసిరారు. ఈ సమావేశంలో పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బృంగి హాస్పిటల్లో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

- ముఖ్య అతిథిగా పాల్గొన్న తాజా మాజీ కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డిర్



**బి.యన్ రెడ్డి నగర్; సెప్టెంబర్, 4, నేటి శుభోదయ :** శ్రీ కృష్ణాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీపురం కాలనీ లోని బృంగి హాస్పిటల్ లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను అత్యంత భక్తిశ్రద్ధలతో, ఘనంగా నిర్వహించారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర బీజెపి పార్టీ కార్యదర్శి పోతుగంటి భారత్ ప్రసాద్ మరియు బి. యన్ రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి తాజా మాజీ కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా హాస్పిటల్ యాజమాన్యం, వైద్యులు మరియు సిబ్బందితో కలిసి ఆయన శ్రీకృష్ణునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం లచ్చి రెడ్డి మాట్లాడుతూ సమాజంలో శాంతి, సంతోషాలు విలసిల్లాలని, ఆ శ్రీకృష్ణుని ఆశీస్సులు ప్రజలందరికీ, ముఖ్యంగా రోగులకు త్వరగా కోలుకునేలా లభించాలని ఆకాంక్షించారు. కాలనీ వాసులకు, హాస్పిటల్ వైద్య బృందానికి, సిబ్బందికి ఆయన కృష్ణాష్టమి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బృంగి హాస్పిటల్ చైర్మన్ బృంగి శిరీష్ కుమార్ మరియు సాగర్ హౌసింగ్ కాంప్లెక్స్ అధ్యక్షులు కృష్ణారెడ్డి, శ్రీపురం కాలనీ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, విటల్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి మరియు ప్రతినిధులు, వైద్యులు, సిబ్బంది మరియు స్థానిక కాలనీ ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

Printed Published and Owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao, RNI Title Code :- RNI TELTEL/2024/89620

## ఖమ్మం జిల్లా ఓబీసీ అధ్యక్ష పదవికి దరఖాస్తుల ఆహ్వానం



**ఖమ్మం, సెప్టెంబర్ 4, నేటి శుభోదయ :** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఓబీసీ డిపార్ట్‌మెంట్ అధ్యక్షులు, శాసన సభ సభ్యులు వీర్లపల్లి శంకర్ ఆదేశాల మేరకు ఖమ్మం జిల్లా ఓబీసీ డిపార్ట్‌మెంట్ జిల్లా అధ్యక్ష పదవి కొరకు దరఖాస్తులు ఆహ్వాని స్తున్నట్లు డీసీసీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ఒక ప్రకటన లో పేర్కొన్నారు.ఔత్సాహిక అభ్యర్థుల నుండి శనివారం ఉదయం 11.00 గంటల నుండి సాయంత్రం 03.00 గంటల వరకు జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్‌లో దరఖాస్తులు స్వీకరిస్తారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఓబీసీ పరిశీలకులు పెరుమాండ్ల చరణ్ గౌడ్ , జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ , జిల్లా ఓ బి సి డిపార్ట్మెంట్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం ల సమక్షంలో జరుగుతుందని తెలిపారు. కావున కాంగ్రెస్ పార్టీ భావజాలం కలిగి ఉండి, పార్టీ కొరకు నిబద్ధతతో పనిచేయాలనుకునే ఔత్సాహిక అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

## అన్నప్రాసన్న కార్యక్రమని కి హాజరు ఐనా సర్పంచ్



**ఇల్లందు, సెప్టెంబర్ 4, నేటి శుభోదయ :** గుండాల మండలం ఎన్నెలభైల్ గ్రామానికి చెందిన, పొడుగు అశోక్ –కీర్తన దంపతుల కుమార్తె అన్న ప్రసన్న కార్యక్రమం లో టేకులపల్లి మండలం. ఎర్రయిగూడెం, గ్రామ పంచాయతీ సర్పంచ్, వూకే. రమేష్, ఎన్నెలభైల్ అంగన్వాడీ, టీచర్ పూనెం. సరోజ, పాల్గొన్నారు, చిన్నారిని ఆశీర్వదించారు, ఈ కార్యక్రమం లో, వూకే. సురేష్ గ్రామ పెద్దలు పాల్గొని చిన్నారి ని ఆశీర్వదించారు,

## ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు.



**ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ 4, నేటి శుభోదయ :** ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని ఎలిమినేడు గ్రామంలో శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా విద్యార్థులు వెధ్నాధన్ , ఋగ్వేద ఆనందం కృష్ణుడు గోపికలుగా షైనీ, ఆదిత్రీ వేషధారణలతో అలరించారు. గోపికల వేషధారణలతో విద్యార్థులు ఉట్టి లాగుతూ చిన్నికృష్ణులు ఉట్టి కొట్టి అలరింపజేశారు భారతీయ సంస్కృతి సంప్రదాయాల్లో భాగంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సత్తుపల్లిలో సీతక్కను కలిసిన మున్సిపల్ వైస్ చైర్మన్ సంతోష్





**ఖమ్మం, సెప్టెంబర్ 4, నేటి శుభోదయ :** జిల్లా పర్యటనలో భాగంగా సత్తుపల్లి వచ్చిన రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్కను శుక్రవారం వైరా మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్ మర్యాదపూర్వకంగా కలిసి మున్సిపాలిటీ పరిధిలో సమస్యలను విన్నవించారు. ప్రధానంగా వైరా మున్సిపాలిటీ పరిధిలో అంగన్వాడి కేంద్రాలు అద్దె భవనాల్లో నిర్వహిస్తున్నామని వాటి స్థానంలో నూతన భవనాలు మంజూరు చేయాలని కట్ల సంతోష్ విన్నవించారు. మంత్రి సీతక్క సానుకూలంగా స్పందించి మున్సిపాలిటీ పరిధిలో అంగన్వాడీ భవనాలకు శాశ్వత భవనాల నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. శీతక్కను కలిసిన వారిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చెరుకూరి కిరణ్, అనుమోలు నరసింహారావు, కొమ్మినేని అశోక్, పువ్వాళ్ళ రాజా, రాచకొండ సాయి తదితరులు ఉన్నారు.

# మళ్లీ మైనంపల్లి గూటికి..!

- అప్పట్లో టికెట్లు.. ఇప్పుడు రాజకీయ పునరాగమనం
- మాజీ కార్పొరేటర్ల వరుస చేరికలతో మల్కాజిగిరిలో ఆసక్తికర పరిణామం



**మల్కాజిగిరి, సెప్టెంబరు 4, నేటి శుభోదయ :** ఒకప్పుడు మైనంపల్లి హనుమంతరావు అండతో రాజకీయంగా ఎదిగిన పలువురు నాయకులు.. ఇప్పుడు మళ్లీ ఆయనతో కలిసి నడుస్తున్నారు. 2019 ఎన్నికల్లో మైనంపల్లి సూచనతో బీఆర్ఎస్ టికెట్లు పొంది కార్పొరేటర్లుగా గెలిచిన రాము యాదవ్, ప్రేమ్‌కుమార్, జితేందర్‌నాథ్, మీనా ఉపేందర్‌రెడ్డి తదితరులు అప్పట్లో ఆయన రాజకీయ అనుచర వర్గంలో కీలకంగా వ్యవహరించారు.బీఆర్ఎస్ జెండాతో గెలిచిన మైనంపల్లి హనుమంతరావు తన హయాంలో మల్కాజిగిరి నియోజకవర్గ అభివృద్ధికి ప్రాధాన్యమిచ్చారని ఆయన అనుచరులు పేర్కొంటున్నారు. 2023 ఎన్నికలకు ముందు తన తనయుడు మైనంపల్లి రోహిత్‌కు బీఆర్ఎస్ నుంచి మెదక్ టికెట్ దక్కకపోవడంతో మైనంపల్లి పార్టీని వీడి కాంగ్రెస్‌లో చేరారు. అయితే ఆయనతో పాటు వస్తారని భావించిన పలువురు కార్పొరేటర్లు బీఆర్ఎస్‌లోనే కొనసాగారు.2023 ఎన్నికల్లో మైనంపల్లి హనుమంతరావు మల్కాజిగిరిలో బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్‌రెడ్డి చేతిలో 49,530 ఓట్ల తేడాతో ఓటమి పాలయ్యారు. అదే సమయంలో మైనంపల్లి రోహిత్ మెదక్ నుంచి విజయం సాధించారు. అనంతరం మైనంపల్లి మెదక్‌పై ప్రత్యేక దృష్టి సారించినప్పటికీ.. మల్కాజిగిరితో తనకున్న అనుబంధాన్ని కొనసాగిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటున్నారని ఆయన వర్గం చెబుతోంది.మళ్లీ 'బాస్' చెంతకు..కాలక్రమంలో మైనంపల్లి రాజకీయ అనుచర వర్గానికి చెందిన కొందరు మాజీ ప్రజాప్రతినిధులు తిరిగి ఆయనతో జతకడుతున్నారు. ఇటీవల బీఆర్ఎస్ మాజీ కార్పొరేటర్ ఏకే మురుగేష్ తన అనుచరులతో కలిసి మైనంపల్లి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు.తాజాగా మాజీ కార్పొరేటర్ మీనా ఉపేందర్‌రెడ్డి, సీనియర్ నాయకుడు ఉపేందర్‌రెడ్డి సైతం శుక్రవారం మైనంపల్లి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఒకప్పుడు మైనంపల్లికి దూరంగా ఉన్న నేతలు తిరిగి ఆయనతో కలిసి కాంగ్రెస్‌లోకి రావడం మల్కాజిగిరి రాజకీయాల్లో చర్చనీయాంశమైంది.2019లో మైనంపల్లి అండతో రాజకీయంగా ఎదిగిన నేతలు..2023లో ఆయనకు దూరంగా నిలిచిన పరిస్థితి..ఇప్పుడు మళ్లీ ఆయన సమక్షంలో కాంగ్రెస్‌లో చేరికలు..ఈ పరిణామాలు మల్కాజిగిరిలో మైనంపల్లి రాజకీయ ప్రభావం పూర్తిగా తగ్గలేదనే చర్చకు దారితీస్తున్నాయి. రానున్న రోజుల్లో మరికొందరు మాజీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు ఏ దిశగా అడుగులు వేస్తారన్నది ఆసక్తికరంగా మారింది.

## 6 గ్యారెంటీలు లేవి? పినపాకలో బిఆర్ఎస్ పార్టీ భారీ నిరసన



**పినపాక, సెప్టెంబర్ 4, నేటి శుభోదయ :** తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశానుసారం పినపాక నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే భద్రాద్రి జిల్లా పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు పిలుపుమేరకు పినపాక మండలంలోని బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు పగడాల సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో సోదర, సోదరీమణులందరూ కాంగ్రెస్ పాలనపై నిరసనలు వ్యక్తం చేయడం జరిగింది. పినపాక మండలంలోని బిఆర్ఎస్ పార్టీ మహిళా మణులు కాంగ్రెస్ ప్రజాపాలనపై ఇస్తానన్న హామీలపై , కదం తొక్కారు మన,తెలంగాణ రాష్ట్ర మహిళ సోదరీ మణులకు, ఎన్నికల సమయం లో, ఇస్తామన్న, 1000 రోజుల కాంగ్రెస్ పార్టీ,పాలన లో , మోస పూరిత హామీలు, 6 గ్యారెంటీలు లు, 420 హామీలు లో, తులం బంగారం, మహిళ లకు, 2500 దివ్యాంగులకు, 6000, పెన్షన్, 4000, తక్కువ వడ్డీకి, డ్వాక్రా రుణాలు, ఇంత వరకు ఇవ్వలేదు. తక్షణమే, ఇవ్వాలి అని, బిఆర్ఎస్ . పార్టీ, మహిళ సోదరీ మణులు, మొత్తం సుమారు 100 మంది బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల ఎస్టీ సెల్ అధ్యక్షురాలు తాటి సుచిత్ర, సారమ్మ కొరస రవణ, వార్డ్ నెంబర్ ఎట్టి రమణ, వినోద అలాగే మహిళా వార్డ్ మెంబర్లు మహిళా సర్పంచ్ లు ప్రధాన కార్యదర్శి పోలిశెట్టి సత్తిబాబు, దొడ్డ శ్రీనివాస రెడ్డి,గుమ్మడి గాంధీ, సర్ప శ్రీను వాసు బాబు, పినపాక మండల ముస్లిం మైనార్టీ అధ్యక్షుడు షేక్ జహంగీర్, ముక్కు నాసరయ్య, కాశి రెడ్డి, ముక్కు వెంకటేశ్వర్ రెడ్డి, బత్తుల వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## యువత క్రీడల్లో రాణించాలి : చామకూర మహేందర్‌రెడ్డి



**శామీర్ పేట , సెప్టెంబర్ 4, నేటి శుభోదయ :** మేడ్చల్ నియోజకవర్గం అలియాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని అలియాబాద్ సిర్వి గ్రౌండ్‌లో బండి రాఘవరెడ్డి 15వ వర్ధంతి సందర్భంగా బీఆర్ఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ సీజన్–1ను మేడ్చల్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి చామకూర మహేందర్‌రెడ్డి ప్రారంభించారు. బండి రాంరెడ్డి, బండి శ్రీకర్‌రెడ్డిల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ టోర్నమెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొని క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు.ఈ సందర్భంగా మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ యువత క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని, క్రీడలు శారీరక దారుఢ్యంతో పాటు క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రతిభ కలిగిన క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఇలాంటి టోర్నమెంట్లు ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. టోర్నమెంట్‌లో పాల్గొంటున్న క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నిర్వాహకులు, బీఆర్ఎస్ నాయకులు, క్రీడాకారులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# వెల్జాల్‌లో ఘనంగా బోనాల ఉత్సవాలు.. ఏర్పాట్లను ముమ్మరం చేసిన సర్పంచ్

- **సర్పంచ్ తనయుడు వానరాశి వెంకటేష్**





**తలకొండపల్లి, సెప్టెంబర్ 4, నేటి శుభోదయ :** తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలో బోనాల పండుగ ఉత్సవాలకు సర్వం సిద్ధమవుతోంది. వచ్చే మంగళవారం గ్రామంలో నిర్వహించనున్న బోనాల పండుగను పురస్కరించుకుని గ్రామ సర్పంచ్ వానరాశి రాములమ్మ ఆధ్వర్యంలో ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా గ్రామ పరిసరాలను శుభ్రం చేయిస్తూ, అభివృద్ధి పనులను పర్యవేక్షిస్తున్నారు.ఉత్సవాల్లో భాగంగా గ్రామ శివారులోని ఇదమ్మ తల్లి, పోచమ్మ తల్లి దేవాలయాల పరిసర ప్రాంతాలను ప్రత్యేకంగా శుభ్రం చేయించారు. అదే విధంగా గ్రామంలోని 1, 2,3 వార్డులలోని కాలనీలలో గుంతలు లేకుండా డోజర్లతో రోడ్లను చదును చేయించారు. పోచమ్మ తల్లి ఆలయానికి వెళ్లే రహదారి పొడవునా మొరం పోయించి,బోనాలు తీసుకెళ్లే భక్తుల రాకపోకలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ వానరాశి రాములమ్మ మాట్లాడుతూ.. "గ్రామ దేవతలైన ఇదమ్మ తల్లి, పోచమ్మ తల్లి, కీళ మైసమ్మ తల్లి, రామసిపల్లి మైసమ్మ తల్లి, గ్రామదేవతలు అందరి ఆశీస్సులు గ్రామ ప్రజలందరిపై ఉండాలి.ప్రతి ఏటా నిర్వహించినట్లుగానే ఈసారి కూడా భక్తులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా బోనాల పండుగను అత్యంత వైభవంగా నిర్వహిస్తాం.గ్రామస్తులందరూ ఐక్యతతో పండుగలో పాల్గొని విజయవంతం చేయాలి" అని కోరారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ తనయుడు వానరాశి వెంకటేష్, ఉప సర్పంచ్ శివ విజయలక్ష్మి విజయ్ కుమార్,వార్డు సభ్యులు ఆంజనేయులు, శ్రీశైలం, కరోబార్ రవి,గ్రామ పాలకవర్గ సభ్యులు,యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శివాలయ భూములను వదిలే ప్రసక్తే లేదు

- **తెలంగాణ సాధు పరిషత్ అధ్యక్షుడు శ్రీ శంకర స్వామీజీని కలిసిన సర్దార్‌నగర్ గ్రామస్థులు**
- **సోమవారం ఆలయ భూములను సందర్శించనున్న స్వామీజీ**



**షాబాద్, సెప్టెంబర్ 4, నేటి శుభోదయ :** షాబాద్ మండలం సర్దార్‌నగర్ గ్రామంలోని శివాలయానికి చెందిన భూములను పరిరక్షించేందుకు గ్రామస్థులు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. ఈ నేపథ్యంలో తెలంగాణ సాధు పరిషత్ అధ్యక్షుడు శ్రీ శంకర స్వామీజీని గ్రామస్థులు కలిసి ఆలయ భూములకు సంబంధించిన సమస్యలను వివరించారు.సర్వే నంబర్లు 428, 429లోని 14 ఎకరాల 15 గుంటల భూములకు వందల ఏళ్ల చరిత్ర ఉందని గ్రామస్థులు తెలిపారు. పూర్వకాలంలో ఆలయ అవసరాల కోసం దానం చేసిన ఈ భూములను ప్రస్తుతం కొందరు వ్యక్తులు విక్రయించేందుకు ప్రయత్నిస్తున్నారని వారు ఆరోపించారు. ఆలయ భూముల విషయంలో తమకు అన్యాయం జరుగుతోందని, దీని వెనుక ఎవరి ప్రమేయం ఉందో అధికారులు విచారణ చేసి తేల్చాలని గ్రామస్థులు కోరారు.

**ఆలయ భూములను కాపాడుకుంటాం**

ఆలయానికి చెందిన భూముల జోలికి వస్తే ఎంతవరకైనా పోరాడేందుకు సిద్ధంగా ఉన్నామని గ్రామస్థులు స్పష్టం చేశారు. అవసరమైతే జిల్లా, రాష్ట్ర స్థాయి హిందూ సంఘాల మద్దతుతో ధర్నాలు, రాస్తారోకోలు చేపడతామని తెలిపారు. సమస్యను అధికారులు వెంటనే పరిశీలించి ఆలయ భూములను పరిరక్షించాలని వారు డిమాండ్ చేశారు.

**ఆలయ పెద్దలు మౌనం వీడాలి**

గ్రామంలోని ఆలయ బాగోగులు చూసే పెద్దలు ఈ వ్యవహారంపై మౌనం వీడాలని గ్రామస్థులు కోరారు. ఆలయ భూముల పరిరక్షణకు అందరూ కలిసి ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు.ఈ నేపథ్యంలో సోమవారం 07వ తేదీన శ్రీ శంకర స్వామీజీ సర్దార్‌నగర్ గ్రామంలోని శివాలయ భూములను సందర్శించనున్నట్లు గ్రామస్థులు తెలిపారు. స్వామీజీ పర్యటనతో భూ వివాదంపై మరింత స్పష్టత వచ్చే అవకాశం ఉందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

# శిరీష కుటుంబానికి అండగా ఉంటాం

- **చౌటిగూడెంలోని వారి నివాసానికి వెళ్లి, కుటుంబ సభ్యులకు పరామర్శ, ఓదార్పు**
- **ప్రభుత్వం నుంచి రూ. 5లక్షల ఆర్థిక సాయం, ఇందిరమ్మ ఇంటి మంజూరు పత్రాలు అందజేత**




**ఖమ్మం, సెప్టెంబర్ 4, నేటి శుభోదయ :** ఇటీవల హైదరాబాద్ లో జరిగిన అమానవీయ దుర్ఘటనలో మానవ మృగం చేతిలో ప్రాణాలు కోల్పోయిన ములకలపల్లి మండలం చౌటిగూడెం గ్రామానికి చెందిన ఊకే శిరీష కుటుంబాన్ని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శుక్రవారం పరామర్శించారు. శిరీష నివాసానికి వెళ్లి వారి తల్లి, ఇతర కుటుంబ సభ్యులను ఓదార్చారు. ప్రభుత్వం నుంచి రూ. 5లక్షలు, వ్యక్తిగతంగా మంత్రి పొంగులేటి కూడా ఆర్థిక సాయం, ఇందిరమ్మ ఇల్లు మంజూరు పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ ఈ అమానవీయ ఘటన తనను ఎంతో కలచివేసిందని, ఈ దుర్ఘటనకు పాల్పడిన వ్యక్తికి కఠిన శిక్ష పడేలా చూస్తానని హామీ ఇచ్చారు. హైదరాబాదులోని పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఈ ఉదంతానికి సంబంధించి అక్కడి సీపీతో మంత్రి పొంగులేటి మాట్లాడి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.నర్సింగ్ విద్యార్థి శిరీష హత్య జరిగిన వసతి గృహాన్ని తక్షణమే తనిఖీ చేసి ఆసుపత్రికి అనుసంధానమైన వసతి గృహంలో భద్రతా చర్యలపై పూర్తి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ అంకిత్, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన,ఐటీడీఏ పీ.వో రాహుల్, హౌసింగ్ పీ.డీ సవయ్ రామ్ తదితరులు పాల్గొన్నారు.

# యూరియా యాప్ విధానాన్ని రద్దు చేయాలి: ఇందల్వాయి, గన్నారంలో రైతుల ధర్నా



**నిజామాబాద్ రూరల్ ఇందల్వాయి, సెప్టెంబర్ 04, నేటి శుభోదయ :** యూరియా పంపిణీకి ఉపయోగిస్తున్న యాప్ విధానాన్ని వెంటనే రద్దు చేసి, పాత పద్ధతిలోనే (మాన్యువల్‌గా) సాగు విస్తీర్ణం ఆధారంగా ప్రతీ రైతుకు యూరియా అందజేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం ఇందల్వాయి, గన్నారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (PACS) భవనాల ఎదుట రైతులు తీవ్ర నిరసన, ధర్నా నిర్వహించారు.యాప్ ద్వారా బుకింగ్ ప్రారంభించిన కేవలం 30 సెకన్లలోనే 900 బస్తాలు బుక్ అయిపోతున్నాయని, దీనివల్ల సాధారణ రైతులకు యూరియా దక్కడం లేదని గన్నారంలో రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. యాప్ ప్రక్రియ వల్ల చాలామంది రైతులు నష్టపోతున్నారని వారు ఆరోపించారు.ఇందల్వాయిలో రైతుల ఆందోళన సమాచారం అందుకున్న వ్యవసాయ అధికారి (AO) శ్రీకాంత్, ఎస్సై సుమలత, సొసైటీ చైర్మన్ సీహెచ్ గోపి ధర్నా స్థలానికి చేరుకుని రైతులతో మాట్లాడారు. యాప్ నిర్వహణ తీరును రైతులకు వివరించే ప్రయత్నం చేసినప్పటికీ, రైతులు శాంతించలేదు. యాప్ విధానం మాకు వద్దని, వెంటనే మాన్యువల్ పద్ధతిలోనే అందరికీ యూరియా పంపిణీ చేయాలని స్పష్టం చేశారు.

# బిఆర్ఎస్ పోరుబాటలో భాగంగా నిరసన కార్యక్రమం.



**కొత్తపేట్, సెప్టెంబర్ 4, నేటి శుభోదయ :** బిఆర్ఎస్ పోరుబాట కార్యక్రమం నిర్వహణలో భాగంగా మహిళల పోరుబాట కార్యక్రమంలో భాగంగా కొత్తపేట్ డివిజన్ పరిధిలోని ఓమిని హాస్పిటల్ నుంచి జైన్ మందిర్ వరకు బారాస పార్టీ మహిళలు పెద్ద ఎత్తున ర్యాలీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎల్బీనగర్ శాసనసభ్యులు శ్రీ.దేవి రెడ్డి సుధీర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ.. మహిళలకు ఇచ్చిన హామీల అమలుకోసం మహా పోరాటం అని,మహిళలకు ఇచ్చిన హామీల అమలు నెరవేర్చాలని తెలిపారు.అలాగే గత ఎన్నికల సమయంలో మహిళలకు ప్రకటించిన రూ.2,500 ఆర్థిక సాయం వెంటనే అమలు చేయాలి, కేసీఆర్ కిట్ పథకాన్ని పునరుద్ధరించాలని,కల్యాణలక్ష్మి ,షాదీముబారక్ తదితర హామీలను అమలు చేయాలని, మహిళలకు ఇచ్చిన అన్ని హామీలను తక్షణమే నెరవేర్చాలని డిమాండ్ చేశారు.మహిళల హక్కుల కోసం.మహిళలే ముందుకు సాగుతూ,హామీల అమలు కోసం ఐక్యంగా పోరాడడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు,సీనియర్ మహిళలు,పలు డివిజన్ల మహిళా అధ్యక్షురాలు,ఉద్యమకారులు,పార్టీ అభిమానులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అలియాబాద్ లో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన చామకూర మహేందర్ రెడ్డి




**శామీర్‌పేట, సెప్టెంబర్ 04, నేటి శుభోదయ :** స్వర్గీయ కీ.శే.బండి రాఘవరెడ్డి వర్ధంతిని పురస్కరించుకొని ఆయన జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్ ను బిఆర్ఎస్ పార్టీ మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ చామకూర మహేందర్ రెడ్డి ప్రారంభించారు. బిఆర్ఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఫౌండర్ బండి రామిరెడ్డి, శ్రీకర్ రెడ్డి ఆధ్వర్యంలో రెండు రోజులపాటు నిర్వహించే ఈ టోర్నమెంట్ లో అలియాబాద్ మున్సిపాలిటీ నుండి 18 జట్ల క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ స్వర్గీయ రాఘవరెడ్డి అలియాబాద్ గ్రామాన్ని ఎంతో అభివృద్ధి చేశారని, గ్రామ ప్రజలకు ఎనలేని సేవలు అందించారని కొనియాడారు. శనివారం జరిగే రాఘవరెడ్డి వర్ధంతి సందర్భంగా విజేతలకు నగదు బహుమతిని అందజేయనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గుర్క కుమార్ యాదవ్, గూదె ఎల్లయ్య, మధుసూదన్ రెడ్డి, తాడెం కుమార్, వంగ వెంకట్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గూడూరుపాడులో సీపీఐ నుంచి కాంగ్రెస్‌లో చేరిక వార్తలు అవాస్తవం

- **సీపీఐ గ్రామ శాఖ కార్యదర్శి బండి సాయిరాం ఖండన**

**ఖమ్మం, సెప్టెంబర్ 4, నేటి శుభోదయ :** ఖమ్మం రూరల్ మండలం గూడూరుపాడు గ్రామంలో సీపీఐకి చెందిన పలువురు నాయకులు మంత్రి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు వచ్చిన వార్తలు పూర్తిగా నిరాధారమని సీపీఐ గ్రామ శాఖ కార్యదర్శి బండి సాయిరాం శుక్రవారం ఒక ప్రకటనలో ఖండించారు. మంకెన సత్యం, అమరబోయిన సంగయ్యలను సీపీఐ పార్టీకి చెందిన వారిగా చిత్రీకరిస్తూ కాంగ్రెస్ మండల నాయకత్వాన్ని పక్కదారి పట్టించేలా తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. సదరు వ్యక్తులకు సీపీఐతో ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. వాస్తవాలను తెలుసుకోకుండా సీపీఐ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరినట్లు ప్రచారం చేయడం సరికాదని బండి సాయిరాం పేర్కొన్నారు.

## వైభవంగా కృష్ణాష్టమి వేడుకలు.




**ఏన్కూరు, సెప్టెంబర్ 4, నేటి శుభోదయ :**
ఏన్కూర్ మండల వ్యాప్తంగా కృష్ణాష్టమి వేడుకలు అత్యంత భక్తి శ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని దాసరి కాలనీలో కృష్ణాష్టమి వేడుకలను పురస్కరించుకొని చిన్నారులు రాధా కృష్ణ వేషధారణలతో సందడి చేశారు. పిల్లన గ్రోవి చేత పట్టుకొని కలయ తిరుగుతూ సందడి చేశారు. వేణువు ను చేతబట్టి నెమలి పింఛం ధరించి చిన్నారులు కృష్ణుడు వేషధారణలో ప్రత్యేక ఆకర్షణ గా నిలిచారు. రాధాకృష్ణ వేషధారణలతో సంప్రదాయ వస్త్రాలు, ధరించి ఆభరణాలతో అలంకరించారు. కృష్ణుని లీలలు గుర్తు చేస్తూ నిర్వహించిన చిన్నారుల వేషధారణ లతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది

## ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



**నేరెడ్ మెట్, ఆగస్టు 4, నేటి శుభోదయ :**
మల్కాజిగిరి లోని అష్టభుజా దేవి ఆలయం వద్ద యశోదా బాలగోకులం ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. నెల రోజులుగా ప్రతిరోజు నిర్వహించే శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు ఈరోజు తో ముగియడంతో కృష్ణుడి వేషంలో పిల్లలు పెద్దలు స్థానికులు అందరూ పాల్గొన్నారు. యశోద బాలగోకులం ఆధ్వర్యంలో అష్టభుజాదేవి గుడి నుండి శ్రీకృష్ణుడి విగ్రహంతో ఊరేగింపుగా బయలుదేరి విష్ణుపురి మీదగా ఆనంద్ బాగ్ నుండి కానిస్టేబుజా దేవి గుడి వరకు ఊరేగింపు ఘనంగా సాగింది. శ్రీకృష్ణుడు రాధా వేషాలలో పిల్లలు అందరిని అలరించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మల్కాజిగిరి మాజీ కార్పొరేటర్ శ్రవణ్ విచ్చేశారు , కార్యక్రమంలో యశోద బాలగోకులం సభ్యులు విపిన్, దీపా వాసుదేవన్ , బాబు , కన్నన్ , దాసన్ , ఉమేష్ , రవి తదితరులు పాల్గొన్నారు.

## జగద్గురు నీలకంఠ మహాస్వామి చతుర్ధ వార్షిక పుణ్యా స్మరణోత్సవం



**సంగారెడ్డి, సెప్టెంబర్ 04, నేటి శుభోదయ :**
సదాశివపేట పట్టణంలోని పెద్ద మఠం పీఠాధిపతులు నిరంజన ప్రణవ స్వరూపులు జగద్గురువులు నీలకంఠ మహాస్వామి వారి చతుర్ధ వార్షిక పుణ్య స్మరణోత్సవాన్ని పురస్కరించుకొని ఉదయము ఎనిమిది గంటలకు స్థానిక పెద్దమటము నుండి శివనామస్మరణతో మహేశ్వరి టాకీస్ వద్ద ఉన్నటువంటి గురువుగారి గదిగే వరకు చేరుకొని గురు ప్రార్ధన మహన్యాస పూర్వక రుద్రాభిషేకం నిర్వహించినట్లు పెద్ద మఠం నిర్వాహకులు లింగానంద్ స్వామి అన్నారు. ధార్మిక కార్యక్రమంలో ష.బ్ర.108 వీరేశ్వర శివాచార్య మహాస్వామి ధనసిరి, డాక్టర్ రంజోలు రాచయ్య స్వామి ధార్మిక సందేశాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో వీరశైవ సమాజం చౌకీమఠం అధ్యక్షులు చీల మల్లన్న ఎడ్ల బజార్ అధ్యక్షులు గండిగ రాజు, ప్రధాన కార్యదర్శి పిల్లోడు విశ్వనాథం మరియు సంగారెడ్డి మాజీ అధ్యక్షులు మధు శేఖర్, సమాజ సభ్యులు మరియు అర్చక బృందం భక్తాదులు ఈ కార్యక్రమంలో పాలొని నీలకంఠ మహాస్వామి వారి పాదపద్మములకు నమస్కరించి తీర్ధప్రసాదాలు స్వీకరించినట్లు నిర్వాహకులు తెలియజేశారు.

## మూడు చింతలపల్లిలో తైబజార్ బహిరంగ వేలం

**మూడు చింతలపల్లి, సెప్టెంబర్ 4, నేటి శుభోదయ :**
మూడు చింతలపల్లి పురపాలక సంఘం పరిధిలో 2026–27 సంవత్సరానికి తైబజార్ ఫీజు వసూలు హక్కును బహిరంగ వేలం ద్వారా కేటాయించనున్నట్లు మున్సిపల్ అధికారులు తెలిపారు. మున్సిపల్ చైర్మన్ జాము రవి ఆధ్వర్యంలో, కమిషనర్ వెంకట గోపాల్ అధ్యక్షతన ఈ వేలం నిర్వహించనున్నారు.ఈ నెల 10న ఉదయం 11 గంటలకు మూడు చింతలపల్లి మున్సిపల్ కార్యాలయంలో వేలం జరుగుతుందని పేర్కొన్నారు. కాంట్రాక్టు కాలపరిమితి సెప్టెంబర్ 15, 2026 నుంచి మార్చి 31, 2027 వరకు ఉంటుందని తెలిపారు. వేలంలో పాల్గొనే ఆసక్తి గల వ్యక్తులు రూ.50 వేల ధరావత్తు డీడీని సెప్టెంబర్ 8 సాయంత్రం 5 గంటలలోపు మున్సిపల్ కార్యాలయంలో సమర్పించాల్సి ఉంటుందని సూచించారు.దరఖాస్తుతో పాటు ఫొటో, ఆధార్ కార్డు, మున్సిపాలిటీ జారీ చేసిన బకాయిలు లేవని తెలిపే ధ్రువపత్రాన్ని సమర్పించాల్సి ఉంటుందని అధికారులు తెలిపారు. మున్సిపాలిటీకి బకాయిలు ఉన్నవారు వేలంలో పాల్గొనేందుకు అనర్హులని, డీడీ ఎవరి పేరుతో ఉంటుందో వారే వేలంలో పాల్గొనాలని స్పష్టం చేశారు.వేలంలో కాంట్రాక్టు పొందిన వారు మున్సిపాలిటీ నిర్ణయించిన రుసుముల ప్రకారమే తైబజార్ ఫీజు వసూలు చేయాలని అధికారులు సూచించారు. నిర్ణీత రుసుములకు మించి వసూలు చేసినట్లు ఫిర్యాదులు అందితే ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండానే కాంట్రాక్టును రద్దు చేసి నిబంధనల ప్రకారం రెండో బిడ్డర్‌కు కేటాయిస్తామని హెచ్చరించారు. తైబజార్ విషయంలో గొడవలు, వివాదాలకు పాల్పడినా ఇదే విధమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.అధికారికంగా జారీ చేసే రంగుల రశీదు పుస్తకాలను మున్సిపల్ కార్యాలయ గుమాస్తా వద్ద రిజిస్టర్‌లో నమోదు చేయించి, కార్యాలయ ముద్రతోనే పొందాలని సూచించారు. వసూలు చేసిన మొత్తాలకు సంబంధించిన లెక్కలను సక్రమంగా నిర్వహించి ప్రతి నెల 15వ తేదీలోపు కమిషనర్‌కు సమర్పించి మున్సిపల్ ముద్ర వేయించుకోవాలని తెలిపారు. కమిషనర్ కోరినప్పుడు లెక్కలను అందుబాటులో ఉంచాలని స్పష్టం చేశారు.ఆసక్తి గల వ్యక్తులు నిర్ణీత తేదీ, సమయానికి మున్సిపల్ కార్యాలయానికి హాజరై బహిరంగ వేలంలో పాల్గొనాలని మున్సిపల్ కమిషనర్ వెంకట గోపాల్, చైర్మన్ జాము రవి కోరా🙏రు.

## మోసకారి కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల పరి పాలనపై బీఆర్ఎస్ పోరుబాట

- **కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలి**
- **రంగారెడ్డి జిల్లా బి అర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్ రెడ్డి**



**ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ 4, నేటి శుభోదయ :**
మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో బి అర్ఎస్ పార్టీ మంచాల మండలం అధ్యక్షుడు చీరాల రమేష్ ఆధ్వర్యంలో బిఅర్ఎస్ పార్టీ పోరుబాటలో భాగంగా ముందుగా ఆరుట్ల చెరువు కట్ట ద గ్గర బిఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లాఅధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్ రెడికి ప్రశాంత్ కుమార్ రెడ్డికి బి అర్ఎస్ పార్టీ శ్రేణులు ఘనస్వాగతం పలికి పెద్దఎత్తున ర్యాలీతో అంబేద్కర్ చౌరస్తా వద్దకుచేరు కున్నారు అనంతరం మహిళా సదస్సు నిర్వహించారు కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగాహాజరైన బీఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లాఅధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి రాష్ట్రనాయకులు మంచిరె డ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి (బంటి) ఈసందర్భంగా మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలను తీవ్రంగా మోసం చేసిందని విమర్శించారు ఎన్నికల సమయంలోఇచ్చిన హామీలను అమలు చేయకుండా మహిళలను వంచించడమే కాకుండా గత బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన కేసీఆర్ కిట్ వంటి పథకాలను సైతం నిలిపివేసి మహిళలకు అన్యాయం చేసిందని మండిపడ్డారు ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కండ్లు తెరిచి ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా గ్రంథా లయ మాజీ చైర్మన్ సత్తు వెంకటరమణ రెడ్డి ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఏర్పుల చంద్రయ్య ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ చైర్మన్ టేకుల సుదర్శన్ రెడ్డి.మంచాల మండలం మాజీ ఎంపీపీలు జాటోత్ నర్మదా లచ్చిరాం నాయక్ మంకు ఇందీరా.ఇబ్రహీంపట్నం మాజీ ఎంపీపీ కృపేష్ బిఅర్ఎస్ పార్టీ నాయకులు లక్ష్మరెడ్డి దండెం రాంరెడ్డి బూడిద రాంరెడ్డి మొద్దు సికిందర్ రెడ్డి బుస్సు పుల్లారెడ్డి జ్ఞానేశ్వర్ కర్నాటీ రమేష్ గౌడ్ కిషన్ బద్రీనాథ్ రాజునాయక్ సుకన్య శేఖర్ రెడ్డి,నర్సింగ్ అనిత వెంకటేష్ గౌడ్.ఆరుట్ల గ్రామ సర్పంచ్ మాలిపాటి శోభా కుమార్ చిందం రఘుపతి నూతన గంటి శేఖర్ బిఅర్ఎస్ పార్టీ ఆరుట్ల గ్రామశాఖ అధ్యక్షుడు పున్నం రాము బైకని మహేందర్ యాదవ్ చిందం జంగయ్య సతీష్ నారి యాదయ్య వెంకటరెడ్డి,కిషన్ రెడ్డి శంకర్ నవాష్ రాజు జగదీశ్ మహేందర్ అమరేందర్ జంగారెడ్డి ప్రకాష్ అనసూయ మంచాల మండలం సర్పంచ్ లు రవి శృతి రాణి శాంత చందర్ మమత రాము పద్మ, జంగయ్య మని మ్మ బాలమణి మున్సిపాలిటి కౌన్సిలర్లు బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ ప్రజాప్రతినిధులు కార్యకర్తలు మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## వివాదరహిత భూ రికార్డులే లక్ష్యం

- **ప్రతి జిల్లాలో 70 గ్రామాల్లో రీ-సర్వే: మంత్రి పొంగులేటి.**

**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 04, నేటి శుభోదయ :**
ప్రజలకు వివాదరహిత భూ రికార్డులు అందించడంతో పాటు భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. జిల్లా కలెక్టరేట్‌లో ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల రెవెన్యూ, హౌసింగ్, సర్వే, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖల అధికారులతో గురువారం సమీక్ష నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు.రాష్ట్రవ్యాప్తంగా భూ రీ–సర్వేకు శ్రీకారం చుట్టామని మంత్రి తెలిపారు. తొలి విడతలో ప్రతి జిల్లాలో 70 గ్రామాలను ఎంపిక చేసి నవంబరు 2026 నాటికి రీ–సర్వే పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో సర్వే నిర్వహించి ప్రతి రైతుకు జియో కోఆర్డినేట్లతో కూడిన భూమి మ్యాప్ అందించనున్నట్లు తెలిపారు.తెలంగాణలో సుమారు 125 ఏళ్ల క్రితం సర్వే జరిగిందని, ప్రస్తుత రీ–సర్వే ద్వారా దాదాపు అన్ని భూ సమస్యలకు పరిష్కారం లభించే అవకాశం ఉందన్నారు. ఎంపిక చేసిన గ్రామాల్లో ఇప్పటికే 25 శాతం వరకు రీ–సర్వే వివిధ దశల్లో ఉందని చెప్పారు.రీ–సర్వేను వేగవంతం చేసేందుకు ఇప్పటికే 950 సర్వే యంత్రాలు కొనుగోలు చేశామని, మరో 800 యంత్రాలు కొనుగోలు చేయనున్నట్లు వెల్లడించారు.ఇందిరమ్మ ఇళ్లపై ప్రత్యేక దృష్టితొలి విడతలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్లలో వివిధ కారణాలతో నిలిచిపోయిన నిర్మాణాలను గుర్తించి యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించినట్లు మంత్రి తెలిపారు. పేదలు ఆత్మగౌరవంతో జీవించేలా ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందన్నారు.నిర్లక్ష్యంపై చర్యలుప్రజలకు సేవలందించడంలో నిర్లక్ష్యం వహించే అధికారులను ఉపేక్షించబోమని మంత్రి స్పష్టం చేశారు. సక్రమంగా పనిచేయని స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని ఆదేశించినట్లు తెలిపారు.ధరణికి బదులుగా ప్రజలకు మేలు చేసేందుకు తీసుకొచ్చిన




భూభారతి చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని సూచించారు. చట్టం ద్వారా కింది స్థాయి అధికారులకు అధికారాలు వికేంద్రీకరించినప్పటికీ కొందరి నిర్లక్ష్యం వల్ల ఆశించిన ఫలితాలు రావడం లేదన్నారు.ఇప్పటికే నిజామాబాద్, కరీంనగర్, వరంగల్, నల్గొండ, ఖమ్మం ఉమ్మడి జిల్లాల్లో సమీక్షలు పూర్తయ్యాయని తెలిపారు. అనంతరం క్షేత్రస్థాయి పర్యటనలు చేపట్టి సమస్యలను స్వయంగా పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని మంత్రి పేర్కొన్నారు.

# 1000రోజుల పాలన ప్రతిరోజు పండగ

**సంగారెడ్డి,సెప్టెంబర్ 04, నేటి శుభోదయ :** తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం 1000 రోజుల పాలన సందర్భంగా ప్రజా పాలన గడప గడపకు సంక్షేమ పథకాలు నిరుపేద కుటుంబంలో వెలుగుల రూపం. మాట తప్పని మడమ తిప్పని నాయకత్వం ప్రజా ప్రభుత్వం ప్రజల నమ్మకం తెలంగాణ ప్రగతికి సరికొత్త గమ్యం సదాశివపేట మండలంలో ఆరూర్ గ్రామం నుండి 400 వందల బైక్ ర్యాలీ ప్రారంభమై గ్రామాల మీదగా మెలిగిరి పేట్, సూరారం, తంగ డపల్లి, మద్దికుంట, ఆత్మకూర్, పొట్టి పల్లి, కోల్కూర్, నిజాంపూర్, నంది కంది, మీదగా పెద్దాపూర్ గ్రామంలో ఈ కార్యక్రమానికి మన ముఖ్యఅతిథి డిసిసి





అధ్యక్షురాలు నిర్మల జగ్గారెడ్డి పాల్గొన్నారు మండలంలోని CDC చైర్మన్ గడీల రాంరెడ్డి సదాశివపేట బ్లాక్ అధ్యక్షుడు సిద్దన్న సేవాదళ్ అధ్యక్షులు సందీప్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఒగ్గు శ్రీనివాస్ సర్పంచ్, సొసైటీ చైర్మన్ రత్నాకర్ రెడ్డి, సర్పంచులు , సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు మల్లికార్జున్,మధు, మగ్గదం, ఆశిరెడ్డి, మోహన్ గౌడ్, శంకరయ్య, షాబుద్దీన్, దుర్గాప్రసాద్, భారతమ్మ బాబు, అనిత శ్రీనివాస్, నికిత బిమ్బదర్ చారి, తులసి సత్యనారాయణ, మనీషాబాలరాజు గౌడ్, విజయలక్ష్మి శివానంద గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, ఆత్మ కమిటీ డైరెక్టర్లు, సొసైటీ డైరెక్టర మండల నాయకులు,మాజీ జెడ్పిటిసిలు, ఎంపీటీసీలు, సర్పంచులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# మహిళలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి.

**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 04, నేటి శుభోదయ :** ఎన్నికల ముందు మహిళలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ మహిళా విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం భద్రాచలంలో నిరసన చేపట్టారు.ఈ సందర్భంగా మండల పార్టీ నాయకుడు ఆకోజు సునీల్‌కుమార్ మాట్లాడుతూ.. వృద్ధులు, వికలాంగులు, వితంతువుల పింఛన్లు పెంచుతామని హామీ ఇచ్చి ప్రభుత్వం మాట తప్పిందని ఆరోపించారు. కల్యాణలక్ష్మి పథకం కింద తులం బంగారం ఇస్తామని చెప్పి, ఇప్పుడు పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నిస్తోందన్నారు. ప్రతి మహిళకు నెలకు రూ.2,500, విద్యార్థినులకు స్కూటీలు ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. వాటిని అమలు చేయకుండా మహిళలను మోసం చేసిందని విమర్శించారు. హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కోటగిరి ప్రబోధ్‌కుమార్, కొల్లం జయప్రేమ్‌కుమార్, రేపాక పూర్ణచంద్ర రావు, కావూరు గోపి, అయినాల రామకృష్ణ, గోసుల శ్రీనివాస్, ఎండి ముంతాజ్, తెల్లం కామేశ్వరి, కనితి రాధ, మీడియం





నాగమణి, ఏలూరి ప్రియాంక, ఏనిక శిరీష, బోదామణి, సుశీలమ్మ, సలోమి తదితరులు పాల్గొన్నారు.

# మహాలక్ష్మి ఆలయం వద్ద మొక్కల పంపిణీ

- **మున్సిపల్ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్**

**మంథని, సెప్టెంబర్ -04, నేటి శుభోదయ :** మంథని మున్సిపాలిటీ పరిధిలోని మహాలక్ష్మి దేవాలయం వద్ద శుక్రవారం మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో, స్థానిక కౌన్సిలర్ మారుపాక నిహారిక నిర్వహించారు.ఈ సందర్భంగా చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణలో భాగంగా స్థానిక ప్రజలకు, భక్తులకు మొక్కలను పంపిణీ చేసినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి వాటిని సంరక్షించాలని, పచ్చదనం పెంపొందించేందుకు తమ వంతు కృషి చేయాలని సూచించారు. అలాగే భావితరాలకు స్వచ్ఛమైన, పచ్చని, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎన్. మనోహర్, మున్సిపల్ వైస్ చైర్మన్ సహేందర్ రెడ్డి, పాలకవర్గ సభ్యులు నూకల కమల్, జంభోజు శ్రీమతి, పెంటరి రాజు, జంభోజ్ సమ్మయ్య, దుద్దిల్ల గణపతి స్థానిక ప్రజలు, భక్తులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# 420హామీలపై సబ్బండ వర్గాలకు దుద్దిళ్ల శ్రీధర్ జవాబు చెప్పాలే...

**మంథని/ కాటారం, సెప్టెంబర్-04, నేటి శుభోదయ :** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన 420 హామీలపై మంథని ఎమ్మెల్యే, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ప్రజలకు సమాధానం చెప్పాలని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలనకు నిరసనగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు శుక్రవారం కాటారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ కూడలిలో వంటావార్పు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పుట్ట మధూకర్ మాట్లాడుతూ.. అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలు, 420 హామీలు అమలు చేస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజులు పూర్తవుతున్నా వాటిని పూర్తిస్థాయిలో అమలు చేయలేదని ఆరోపించారు. ఎన్నికల సమయంలో గ్యారెంటీ కార్డులు పట్టుకుని ఇంటింటికీ తిరిగిన కాంగ్రెస్ నాయకులను ప్రజలు ఇప్పుడు నిలదీయాలని పిలుపునిచ్చారు.మహిళలకు నెలకు రూ.2,500, రూ.500కే గ్యాస్ సిలిండర్, వృద్ధులకు రూ.4 వేల పెన్షన్, కల్యాణలక్ష్మి కి అదనంగా తులం బంగారం వంటి హామీల పరిస్థితిపై ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. వికలాంగులు, విద్యార్థులు, నిరుద్యోగులు,



అంగన్‌వాడీ ఉద్యోగులు, మహిళా సంఘాలు సహా వివిధ వర్గాలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. కాటారం మండల ప్రజలు ప్రతి ఎన్నికల్లో భారీ మెజార్టీతో ఆదరిస్తున్నప్పటికీ ఈ ప్రాంత అభివృద్ధిని విస్మరిస్తున్నారని విమర్శించారు. హామీల అమలులో కాంగ్రెస్ వైఫల్యంపై ప్రజలు చైతన్యవంతులై ప్రభుత్వాన్ని నిలదీయాలని పుట్ట మధూకర్ పిలుపునిచ్చారు.

# రేండ్లపల్లి సాయిబాబా మందిర 9వ వార్షికోత్సవం

- **ఆలయ కమిటీ అధ్యక్షులు కోడూరు రాములు.**

**సంగారెడ్డి, సెప్టెంబర్ 04, నేటి శుభోదయ :** సదాశివపేట మండలంలోని రేండ్లపల్లి గ్రామంలో సాయిబాబా మందిరంలో ఎనిమిదవ సంవత్సరం పూర్తి చేసుకొని 9వ సంవత్సరం వార్షికోత్సవం నిర్వహించడం జరుగుతుందని ఆలయ కమిటీ అధ్యక్షులు కోడూరి రాములు తెలిపారు. కాబట్టి గ్రామ ప్రజలు ఇట్టి భక్తులు ప్రతి ఒక్కరూ రావలసిందిగా కోరుతున్నామని అన్నారు. ఉదయము 5 గంటలకు సుప్రభాత సేవ, పల్లకి సేవ తదుపరి శ్రీ సాయినాధునికి భక్తులందరిచే స్వామివారి అభిషేక కార్యక్రమం ఉంటుంది. మధ్యాహ్నము 12 గంటలకు స్వామివారి మధ్యాహ్న హారతి అనంతరం అన్నదాన కార్యక్రమం ఉంటుంది. కావున భక్తులందరూ కూడా స్వామివారి కృప కటాక్షలూ అందరు పొందాలని ఆలయ కమిటీ అధ్యక్షులు కోడూరి రాములు తెలిపారు.



# సంగారెడ్డిలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

- **వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే చింత ప్రభాకర్**



**రాజేంద్రనగర్, నేటి శుభోదయ :** సంగారెడ్డి పట్టణంలో మురళీకృష్ణ ఆలయంలో కృష్ణాష్టమి వేడుకలు భక్తిశ్రద్ధలతో, ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీకృష్ణుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.ఈ సందర్భంగా చిన్నారులు శ్రీకృష్ణుడు, రాధా వేషధారణలో అలరించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు, భజనలు నిర్వహించారు. కార్యక్రమ ప్రాంగణం భక్తి శ్రద్ధలతో సందడిగా మారింది.కృష్ణాష్టమి సందర్భంగా శ్రీకృష్ణుడి జీవిత సందేశాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని, ధర్మం, సత్యం, మానవత్వం వంటి విలువలను ఆచరించాలని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ సూచించారు. ప్రజలందరికీ శ్రీకృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, నిర్వాహకులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, భక్తులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నిడదవెల్లిలో కాంగ్రెస్‌కు షాక్.. బీఆర్ఎస్‌లోకి గ్రామ అధ్యక్షుడు



**కేశంపేట, సెప్టెంబర్ 4, నేటి శుభోదయ :** కేశంపేట మండలం నిడదవెల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి షాక్ తగిలింది. గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొత్త శ్రీశైలం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి సమక్షంలో ఆయన పార్టీలో చేరగా, ఎమ్మెల్సీ కండువా కప్పి శ్రీశైలంను పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనతో ప్రజలు విసిగిపోయారని ఆరోపించారు. తెలంగాణ ప్రజలు మరోసారి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని అన్నారు. రానున్న రోజుల్లో కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అవుతారని ధీమా వ్యక్తం చేశారు. నిడదవెల్లి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి శ్రీశైలం కృషి చేయాలని సూచించారు.బీఆర్ఎస్‌లో చేరిన కొత్త శ్రీశైలం మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు. గ్రామంలో పార్టీ శ్రేణులను సమన్వయం చేసుకుంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో పోమాల్‌పల్లి సర్పంచ్ స్వప్న భూపాల్, నిడదవెల్లి మాజీ సర్పంచులు జైసింగ్, బి.జంగయ్య, పాపిరెడ్డిగూడ సర్పంచ్ తాండ్ర విష్ణువర్ధన్‌రెడ్డి, కాకునూర్ మాజీ సర్పంచ్ యారం శేఖర్‌రెడ్డి, కొండారెడ్డిపల్లి మాజీ సర్పంచ్ శేఖర్ పంతులు, మాజీ ఉపసర్పంచ్ పల్లాటి కృష్ణయ్యతో పాటు నాగరాజు, సత్యనారాయణ, పద్మాజీ, జి.వెంకటేశ్, తిరుపతయ్య, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

- చెత్తను రోడ్లపై వేయకూడదు మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్



**మంథని, సెప్టెంబర్ -04, నేటి శుభోదయ :** మంథని మున్సిపాలిటీ పరిధి లోని 10, 11వ వార్డులో ప్రత్యేక పారిశుద్ధ్య పనులను శుక్రవారం మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్ , మున్సిపల్ కమిషనర్ ఎన్. మనోహర్ , వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి, పాలకవర్గ సభ్యులు రాజు, వంశీధర్ తో కలిసి వార్డులో చేపట్టిన ప్రత్యేక పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ, వార్డులో పారిశుద్ధ్య పరిస్థితులను మెరుగుపరచడంతో పాటు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పారిశుద్ధ్య పనులను నిరంతరం కొన సాగించాలని సిబ్బందికి సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు మురుగు కాలువలు, రోడ్లు, ఖాళీ ప్రదేశాల్లో చెత్త పేరుకుపోకుండా ఎప్పటికప్పుడు శుభ్రపరిచే చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అలాగే ప్రజలు కూడా మున్సిపల్ సిబ్బందికి సహకరించి, చెత్తను నిర్ణీత ప్రదేశాల్లోనే వేయడంతో పాటు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఈ సందర్భంగా సూచించారు.ఈ కార్యక్రమంలో నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## జిల్లా ఉత్తమ ప్రధానోపాధ్యాయులుగా బి శ్రీనివాస్



**ఖమ్మం, సెప్టెంబర్ 4, నేటి శుభోదయ :** ఖమ్మం రూరల్ మండలం మంగళ గూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి శ్రీనివాస్ కు జిల్లా ఉత్తమ ప్రధానోపాధ్యాయులుగా అవార్డుకు ఎంపికయ్యారు. పాఠశాల అభివృద్ధికి ఉత్తమ ఫలితాలు సాధనకు కృషిచేసిన ప్రధానోపాధ్యాయులు బి శ్రీనివాస్ ను ఉత్తమ ప్రధానోపాధ్యా యులుగా జిల్లా విద్యాశాఖ ప్రకటిం చింది గురుపూజోత్సవం సందర్భంగా శనివారం విద్యాశాఖ అధికారుల ఆధ్వర్యంలో వారికి పురస్కారాన్ని అందించనున్నారు మంగళ గూడెం హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు బి శ్రీనివాస్ కు ఉత్తమ ప్రధానోపాధ్యాయుల అవార్డు లభించడం పట్ల ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు అభినందనలు తెలిపారు

## తండ్రి చెమటకు బిడ్డ విజయంతో సమాధానం : డాక్టర్‌గా షేక్ రీష్మ



**ఖమ్మం, సెప్టెంబర్ 4, నేటి శుభోదయ** తండ్రి కష్టానికి, తల్లిదండ్రుల త్యాగాలకు బిడ్డ సాధించిన విజయం మరుపురాని సమాధానంగా నిలిచింది. పెనుబల్లి మండలం లంకపల్లి గ్రామానికి చెందిన షేక్ రీష్మ నీట్‌లో 471 మార్కులు సాధించి, కొత్తగూడెం ప్రభుత్వ వైద్య కళాశాలలో ఎంబిబిఎస్ సీటు సంపాదించింది.షేక్ రీష్మ తెలంగాణ మైనార్టీ గురుకుల పాఠశాల, కారేపల్లిలో 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు విద్యను అభ్యసించింది. ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాల్లో చదువుకుంటూ ఎన్నో కష్టాలను అధిగమించి, చిన్ననాటి నుంచి కన్న డాక్టర్ కావాలనే కలను నిజం చేసుకుంది.రీష్మ తండ్రి యాకూబ్ వలి తాపీ కూలీగా పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా తన కుమార్తె చదువుకు అండగా నిలిచారు. తండ్రి పడిన ప్రతి చెమట చుక్కకు, తల్లి చేసిన ప్రతి త్యాగానికి రీష్మ సాధించిన ఈ విజయం గొప్ప ప్రతిఫలంగా నిలిచింది."ఇది రీష్మ విజయం మాత్రమే కాదు.. ఆమె కోసం కష్టపడిన తల్లిదండ్రుల విజయం కూడా." అంటూ గ్రామస్థులు, బంధువులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తూ రీష్మను అభినందించారు.ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదువుకుని, పరిమిత వనరులతోనే పట్టుదలతో ముందుకు సాగి ఎం బిబిఎస్ సీటు సాధించిన షేక్ రీష్మ, గ్రామీణ ప్రాంత విద్యార్థులకు స్ఫూర్తిగా నిలిచింది.తల్లిదండ్రుల కష్టం ఫలించింది.కన్న కలను బిడ్డ నిజం చేసింది.హృదయపూర్వక అభినందనలు తెలిపిన డాక్టర్ షేక్ రీష్మ.

## శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో ఉట్టి కొట్టిన బాలిన సతీష్‌బాబు

**ఖమ్మం, సెప్టెంబర్ 4, నేటి శుభోదయ :** మండలంలోని భైరవునిపల్లిలో శ్రీకృష్ణాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని యాదవ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దగొల్ల బాలిన చిన్న నారాయణ కుమారుడు బాలిన సతీష్‌బాబు శ్రీకృష్ణుడి వేషధారణలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.వేడుకల్లో భాగంగా ఏర్పాటు చేసిన ఉట్టి కొట్టే కార్యక్రమంలో సతీష్‌బాబు శ్రీకృష్ణుడి వేషధారణలో ఉత్సాహంగా పాల్గొని ఉట్టిని కొట్టి అందరినీ అలరించారు. ఈ సందర్భంగా మల్లెబోయిన సైదులు తాడును గుంజుతూ పాటలు పాడి ప్రజలను ఉత్సాహపరిచారు. పాటలు, ఆటలు, ఉట్టి కొట్టే కార్యక్రమంతో భైరవునిపల్లిలో పండుగ వాతావరణం నెలకొంది.శ్రీకృష్ణుడి బాల్యలీలలను గుర్తు చేసేలా నిర్వహించిన ఈ వేడుకలను చిన్నారులు, యువత, గ్రామస్తులు ఆసక్తిగా తిలకించారు. సంప్రదాయాలను కొనసాగిస్తూ శ్రీకృష్ణాష్టమి వేడుకలను ఆనందోత్సాహాల మధ్య నిర్వహించడంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కనకబండి సీతారాములు, మాజీ



ఎంపిటిసి నూక చిన్న నాగయ్య, యాదవ్ సంఘం నాయకులు కనకబండి రమేష్,మల్లెబోయిన శ్రీనివాస్ రావు,పొదిల లక్ష్మయ్య, మల్లెబోయిన వేంకటేశ్వరరావు,బుర్ర నాగభూషణం, కనకబండి రామయ్య,మల్లెబోయిన గోవిందరావు,బాలిన కోటేశ్వరరావు, నూక వేంకటేశ్వరరావు, చల్లా నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యలు పరిష్కరించకుంటే కార్యాలయం ముట్టడిస్తాం

- ప్రజల కోసం నిరాహార దీక్షకైనా వెనుకాడం.. కౌన్సిలర్ పోతరవేని శ్రీలతక్రాంతి



**మంథని, సెప్టెంబర్-04, నేటి శుభోదయ :** బోయినపేట్‌లో విద్యుత్ సమస్యలు తీవ్రంగా ఉన్నప్పటికీ అధికారులు పట్టించుకోకపోవడం దారుణమని మున్సిపల్ ఆరో వార్డు కౌన్సిలర్ పోతరవేని శ్రీలతక్రాంతి మండిపడ్డారు. ప్రజల ప్రాణ భద్రతకు ముప్పుగా మారిన విద్యుత్ సమస్యలను తక్షణమే పరిష్కరించకపోతే ప్రజలను సమీకరించి విద్యుత్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. అవసరమైతే సమస్యల పరిష్కారం కోసం నిరాహార దీక్ష చేపడతామని స్పష్టం చేశారు.బోయినపేట్‌లోని పలు ప్రాంతాల్లో విద్యుత్ స్తంభాలు లేకపోవడంతో రాత్రివేళ ప్రజలు చీకట్లోనే రాకపోకలు సాగించాల్సి వస్తోందన్నారు. దీంతో మహిళలు, చిన్నారులు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. చీకటి కారణంగా విషపూరిత పాములు, ఇతర ప్రమాదకర జీవుల వల్ల ప్రజలకు ముప్పు పొంచి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం జరుగుతున్న ప్రాంతాల్లో అవసరమైన చోట కొత్త విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని, నిర్మాణాలకు అడ్డుగా ఉన్న స్తంభాలు, తీగలను తొలగించాలని కోరారు. పలు ప్రాంతాల్లో విరిగిపోయిన, పాత ఇనుప స్తంభాలు ప్రమాదకరంగా ఉన్నాయని, వర్షాలు, ఈదురుగాలుల సమయంలో అవి కూలిపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు.బోయినపేట్‌కు ప్రధాన రహదారిగా ఉన్న పాత కట్టపై కూడా విద్యుత్ స్తంభాలు, వీధి దీపాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సమస్యలను పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా స్పందన లేకపోవడం బాధాకరమన్నారు. అధికారులు తక్షణమే క్షేత్రస్థాయిలో పరిశీలించి అన్ని విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని శ్రీలత క్రాంతి కోరారు.

## జూలపల్లి లో వైభవంగా బోనాల పండుగ! సర్పంచ్ శేఖర్ యాదవ్!

- పోతురాజుల విన్యాసాలు.. డప్పుల దరువులతో మార్మోగిన జూలపల్లి
- సర్పంచ్ కడారి శేఖర్ యాదవ్



**తలకొండపల్లి , సెప్టెంబర్-04, నేటి శుభోదయ :** తలకొండపల్లి మండలం, జూలపల్లి గ్రామంలో బోనాల పండుగ వేడుకలు అంగరంగ వైభవంగా, అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. బోనాల పండుగ సందర్భంగా గ్రామమంతా పండుగ శోభతో కళకళలాడింది.పెద్ద సంఖ్యలో మహిళలు, యువత, గ్రామ పెద్దలు, వృద్ధులు, భక్తులు పాల్గొనడంతో జూలపల్లి గ్రామంలో పండుగ సందడి నెలకొంది.సంప్రదాయబద్ధంగా అలంకరించుకున్న మహిళలు నెత్తిన బోనాలు ఎత్తుకుని అమ్మవారి ఆలయానికి చేరుకుని భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.అమ్మవారి నామస్మరణలతో గ్రామ పరిసరాలు మార్మోగాయి.పోతురాజుల విన్యాసాలు,డప్పుల దరువులు, యువత ఉత్సాహంతో చేసిన నృత్యాలు బోనాల వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ఈ సందర్భంగా జూలపల్లి గ్రామ సర్పంచ్ కడారి శేఖర్ యాదవ్ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామ ప్రజల తరఫున మొక్కులు చెల్లించారు.గ్రామంలోని ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, ప్రజలందరూ ఐకమత్యంతో ప్రశాంతంగా జీవించాలని అమ్మవారిని ప్రార్థించారు.అలాగే గ్రామంలోని పాడిపశువులన్నీ చల్లగా ఉండాలని,పాడిపంటలు సమృద్ధిగా పండాలని, రైతులు సుఖసంతోషాలతో ఉండాలని, గ్రామ ప్రజలకు ఎలాంటి కష్టాలు, అనారోగ్యాలు రాకుండా అమ్మవారి కరుణాకటాక్షాలు ఎల్లప్పుడూ ఉండాలని సర్పంచ్ కడారి శేఖర్ యాదవ్ ప్రత్యేకంగా ప్రార్థించారు. సర్పంచ్ కడారి శేఖర్ యాదవ్ మాట్లాడుతూ.. బోనాల పండుగ తెలంగాణ ప్రజల ఆధ్యాత్మికతకు, సంప్రదాయాలకు,సంస్కృతికి ప్రతీక అని అన్నారు. తరతరాలుగా వస్తున్న మన సంస్కృతి,సంప్రదాయాలను కాపాడుకుంటూ భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. గ్రామ ప్రజలందరూ కలిసి మెలిసి, భక్తిశ్రద్ధలతో బోనాల పండుగను జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని పేర్కొన్నారు."అమ్మవారి ఆశీస్సులతో జూలపల్లి గ్రామంలోని ప్రతి ఇంటా సుఖశాంతులు,సంతోషాలు వెల్లివిరియాలి.రైతుల పంటలు సమృద్ధిగా పండాలి.పాడి పశువులు ఆరోగ్యంగా, చల్లగా ఉండాలి. గ్రామ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ప్రశాంతంగా జీవించాలి" అని సర్పంచ్ కడారి శేఖర్ యాదవ్ ఆకాంక్షించారు.బోనాల వేడుకల్లో మహిళలు సంప్రదాయ దుస్తుల్లో బోనాలు సమర్పించగా, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని పండుగను మరింత ఉత్సాహభరితంగా మార్చారు. గ్రామ పెద్దలు, వృద్ధులు సైతం వేడుకల్లో పాల్గొని తమ సంప్రదాయాలను గుర్తుచేసుకున్నారు.పోతురాజుల విన్యాసాలు, డప్పుల మోత, భక్తుల నృత్యాలతో పండుగ ప్రాంగణం సందడిగా మారింది.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఇంద్రకంటి శ్రీశైలం, వార్డు సభ్యులు వి. సుమిత్ర –రాఘవేందర్ ముదిరాజ్, బి. శోభ –అశోక్ ముదిరాజ్, జి. అల్లాజీ గౌడ్, జి. జగదీశ్ గౌడ్, పాల్తావత్ లస్కర్,గ్రామ పెద్దలు,నాయకులు,యువకులు,మహిళలు,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పోరుబాటలో భాగంగా నిరసన కార్యక్రమం.



**కొత్తపేట్, సెప్టెంబర్ 04, నేటి శుభోదయ :** బిఆర్ఎస్ పోరుబాట కార్యక్రమం నిర్వహణలో భాగంగా మహిళల పోరుబాట కార్యక్రమంలో భాగంగా కొత్తపేట్ డివిజన్ పరిధిలోని ఓమిని హాస్పిటల్ నుంచి జైన్ మందిర్ వరకు బారాస పార్టీ మహిళలు పెద్ద ఎత్తున ర్యాలీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది .ఇట్టి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎల్బీనగర్ శాసనసభ్యులు శ్రీ.దేవి రెడ్డి సుధీర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ.. మహిళలకు ఇచ్చిన హామీల అమలుకోసం మహా పోరాటం అని,మహిళలకు ఇచ్చిన హామీల అమలు నెరవేర్చాలని తెలిపారు.అలాగే గత ఎన్నికల సమయంలో మహిళలకు ప్రకటించిన రూ.2,500 ఆర్థిక సాయం వెంటనే అమలు చేయాలి, కేసీఆర్ కిట్ పథకాన్ని పునరుద్ధరించాలని,కల్యాణ లక్ష్మి ,షాదీముబారక్ తదితర హామీలను అమలు చేయాలని, మహిళలకు ఇచ్చిన అన్ని హామీలను తక్షణమే నెరవేర్చాలని డిమాండ్ చేశారు.మహిళల హక్కుల కోసం మహిళలే ముందుకు సాగుతూ,హామీల అమలుకోసం ఐక్యంగా పోరాడడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు,సీనియర్ మహిళలు,పలు డివిజన్ల మహిళా అధ్యక్షురాలు,ఉద్యమకారులు,పార్టీ అభిమానులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కోర్టు ఆదేశాల బేఖాతరు.. నిందితురాలికి జ్యుడీషియల్ రిమాండ్

- **గడువిచ్చినా దాఖలుకాని ష్యూరిటీలు, సరైన చిరునామా**
- **ఈ నెల 11 వరకు కస్టడీ విధిస్తూ న్యాయస్థానం ఆదేశం**
- **ఖమ్మం జిల్లా మహిళా కారాగారానికి ఏ2 నిందితురాలి తరలింపు**



**ఖమ్మం, సెప్టెంబర్ 04, నేటి శుభోదయ :** న్యాయస్థానం ఆదేశించిన మేరకు నిర్దేశిత ష్యూరిటీలు, ప్రస్తుత నివాస చిరునామా సమర్పించడంలో విఫలమైన కేసులో ఏ2 నిందితురాలు సంకసర్ల సువర్ణకు ఖమ్మం కోర్టు జ్యుడీషియల్ రిమాండ్ విధించింది. జన్మాష్టమి పర్వదిన వేళ గురువారం నాటి విచారణలో ఈ కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ నెల 11వ తేదీ వరకు ఆమెను జ్యుడీషియల్ కస్టడీకి పంపుతూ ఖమ్మం రెండో అదనపు జూనియర్ సివిల్ జడ్జి–కమ్–రెండో అదనపు జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. అనంతరం ఖానాపురం హవేలి పోలీసులు ఆమెను ఖమ్మం జిల్లా మహిళా కారాగారానికి తరలించారు.చిరునామా గల్లంతు.. వారెంట్ జారీ..ఖానాపురం హవేలి ఠాణా పరిధిలో నమోదైన సీసీ నెం. 2372/2021 కేసు న్యాయస్థానంలో విచారణలో ఉంది. గతంలో సువర్ణ పేర్కొన్న చిరునామాలో ఆమె నివసించడం లేదని పోలీసులు నివేదిక ఇవ్వడంతో సమన్లు వెనక్కి వచ్చాయి. దీంతో జులై 27న కోర్టు ఆమెపై నాన్–బెయిలబుల్ వారెంట్ (ఎన్‌బీడబ్ల్యూ) జారీ చేస్తూ ఆగస్టు 18కి వాయిదా వేసింది. ఆ రోజున నిందితులు ఏ2 నుంచి ఏ4 వరకు కోర్టుకు హాజరు కాగా, ఏ3, ఏ4లకు చెరో రూ.25,000 చొప్పున రెండు ష్యూరిటీలు, వ్యక్తిగత బాండ్ సమర్పించాలని ఆదేశించింది. అదే సమయంలో వారెంట్ రద్దు కోరుతూ సువర్ణ సీఆర్‌పీసీ సెక్షన్ 70(2) కింద పిటిషన్ దాఖలు చేయగా, ప్రస్తుత నివాస చిరునామాతో పాటు ష్యూరిటీలు సమర్పించాలని ఆదేశిస్తూ సెప్టెంబరు 3కి గడువు ఇచ్చింది.గడువు ముగిసినా తప్పని నిర్లక్ష్యంసెప్టెంబరు 3న కేసు మళ్లీ విచారణకు రాగా ఏ2 సువర్ణ, ఏ3 కోర్టుకు హాజరయ్యారు. ఏ2కి సంబంధించిన క్రిమినల్ ఎంపీ నెం. 1403/2026 పిటిషన్ పెండింగ్‌లో ఉన్నప్పటికీ, కోర్టు నిర్దేశించిన గడువు లోగా ష్యూరిటీలు గానీ, ప్రస్తుత నివాస చిరునామా గానీ సమర్పించలేదు. ఆదేశాల అమలులో అలసత్వాన్ని తీవ్రంగా పరిగణించిన న్యాయస్థానం.. సువర్ణకు ఈ నెల 11 వరకు జ్యుడీషియల్ కస్టడీ విధించింది. తదుపరి విచారణను నిందితుల పరిశీలన నిమిత్తం అదే తేదీకి వాయిదా వేసింది.న్యాయ వర్గాల్లో చర్చనీయాంశంసమన్లు వెనక్కి రావడం మొదలుకొని నాన్–బెయిలబుల్ వారెంట్, ష్యూరిటీల దాఖలుకు గడువు కల్పించినా సమర్పించకపోవడం, చివరకు జ్యుడీషియల్ కస్టడీకి దారితీయడం స్థానిక న్యాయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. తోటి నిందితులు ప్రక్రియను కొనసాగిస్తుండగా, ప్రధాన నిందితురాలికి ష్యూరిటీలు లభించలేదా లేక సహ నిందితులు ఆమెకు అండగా నిలవలేదా అన్న కోణంలోనూ చర్చలు సాగుతున్నాయి. కోర్టు ఆదేశాల అనంతరం ఖానాపురం హవేలి పోలీసులు ఆమెను అదుపులోకి తీసుకుని, న్యాయ ప్రక్రియ పూర్తి చేసి ఖమ్మం మహిళా జైలుకు తరలించారు.

## పాపిరెడ్డిగూడ పీడీ ఎస్. ఆనంద్‌బాబుకు మండల ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు



**కేశంపేట, సెప్టెంబర్ 04, నేటి శుభోదయ :** కేశంపేట మండల పరిధిలోని పాపిరెడ్డిగూడ ప్రభుత్వ పాఠశాలలో ఫిజికల్ డైరెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న ఎస్. ఆనంద్‌బాబు మండల ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డుకు ఎంపికై ఘనంగా సత్కారం అందుకున్నారు. విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యాలను పెంపొందించడంతో పాటు, వారిలో క్రమశిక్షణ, పట్టుదల, సమయపాలన వంటి లక్షణాలను పెంపొందించేందుకు ఆనంద్‌బాబు చేస్తున్న కృషికి గుర్తింపుగా ఈ అవార్డు లభించింది.పాఠశాల విద్యార్థులను వివిధ క్రీడా పోటీల్లో పాల్గొనేలా ప్రోత్సహిస్తూ, వారి ప్రతిభను గుర్తించి మెరుగైన శిక్షణ అందించడంలో ఆయన ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. క్రీడల ద్వారా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు పెంపొందేలా నిరంతరం ప్రోత్సహిస్తున్నారు. విద్యార్థుల శారీరక, మానసిక వికాసానికి క్రీడలు ఎంతో అవసరమని అవగాహన కల్పిస్తూ పాఠశాలలో క్రీడా వాతావరణాన్ని బలోపేతం చేస్తున్నారు.ఆనంద్‌బాబు అందిస్తున్న సేవలను గుర్తించిన అధికారులు ఆయనను మండల ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపిక చేసి అవార్డుతో సత్కరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు ఆయనకు అభినందనలు తెలిపారు. భవిష్యత్‌లోనూ విద్యార్థులను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు ఆనంద్‌బాబు కృషి చేయాలని ఆకాంక్షించారు.

## వినాయక చవితి వేడుకల్లో భక్తి గీతాలే ప్రసారం చేయాలి

- **డీజేలు నిషేధించాలి: పురోహితులు పందిళ్ళపల్లి వెంకటేశ్వర్లు**



**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 4, నేటి శుభోదయ :** సనాతన హిందూ ధర్మాన్ని అనుసరించే హిందువులు అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకునే వినాయక చవితి ఉత్సవాల్లో ఆధ్యాత్మిక వాతావరణాన్ని కాపాడాలని పురోహితులు పందిళ్ళపల్లి వెంకటేశ్వర్లు కోరారు.గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో సినిమా, వికృతమైన పాటలకు బదులుగా భక్తి గీతాలు, పురాణ ప్రవచనాలు మాత్రమే ప్రసారం చేయాలని సూచించారు. పూజా కార్యక్రమాలు పూర్తయిన అనంతరం మైకులు, సౌండ్ బాక్సులను తక్కువ శబ్దంతో వినియోగిస్తూ భక్తులకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించాలన్నారు.అలాగే గణేష్ నిమజ్జనం ఊరేగింపుల్లో డీజేలు, అధిక శబ్దంతో కూడిన సౌండ్ సిస్టమ్స్‌ను నిషేధించాలని అధికారులను కోరారు. భజనలు, కోలాటాలు, సంప్రదాయ నృత్యాలతో నిమజ్జన కార్యక్రమాలను నిర్వహించి భక్తి భావాన్ని పెంపొందించడంతో పాటు రాబోయే తరాలకు మంచి సందేశాన్ని అందించాలని విజ్ఞప్తి చేశారు.

## శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో చిన్నారుల సందడి

- **షాబాద్‌లో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు**



**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 4, నేటి శుభోదయ :** శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా షాబాద్‌లో చిన్నారులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో అలరించారు. చిన్నారులు సంప్రదాయ దుస్తులు ధరించి, కృష్ణుడి వేషంలో వేణువుతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. గోపికల వేషధారణలో చిన్నారులు ముద్దుముద్దుగా కనిపిస్తూ వేడుకలకు ప్రత్యేక శోభను తీసుకొచ్చారు.ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలతో షాబాద్‌లో పండుగ వాతావరణం నెలకొంది.

## అత్తాపూర్ ఇస్కాన్ దేవాలయంలో జన్మాష్టమి వేడుకల్లో ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి.





**రాజేంద్రనగర్, సెప్టెంబర్-04, నేటి శుభోదయ :** శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా రాజేంద్రనగర్ నియోజకవర్గం అత్తాపూర్ ఇస్కాన్ దేవాలయంలో నిర్వహించిన జన్మాష్టమి వేడుకల్లో ముఖ్య అతిథులుగా ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి,కంటెస్టెడ్ ఎమ్మెల్యే కార్యవర్గ సభ్యులు తోకల శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక పూజ జన్మదిన వేడుకల్లో పాల్గొని స్వామివారి ఆశీస్సులు తీసుకోవడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..శ్రీకృష్ణుడి చల్లని దీవెనలతో ప్రజలందరూ సకల శుభాలు,ఆయురారోగ్యాలు కలగాలని కోరుకుంటూ..అందరికీ శ్రీకృష్ణ జన్మాష్టమి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగిందిఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మల్లారెడ్డి, కొమరయ్య,బొక్క బాల్ రెడ్డి,శ్రీకాంత్ రెడ్డి,తలారి చిన్న అమరేందర్ రెడ్డి,విజయ్ జిత్తు సింగ్,జయానాథ్ రెడ్డి,రాజు,శశి కాంత్ శర్మ,విజయ రాథోడ్,లకన్, బాలకృష్ణ,కిట్టు,సాయికుమార్,వెంకటరెడ్డి,మసూదన్ రెడ్డి,శంకర్ రెడ్డి,స్థానిక నాయకులు యువకులు, ఇస్కాన్ టెంపుల్ కమిటీ సభ్యులు పాల్గొనడం జరిగిందన్నారు.

## తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ (టీజే ఏ)జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా సయ్యద్ ఖాసీం



**ఖమ్మం, సెప్టెంబర్ -04, నేటి శుభోదయ :** తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ (టీజేఏ) ఖమ్మం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా షేక్ సయ్యద్ ఖాసీం( అక్షిత దిన పత్రిక బ్యూరో చీఫ్ ) నియమితులయ్యారు. టీజేఏ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు ఖమ్మం జిల్లా టీజేఏ జిల్లా అధ్యక్షులు జి నాగ స్వామి నియామక పత్రం అందించారు. ఈ సందర్భంగా వర్కింగ్ ప్రెసిడెంట్ సయ్యద్ ఖాసీం మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ (టీజేఏ) యూనియన్ బలోపేతం కోసం కృషి చేస్తానని తెలిపారు. నాపై నమ్మకం ఉంచి జిల్లా బాధ్యతలు అప్పగించిన జిల్లా అధ్యక్షుడు నాగ స్వామికి టీజేఏ రాష్ట్ర కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు.

## శ్రీకృష్ణుడి వేషధారణలో చిన్నారుల సందడి



**నేరేడ్‌మెట్, సెప్టెంబర్ 4, నేటి శుభోదయ :** నేరేడ్‌మెట్ దేవీనగర్ పరిధిలోని హోలీ ఏంజెల్స్ పాఠశాలలో శ్రీకృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో అలరించారు. సంప్రదాయ దుస్తులు, ఆభరణాలతో ముస్తాబైన చిన్నారులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులు ఆటపాటలతో సందడి చేయడంతో పండుగ వాతావరణం నెలకొంది. శ్రీకృష్ణుడి బాల్యలీలలు, గోపికల వేషధారణలో చిన్నారుల ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. చిన్నారుల ఉత్సాహంతో పాఠశాల ఆవరణ కోలాహలంగా మారింది.వేడుకల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గడ్డమీది ఆర్యన్ తదితర విద్యార్థులు శ్రీకృష్ణుడి వేషధారణలో ప్రత్యేకంగా ఆకట్టుకున్నారు. విద్యార్థుల్లో భారతీయ సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన పెంపొందించడమే ఇటువంటి కార్యక్రమాల ఉద్దేశమని పాఠశాల నిర్వాహకులు తెలిపారు.

## బిస్కెట్ కంపెనీ చోరీ కేసులో నిందితుడి అరెస్ట్
### - రూ. 24 లక్షల నగదు స్వాధీనం



**నేటి శుభోదయ, రాజేంద్రనగర్ :** మైలార్ దేవ్ పల్లి పోలీసులు దొంగతనం కేసులో నిందితుడిని పట్టుకున్నారు. కట్టెదాన్ లోని హర్ష్ బేకర్స్ బిస్కెట్ కంపెనీలో ఆగస్టు 31వ తేదీ రాత్రి కార్యాలయ లాకర్ లో ఉంచిన సుమారు 24 నుంచి 25 లక్షల రూపాయల నగదు చోరీ అయినట్లు ఫిర్యాదు అందింది. సెప్టెంబర్ 1వ తేదీ ఉదయం కార్యాలయ తలుపులు, అల్మారా, లాకర్ పగలగొట్టి ఉండటాన్ని గమనించి యాజమాన్యం పోలీసులకు సమాచారం ఇచ్చింది. ఈ కేసును 799/2026 నంబరుతో నమోదు చేసి, ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, సాంకేతిక పరిజ్ఞానంతో సీసీ కెమెరా దృశ్యాలను పరిశీలించి, సాక్షులను విచారించి నిందితుడిని గుర్తించారు. నిందితుడు అనిల్ నాగోరావ్ కాంబ్లే, వయస్సు 28 సంవత్సరాలు, జల్పల్లి పహాడీషరీఫ్ లో నివాసం ఉంటున్నాడు, స్వస్థలం మహారాష్ట్రలోని నాందేడ్ జిల్లా, గతంలో హర్ష్ బేకర్స్ లో పనిచేసిన ఉద్యోగి అని తేలింది. నిందితుడి ఇంటి నుండి 24, 49, 500 రూపాయల నగదు, ఒక రెడ్ మి సెల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు నేరాన్ని అంగీకరించినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఆపరేషన్ రాజేంద్రనగర్ జోన్ డీసీపీ ఎస్. శ్రీనివాస్, చంద్రాయణ గుట్ట ఏసీపీ ఎ. సుధాకర్ పర్యవేక్షణలో, మైలార్ దేవ్ పల్లి ఎస్. హెచ్. ఓ సి. శ్రీనివాస్, డీఐ మక్సూద్ అలీ, ఎస్ఐ పి. విశ్వనాథ్, డీఎస్ఐ బి. వేణుగోపాల్, సిబ్బంది నిర్వహించారు.

## గద్దలపల్లిలో ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ ఏర్పాటు

- అధ్యక్షుడిగా తోటపల్లి శ్రావణ్



**మంథన్‌లి, సెప్టెంబర్ 4, నేటి శుభోదయ :** మాదిగల హక్కులు, సామాజిక న్యాయం సాధన కోసం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేస్తామని పెద్దపల్లి జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు చెన్నూర్ శ్రీను అన్నారు. శుక్రవారం మంథని మండలం గద్దలపల్లి గ్రామంలో ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీని ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన చెన్నూర్ శ్రీను మాట్లాడుతూ.. మాదిగలకు రాజ్యాంగబద్ధమైన హక్కులు, సమాన అవకాశాలు కల్పించేందుకు ఎమ్మార్పీఎస్ నిరంతరం పోరాడుతుందని తెలిపారు.మాదిగల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో తగిన అవకాశాల కోసం పోరాటాన్ని కొనసాగిస్తామన్నారు. కార్యకర్తలు ఐక్యంగా పనిచేస్తూ సంఘాన్ని గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.అనంతరం గద్దలపల్లి గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా అడ్డూరి సమ్మయ్య, అధ్యక్షుడిగా తోటపల్లి శ్రావణ్, అధికార ప్రతినిధిగా తోటపల్లి మహేష్, ప్రధాన కార్యదర్శిగా అడ్డూరి వెంకటసాయి, ఉపాధ్యక్షులుగా జనగామ సంతోష్, గడ్డం శ్రీనివాస్, అక్కపాక రమేష్, కొయ్యల వినయ్, కోశాధికారిగా అడ్డూరి రాజకుమార్, కార్యదర్శిగా అరుణ్‌కుమార్, స్వామి, సురేష్, రంజిత్‌లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భద్రాద్రిలో వైభవంగా ఉట్ల పండుగ

- శ్రీకృష్ణ ఆలయంలో నేత్రపర్వంగా వేడుకలు.



**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్-04, నేటి శుభోదయ :** దక్షిణ అయోధ్యగా ప్రసిద్ధి చెందిన భద్రాచలంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు వైభవంగా జరిగాయి. రామాలయం వీధిలోని శ్రీకృష్ణ ఆలయంలో వార్షిక ఉట్ల పండుగను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఉదయం స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించి పుష్పాలు, ఆభరణాలతో అలంకరించారు. వేద మంత్రోచ్చారణల మధ్య అర్చనలు నిర్వహించి నవనీతం, తీపి పదార్థాలను నైవేద్యంగా సమర్పించారు. భక్తుల భజనలు, సంకీర్తనలతో ఆలయ పరిసరాలు మార్మోగాయి.అనంతరం ఉట్టి కొట్టే కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. గ్రామ సర్పంచ్ పూనెం కృష్ణదొర, ఆలయ కమిటీ చైర్మన్ బొల్లి నాగేశ్వరరావు ఉట్టి తాళ్లను పైకి కిందకీ లాగుతుండగా యువకులు ఉట్టి కొట్టేందుకు పోటీపడ్డారు. రంగు నీళ్లు చల్లుకుంటూ యువకులు చేసిన విన్యాసాలు ఆకట్టుకున్నాయి. 'గోవిందా.. గోపాలా..' నామస్మరణల మధ్య ఉట్టి కొట్టడంతో వేడుకలు ఘనంగా ముగిశాయి.అంతకుముందు సీతారామచంద్రస్వామి ప్రధాన ఆలయంలోనూ ఉట్ల పండుగను శాస్త్రోక్తంగా నిర్వహించారు. దర్బారు సేవ అనంతరం స్వామివారిని కృష్ణావతారంలో అలంకరించి ఉయ్యాల సేవ నిర్వహించారు. పాలు, వెన్న, తీపి పిండివంటలను నైవేద్యంగా సమర్పించారు. భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

## అత్తాపూర్ ఇస్కాన్ ఆలయంలో వైభవంగా కృష్ణ జన్మాష్టమి వేడుకలు



**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 4, నేటి శుభోదయ :** అత్తాపూర్ ఇస్కాన్ దేవాలయంలో కృష్ణ జన్మాష్టమి వేడుకలు భక్తిశ్రద్ధలతో వైభవంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, భక్తి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. కృష్ణుడికి 1, 000 కిలోల పుష్పాలతో మహా అభిషేకం నిర్వహించడంతో పాటు, ఆలయ ప్రాంగణాన్ని సుమారు 10, 000 కిలోల పుష్పాలతో సుందరంగా అలంకరించారు. వృందావనం నుంచి ప్రత్యేకంగా తీసుకువచ్చిన శృంగార వస్త్రాలతో స్వామివారికి విశేష అలంకరణ చేశారు. దేశంలోని వివిధ ప్రాంతాలతో పాటు ఆస్ట్రేలియా, మాయాపూర్ నుంచి కూడా భక్తులు వేడుకలకు తరలివచ్చారు. సుమారు లక్ష మంది భక్తులకు దర్శన అవకాశం కల్పించడంతో పాటు, దాదాపు లక్ష మందికి మహా అన్నదానం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, హరి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. పలువురు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ప్రభుత్వ అధికారులు, ప్రముఖులు వేడుకలకు హాజరుకానున్నారు. భక్తుల హరినామ సంకీర్తనలు, ప్రత్యేక పూజలు, పుష్పాలంకరణలతో అత్తాపూర్ ఇస్కాన్ ఆలయం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది.

## Y99 యాప్‌లో హనీ ట్రాప్.. రూ.14.75 లక్షల మోసం

- తమిళనాడులో నిందితుడి అరెస్ట్.. సేలం జిల్లాకు చెందిన మణికందన్ సెల్లముత్తు

**హన్మకొండ, సెప్టెంబర్ 04, నేటి శుభోదయ :** Y99 యాప్ ద్వారా ఓ యువకుడిని హనీ ట్రాప్ చేసి రూ.14.75 లక్షలు మోసం చేసిన నిందితుడిని వరంగల్ సైబర్ క్రైమ్ పోలీసులు తమిళనాడు రాష్ట్రంలోని సేలం జిల్లాలో అరెస్ట్ చేశారు. తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ శిఖా గోయల్, ఐపీఎస్ ఆదేశాల మేరకు, వరంగల్ పోలీస్ కమిషనర్ పర్యవేక్షణలో ఈ అరెస్ట్ జరిగింది. సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన Cr.No.21/2026 కేసులో వరంగల్‌కు చెందిన 32 ఏళ్ల సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ తుమ్మ ఉదయ్ కిరణ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.దర్యాప్తులో తమిళనాడు రాష్ట్రం సేలం జిల్లాకు చెందిన మణికందన్ సెల్లముత్తు Y99 వెబ్‌సైట్ లో 'లావణ్య' అనే మహిళ గా నటిస్తూ బాధితుడితో పరిచయం పెంచుకున్నట్లు పోలీసులు గుర్తించారు. కొంతకాలం సన్నిహితంగా మెలుగుతూ బాధితుడి నమ్మకాన్ని సంపాదించిన అనంతరం అత్యవసర అవసరాలు, విద్య– పరిశోధన ఖర్చులు, వైద్య అవసరాలు, వ్యక్తిగత అవసరాలు తదితర కారణాలు చెబుతూ భావో ద్వేగపూరితంగా ఒత్తిడి తెచ్చి పలుమార్లు డబ్బులు బదిలీ చేయించుకున్నట్లు వెల్లడైంది.వివిధ బ్యాంకు ఖాతాలు, యూపీఐ లావా దేవీల ద్వారా బాధితుడి నుంచి మొత్తం రూ.14,75,100 మోసం చేసినట్లు దర్యాప్తులో తేలింది. సాంకేతిక, ఆర్థిక ఆధారాలను విశ్లేషించిన ప్రత్యేక బృందం నిందితుడి ని గుర్తించి సేలం జిల్లాలో అరెస్ట్ చేసింది. అనంతరం కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారు.నిందితుడి వివరాలు:పేరు: మణికందన్ సెల్లముత్తు. నివాసం: సేలం జిల్లా, తమిళనాడు రాష్ట్రం.ఈ కేసులో సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ కె. అశోక్ కుమార్ ఆధ్వర్యం లో పోలీసు సిబ్బంది బి. శివకృష్ణ, దినేష్, భరత్, జహూర్ మొహమ్మద్ ప్రత్యేక దర్యాప్తు నిర్వ హించి నిందితుడిని అరెస్ట్ చేశారు.

**ఆన్‌లైన్ పరిచయాలపై అప్రమత్తంగా ఉండాలిఆన్‌లైన్ పరిచయాలపై అప్రమత్తంగా ఉండాలి**

ఆన్‌లైన్‌లో పరిచయమయ్యే వ్యక్తులను పూర్తిగా నమ్మి వ్యక్తిగత వివరాలు, బ్యాంకు ఖాతా వివరాలు, ఆర్థిక సమాచారాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ పంచు కోవద్దని పోలీసులు ప్రజలకు సూచించారు. ముఖ్యంగా సోషల్ మీడియా, డేటింగ్, చాటింగ్ యాప్‌ల ద్వారా పరిచయమయ్యే వ్యక్తులు డబ్బులు అడిగినప్పుడు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. సైబర్ మోసానికి గురైన వారు వెంటనే 1930 సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్‌కు కాల్ చేయాల ని లేదా cybercrime. gov.in ద్వారా ఫిర్యాదు చేయాలని పోలీసులు సూచించారు.

# మల్కాజిగిరి బీఆర్ఎస్‌లో అంతర్మథనం!

- భారీ మెజారిటీతో గెలిచినా.. నేతల వలసలతో ఎమ్మెల్యేకు కొత్త సవాల్
- మైనంపల్లి సమక్షంలో వరుస చేరికలు.. 'కారు'లో కలకలం
- నాయకత్వంపై అసంతృప్తే వలసలకు కారణ మంటున్న పార్టీ వర్గాలు





**నేరేడ్‌మెట్,సెప్టెంబర్ 4, నేటి శుభోదయ :** మల్కాజిగిరి రాజకీయాల్లో సమీకరణాలు శరవేగంగా మారుతున్నాయి. ఎన్నికల్లో భారీ మెజారిటీ సాధించిన బీఆర్ఎస్.. ఆ విజయాన్ని రాజకీయ బలంగా మలుచుకునేలోపే కీలక నేతల వలసలు ఆ పార్టీకి కొత్త తలనొప్పిగా మారుతున్నాయి. మరోవైపు ఎన్నికల్లో ఓటమి చవిచూసిన మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు సమక్షంలోనే వరుసగా జరుగుతున్న చేరికలు.. మల్కాజిగిరిలో ఆయన రాజకీయ ప్రభావం ఇంకా కొనసాగుతోందనే చర్చకు తెరలేపుతున్నాయి.ఇటీవల బీఆర్ఎస్ మాజీ కార్పొరేటర్, తెలంగాణ ఉద్యమ నేపథ్యం ఉన్న ఏకే మురుగేష్ తన అనుచరులతో కలిసి మైనంపల్లి సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. తాజాగా మాజీ కార్పొరేటర్ మీనా ఉపేందర్‌రెడ్డి, సీనియర్ నాయకుడు ఉపేందర్‌రెడ్డి సైతం కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఎస్సార్ ప్రసాద్ సహకారంతో మైనంపల్లి సమక్షంలో హస్తం గూటికి చేరారు. ఒకప్పుడు మైనంపల్లికి రాజకీయంగా దూరంగా ఉన్న నేతలు సైతం ఇప్పుడు ఆయన సమక్షంలో కాంగ్రెస్‌లోకి రావడం స్థానిక రాజకీయాల్లో ప్రాధాన్యం సంతరించుకుంది.భారీ గెలుపు.. వలసల పర్వం!2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్‌రెడ్డి.. కాంగ్రెస్ అభ్యర్థి మైనంపల్లి హనుమంతరావుపై 49,530 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. అంతటి భారీ విజయంతో నియోజకవర్గంలో బీఆర్ఎస్ మరింత బలోపేతం కావాల్సి ఉండగా.. ఇప్పుడు ఆ పార్టీ నుంచి నాయకులు బయటకు వస్తుండటమే చర్చనీయాంశంగా మారింది.అధికారంలో ఉన్న పార్టీకి చెందిన నేతలు.. ప్రత్యర్థి కాంగ్రెస్ వైపు ఎందుకు వెళ్తున్నారు?ఈ ప్రశ్నకు సమాధానంగా బీఆర్ఎస్‌లోని అంతర్గత విభేదాలు, నాయకత్వంపై అసంతృప్తి, గ్రూపు రాజకీయాలు వంటి అంశాలను పార్టీ నుంచి బయటకు వచ్చిన నేతలు ప్రస్తావిస్తున్నారు.'వన్ మ్యాన్ షో'పై సొంత పార్టీ నేతల గుసగుసలుస్థానిక ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి వ్యవహారశైలిపై బీఆర్ఎస్‌లోని కొందరు సీనియర్ నేతలు అసంతృప్తితో ఉన్నారనే ప్రచారం జోరందుకుంది. పార్టీని సమన్వయంతో నడిపించాల్సిన సమయంలో ఏకపక్ష నిర్ణయాలకు ప్రాధాన్యం ఇస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.నాయకుల మధ్య తలెత్తే విభేదాలను పరిష్కరించడంలో నాయకత్వం విఫలమవుతోందని, దీంతో గ్రూపు రాజకీయాలు మరింత బలపడుతున్నాయని పార్టీ నుంచి బయటకు వచ్చిన కొందరు నేతలు ఆరోపిస్తున్నారు. సీనియర్లకు తగిన ప్రాధాన్యం దక్కకపోవడం.. కార్యకర్తలతో సమన్వయం కొరవడటం.. నిర్ణయాల్లో ఏకపక్ష ధోరణి వంటి అంశాలు వలసలకు కారణమవుతున్నాయని వారు చెబుతున్నారు.అయితే ఈ ఆరోపణలపై ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి లేదా ఆయన వర్గం నుంచి అధికారిక స్పందన వెలువడాల్సి ఉంది.అభివృద్ధి ఎవరి ఖాతాలో?మల్కాజిగిరి అభివృద్ధి అంశం కూడా ఇప్పుడు రాజకీయ అస్త్రంగా మారుతోంది. మైనంపల్లి ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో నియోజకవర్గానికి సుమారు రూ.2 వేల కోట్ల మేర అభివృద్ధి నిధులు తీసుకొచ్చామని ఆయన వర్గం పేర్కొంటోంది. ప్రస్తుతం ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు జరుగుతున్న పలు పనులు గతంలోనే మంజూరైనవేనని వారు వాదిస్తున్నారు.దీంతో "నిధులు మంజూరు చేసింది ఎవరు?.. పనులకు పునాదులు వేసింది ఎవరు?.. ఇప్పుడు ప్రారంభిస్తున్నది ఎవరు?" అనే ప్రశ్నలతో ఇరువర్గాలు పరస్పరం విమర్శలు చేసుకుంటున్నాయి.ఓటమి తర్వాత.. మళ్లీ మైనంపల్లి చుట్టూ సమీకరణ!ఎన్నికల్లో ఓడిన తర్వాత మైనంపల్లి రాజకీయ ప్రభావం తగ్గుతుందని భావించిన అంచనాలకు భిన్నంగా పరిణామాలు కనిపిస్తున్నాయని ఆయన అనుచరులు చెబుతున్నారు. బీఆర్ఎస్, బీజేపీ నేపథ్యం ఉన్న నాయకులు సైతం ఆయన సమక్షంలో కాంగ్రెస్‌లో చేరడం ఇందుకు నిదర్శనమని వారు పేర్కొంటున్నారు.మైనంపల్లి హనుమంతరావుకు నియోజకవర్గంలో ఉన్న పాత రాజకీయ పరిచయాలు, వ్యక్తిగత అనుచర వర్గం ఇప్పుడు మరోసారి క్రియాశీలమవుతున్నాయనే అభిప్రాయం రాజకీయ వర్గాల్లో వ్యక్తమవుతోంది.అధికారం చేతిలో లేకపోయినా.. నేతలను తనవైపు తిప్పుకుంటున్న మైనంపల్లి.అధికారం చేతిలో ఉన్నా.. నేతలను నిలబెట్టుకోవాల్సిన పరిస్థితిలో బీఆర్ఎస్ నాయకత్వం.ఈ వైరుధ్యమే ప్రస్తుతం మల్కాజిగిరి రాజకీయాల్లో ప్రధాన చర్చగా మారింది.'కారు'కు హెచ్చరిక గంటేనా?నాయకుల వలసలను బీఆర్ఎస్ నాయకత్వం తేలికగా తీసుకుంటే భవిష్యత్‌లో సంస్థాగతంగా నష్టం జరిగే అవకాశం ఉందని రాజకీయ పరిశీలకులు అంటున్నారు. ఒకరిద్దరు నేతలు పార్టీ మారడం సహజమే అయినా.. వరుసగా మాజీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు బయటకు వస్తే దాని ప్రభావం కింది స్థాయి క్యాడర్‌పైనా పడే అవకాశముంది.మరోవైపు కాంగ్రెస్ మాత్రం ఈ వలసలను రాజకీయంగా తనకు అనుకూలంగా మలుచుకునే ప్రయత్నం చేస్తోంది. నాయకుల చేరికలను క్షేత్రస్థాయి బలంగా మార్చుకోగలిగితే మల్కాజిగిరిలో హస్తం మరింత బలోపేతం కావచ్చని ఆ పార్టీ వర్గాలు భావిస్తున్నాయి.మైనంపల్లి పునరాగమనానికి బాటలు?ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలు మైనంపల్లి హనుమంతరావు రాజకీయ పునరాగమనానికి సంకేతాలా? అనే చర్చకు దారితీస్తున్నాయి. ఆయన అనుచరులు మాత్రం "మల్కాజిగిరితో మైనంపల్లికి ఉన్న అనుబంధం ముగియలేదు" అని చెబుతున్నారు.అయితే నాయకుల చేరికలు ఎంతవరకు ప్రజాభిమానంగా మారతాయన్నది భవిష్యత్ రాజకీయాల్లో కీలకం. నాయకుల వలసలను ఓట్లుగా మార్చడం కాంగ్రెస్‌కు సవాలైతే.. అసంతృప్తి నేతలను తిరిగి తనవైపు తిప్పుకోవడం బీఆర్ఎస్‌కు సవాలుగా మారనుంది.మొత్తంగా.. 49,530 ఓట్ల భారీ మెజారిటీతో సాధించిన విజయాన్ని మర్రి రాజశేఖర్‌రెడ్డి నిలబెట్టుకోవాల్సిన సమయంలో.. సొంత పార్టీ నేతల వలసలు ఆయన నాయకత్వానికి రాజకీయ సవాలుగా మారుతున్నాయనే చర్చ సాగుతోంది. మరోవైపు ఓటమి తర్వాత కూడా మైనంపల్లి సమక్షంలో కీలక నేతలు కాంగ్రెస్‌లో చేరుతుండటం ఆయన రాజకీయ చరిష్మాపై మరోసారి చర్చకు తెర లేపింది.మల్కాజిగిరిలో 'కారు' బలహీనపడుతోందా?..'హస్తం' బలం పుంజుకుంటోందా?..లేక ఇది కేవలం నేతల స్థాయి రాజకీయ వలసలేనా?..రాబోయే రోజుల్లో మరింత మంది నేతల అడుగులు ఏ దిశగా పడతాయన్నదే మల్కాజిగిరి రాజకీయ భవిష్యత్తుకు అసలు కొలమానం.

# ఘనంగా సాంబశివరావు విజయ దంపతుల నూతన గృహ ప్రవేశము

- హాజరయిన శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ ..

**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 4, నేటి శుభోదయ :** ఆదివారం రోజు బౌరంపేట్ లో లింగమనేని నాగ వెంకట సాంబశివరావు విజయ దంపతుల నూతన గృహ ప్రవేశానికి వారి ఆహ్వానం మేరకు హాజరయి పూజా కార్యక్రమం లో పాల్గొని దంపతులను సత్కరించి అభినందనలు తెలిపిన శేరి లింగంపల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు , ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్. వారితో పాటు ప్రసాద్స్ ఫౌండేషన్ సభ్యులు ప్రసాద్స్ ఫౌండేషన్ టీమ్ సభ్యులు బాషా, రవి, సురేందర్, రాంబాబు, మూర్తి, శేఖర్ నాయుడు, వెంకట్రావు, సతీష్, ప్రసాద్, ఎం.ఆర్.కె. చౌదరి, దొప్పలపూడి వినోద్ చౌదరి, శ్రీను, శ్రీకాంత్, పెద్దబాబు, సూదులగుంట్ల ప్రసాద్, రాజేష్, వరుణ్, తులసి, పవన్, బాలు, చిన్నా, బొజ్జ రవికుమార్, సతీష్, సింహాచలం, కమలాకర్ రెడ్డి, పవన్ రెడ్డి, నరేష్ (నాని), మూర్తి, పవన్, అభిజిత్, రాము పి. నాని



సాయి ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ కూల్చివేతలు నాటకమా?

- అవినీతి అధికారులపై చర్యలు ఎప్పుడు - నాలుగు రోజుల్లో మళ్లీ కట్టమని చెబుతున్నారా!



**కూకట్‌పల్లి , సెప్టెంబర్ 4, నేటి శుభోదయ :** సీఎంసీ పరిధిలో అక్రమ నిర్మాణాలపై ఉక్కుపాదం మోపుతామని అధికారులు చేస్తున్న ప్రకటనలకు భిన్నంగా ఘటనలు వెలుగులోకి వస్తున్నాయి. ఇటీవల మాదాపూర్‌లో నిర్మాణంలో ఉన్న భవనం కూలి ఇద్దరు మృతి చెందిన ఘటన నేపథ్యంలో ఆ బాధితుల ఆత్మ శాంతి కోసం ఐదారు బిల్డింగులు కొట్టి చేతులు దులుపుకున్న కూకట్‌పల్లి సర్కిల్ టౌన్ ప్లానింగ్ విభాగమని ప్రజలు ఆరోపిస్తున్నారు. అంతటితో ఆగ్రహం ఆగకపోగా, కూల్చివేతలు నిజంగా నిబంధనల మేరకేనా అన్న అనుమానాలు మరింత పెరిగాయి.ఈ ఘటన నేపథ్యంలో కూల్చివేతలు చేపడతామని సీఎంసీ కమిషనర్ సృజన అన్ని సర్కిళ్లకు ఆదేశాలు జారీ చేశారు. దీంతో టౌన్ ప్లానింగ్ అధికారులు రోజూ అక్రమ నిర్మాణాల కూల్చివేతలకు దిగుతున్నారు. అయినా, ప్రజల ప్రశ్న మాత్రం ఒకటే—ఉక్కుపాదం అంటే కేవలం కూల్చివేతల వరకేనా? రికార్డుల కోసం మాత్రమేనా? అనుమానాలు రోజు రోజుకీ పెరుగుతున్నాయి.ఆరోపణల ప్రకారం గతంలో అక్రమ నిర్మాణాలను ప్రోత్సహించారనే ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారులపై ఇప్పటి వరకు చర్యలు ఎందుకు లేవన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి. నిర్మాణం ప్రారంభమైనప్పటి నుంచి టౌన్ ప్లానింగ్ విభాగంలోని చైన్‌మెన్, జూనియర్ ఇంజనీర్, టౌన్ ప్లానింగ్ విభాగం సిబ్బంది వరకు "స్లాబ్‌కి నిర్ణీత మొత్తాలు" వసూలు చేస్తున్నారని ప్రజలు చెబుతున్నారు. ఒక్కో స్లాబ్‌కు రూ.లక్ష నుంచి రూ.2 లక్షల వరకు వసూలు అవుతాయని, స్థలం మరియు డివియేషన్‌ను బట్టి హెచ్చుతగ్గులు ఉంటాయని పేర్కొంటున్నారు.ఇంకా విమర్శలు పెంచుతున్న అంశం "తూతూమంత్రంగా కూల్చివేతలు" అన్న ఆరోపణ. కమిషనర్ ఆదేశాల మేరకు కూల్చివేతలు చేస్తున్నామని అధికారులు చెప్పినా, నిర్మాణదారుల పరిస్థితి మాత్రం అదేలా కొనసాగుతుందా అన్న సందేహాలు ఉన్నాయి. వారం రోజుల క్రితం కేపీహెచ్‌బీ 7వ ఫేజ్‌లో ఎల్ఐజీ–531లో టౌన్ ప్లానింగ్ అధికారులు కూల్చివేత చేపట్టినట్లు సమాచారం. జీ+2 అనుమతులు తీసుకుని జీ+6 అంతస్తులు నిర్మిస్తున్న భవనంలో నాలుగో స్లాబ్ మధ్యలో 4 x 4 అడుగుల మేరకు గ్యాస్ కటింగ్ మిషన్‌తో ఇనుప చువ్వలను కట్ చేసినట్లు చెబుతున్నారు.కూల్చివేత చేపట్టినట్లు ఏటీఆర్ తయారు చేసి, జియో ట్యాగింగ్ ఫోటోలను ఫైల్‌లో జతచేసి సీఎంసీ కమిషనర్‌కు నివేదిక అందించినట్లుగా సమాచారం. అయితే నిర్మాణదారులను సంప్రదించగా "నాలుగైదు రోజుల తర్వాత తిరిగి కట్టుకోమని" అధికారులు చెప్పినట్లు వారు పేర్కొంటున్నారని తెలుస్తోంది. దీంతో కూల్చివేతలు నిజంగా అక్రమాన్ని అడ్డుకునేందుకు జరిగాయా, లేక రికార్డుల కోసం మాత్రమేనా అన్న సందేహం మరింత తీవ్రమవుతోంది.అక్రమ నిర్మాణాలపై ఉక్కుపాదం అంటే పూర్తిస్థాయిలో నిబంధనల ఉల్లంఘనను అడ్డుకోవాలి. కానీ "కూల్చాం" అంటూ పత్రాలు చూపించి, స్వల్పంగా కోసేసి తిరిగి కట్టుకునేలా సూచించడం అన్న ఆరోపణలు నమ్మకాన్ని దెబ్బతీస్తున్నాయి. అందువల్ల అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారులపై తక్షణ చర్యలు తీసుకోవాలని, కేవలం కూల్చివేతలకే పరిమితం కాకుండా నిజంగా అక్రమ నిర్మాణాలకు బ్రేక్ వేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# బాలానగర్‌లో వేడెక్కిన రాజకీయం

## - ఉద్రిక్తత కాంగ్రెస్ నేతల అరెస్ట్





**బాలానగర్, సెప్టెంబర్ 4, నేటి శుభోదయ** తెలంగాణలో ప్రజా సమస్యలు, నిరసనలతో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది.కాంగ్రెస్,బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల మధ్య పరస్పర ఆరోపణలు, సవాళ్లతో రాజకీయం రసవత్తరంగా మారింది. ఈ క్రమంలోనే కూకట్‌పల్లి నియోజకవర్గ పరిధిలోని బాలానగర్‌లో తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది.కాంగ్రెస్ ప్రభుత్వ పాలన, ప్రభుత్వ వైఫల్యాలను నిరసిస్తూ బీఆర్ఎస్ చేపట్టిన 'పోరుబాట' కార్యక్రమం బాలానగర్‌లో ఉద్రిక్తతకు దారితీసింది. బాలానగర్ మాజీ కార్పొరేటర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.అయితే, ఎమ్మెల్యే కృష్ణారావు కాన్వాయ్‌ను అడ్డుకునేందుకు కాంగ్రెస్ శ్రేణులు తీవ్రంగా యత్నించాయి.బాలానగర్ కాంగ్రెస్ అధ్యక్షుడు పులి శివకుమార్ గౌడ్ నాయకత్వంలో కాంగ్రెస్ కార్యకర్తలు ఎమ్మెల్యే కాన్వాయ్‌ను ముట్టడించేందుకు ప్రయత్నించడంతో పరిస్థితి ఒక్కసారిగా ఉద్రిక్తంగా మారింది.రంగంలోకి దిగిన పోలీసులు కాంగ్రెస్ నేతలను, కార్యకర్తలను అడ్డుకున్నారు.నిరసన తెలిపిన బాలానగర్ కాంగ్రెస్ అధ్యక్షుడు పులి శివకుమార్ గౌడ్, మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షుడు పులి శ్రీకాంత్ పటేల్, ఏ–బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పుష్ప రెడ్డి, ఫిషర్‌మెన్ కాంగ్రెస్ నాయకుడు ఆకుల నరేందర్‌తో పాటు శివ, రవి గౌడ్, మహేందర్, శ్వేత తదితరులను పోలీసులు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

Printed Published and Owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao, RNI Title Code :- RNI TELTEL/2024/89620